# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

GST No.37ACDFM5465G1Z1

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 180 | బుధవారం 25-6-2025 | పేజీలు : 12 | వెల-3


## బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధించుకుంటాం:ఎమ్మెల్సీ కవిత

మెదక్ జిల్లా: బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లుసాధించుకుంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. బీసీలంతా చైతన్యం కావాలని కోరారు. కామారెడ్డిలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎన్నికల సమయంలో



## ఇంటి నిర్మాణ అనుమతికి రూపాయే

**50 చ.మీ.లలో చేపట్టే వాటికి వర్తింపు**

**అన్ని రకాల భవనాలకూ సీసీ కెమెరాలు**

**భవన, లేఅవుట్ల అనుమతుల్లో సవరణ**

**రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయం**

భవన, లేఅవుట్ల అనుమతుల నిబంధనల్లో చేపట్టిన సవరణలకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని మంత్రివర్గం ఆమోదం



## ఉనికి కోసమే జగన్ బల ప్రదర్శనలు

**సింగయ్య మృతికి బాధ్యత వహించకుండా సమర్థించుకోవడం దుర్మార్గం**

**జగన్ ఇప్పటికీ మోదీ దత్తపుత్రుడే: షర్మిల**





# వామ్మో.. మేం చేయలేం!

**పలాస-కాశీబుగ్గ మునిసిపల్ కార్యాలయం..**

**టెండర్లు పిలిచినా ముందుకురాని కాంట్రాక్టర్లు**

**వరుస ఫిర్యాదులతో వెనకడుగు వేస్తున్న వైనం**

**72 పనులకుగాను 12 మాత్రమే దాఖలు**

**వెనక్కి మళ్లనున్న రూ.2కోట్ల ప్రత్యేక నిధులు**

అభివృద్ధి పనులకు టెండర్లు పిలిస్తే.. వందల సంఖ్యలో కాంట్రాక్టర్లు పోటీపడుతుంటారు. పోటాపోటీగా బిడ్స్ వేస్తుంటారు. పలాస-కాశీబుగ్గ మునిసిపాలిటీలో మాత్రం అభివృద్ధి పనులకు టెండర్లు వేసేందుకు కాంట్రాక్టర్లు హడలిపోతున్నారు. ఇక్కడ అభివృద్ధి పనులపై తరచూ విజిలెన్స్, ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదులు వెళు_తున్నాయి. ఈ నేపథ్యంలో ఎందుకొచ్చిన తంటా అంటూ కాంట్రాక్టర్లు పనులు చేయడానికే ముందుకు రాకపోవడం చర్చనీయాంశంగా మారింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏడాది కాలంలో ఫిర్యాదుల సంఖ్య రెట్టింపు కావడంతో ఇంజనీరింగ్ అధికారులు



# గజినీ జగన్

**బాబు, పవన్‌లను నాడు అడ్డుకోలేదట!**

**జడ్ ప్లస్ సెక్యూరిటీ ఆయన హక్కు అట!**

**తొక్కించి చంపిన వీడియో కనిపిస్తున్నా సత్తెనపల్లి ఘటనపై జగన్ గలీజు కహానీలు**

**ఆయన పర్యటనకు 679 మందితో భద్రత**

**కానీ, పోలీసుల సూచనలన్నీ బేఖాతరు**

**వాటిని ఆంక్షలుగా వక్రీకరించిన మాజీ సీఎం**

**జనాలను మభ్యపెట్టడానికి ప్రశ్నల డ్రామా**

**ఇలా చేయడం దేశ చరిత్రలోనే ప్రథమం**

**అయినా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలం**

**మంత్రులంతా ఇలాంటివాటిపై దృష్టి పెట్టాలి**

**రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలి**

**జిల్లా, నియోజకవర్గ స్థాయిలోనూ ఏడాది సంబరాలు**

**నెలాఖరులోపు డీఆర్సీ సమావేశాలు జరపాల్సిందే**

**ఏడాదిలో రెవెన్యూ సమస్యలకు చెక్ పెట్టాలి**

**క్యాబినెట్ సమావేశంలో సీఎం దిశానిర్దేశం**

**ఇప్పటిదాకా మంచి చేసీ చెప్పుకోలేకపోతున్నాం**

**1 నుంచి ఎమ్మెల్యేలు ఇంటింటికీ తిరగాలి**

**మిత్రపక్షాల నేతలనుకలుపుకొని వెళ్లాలి**

**మంత్రులు ఎన్నికలహామీలపై దృష్టి పెట్టాలి**

2లో



# చేసిన మంచి చెబుదాం

## రూ.273 కోట్లతో పొగాకు రైతును ఆదుకున్నాం

'పొగాకుకు గతంలో ఎన్నడూ లేని విధంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద రైతులకు తగిన ధర లభించేలా చేసేందుకు రాష్ట్రప్రభుత్వం రూ.273 కోట్లు నిధులు విడుదల చేసింది. దేశచరిత్రలోనే ఇలా చేయడం ప్రథమం. ఈ స్థాయిలో మంచి పనులు చేస్తున్నా, వాటిని చెప్పుకోవడంలో మనం విఫలమవుతున్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అసంతృప్తి వ్యక్తంచేశారు. మంత్రులందరూ ఇలాంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం క్యాబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం, మంత్రుల నడుమ చర్చ జరిగింది. రైతుల పట్ల మనకున్న చిత్తశుద్ధికి.. పొగాకు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమని ఆయన చెప్పారు. కానీ ప్రజలకు ఇలాంటి విషయాలు చెప్పుకోలేకపోతున్నామని అన్నారు.'గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా సంక్షేమాన్ని అమలు చేస్తున్నాం. అభివృద్ధిపైనా దృష్టి సారించాం. రైతులను ఆదుకునేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. మంత్రులు చొరవ తీసుకుని ఈ విషయాలను ప్రజల్లో చర్చకు పెట్టాలి. ఈ ఏడాది పొగాకు రైతులకు జరిగినట్లు మున్ముందు ఇతర పంటల రైతులకు జరుగకుండా చూసే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పరిస్థితులను బట్టి.. డిమాండ్ ఆధారంగా ప్రత్యామ్నాయ పంటల వైపు వారిని ప్రోత్సహించాలి. ఇందుకు మంత్రులు చొరవ చూపాలి. డిమాండ్‌కు తగ్గట్లు వాణిజ్య పంటలు వేసేలా చూడాలి.

# చేసిన మంచి చెబుదాం

పురుగు మందుల వాడకంపై మంత్రులు, ఎమ్మెల్యేలు కలిసి రైతులను చైతన్యపరచాలి' అని కోరారు. ఏడాది పాలనపై 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాలను జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లోనూ నిర్వహించాలని, జిల్లా స్థాయిలో ఇన్‌ఛార్జి మంత్రి ఆధ్వర్యంలో, నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో ఇవి జరపాలని చంద్రబాబు ఆదేశించారు. జూలై 1 నుంచి ఏడాది పాలనపై ఎమ్మెల్యేలు ఇంటింటికీ తిరగడం ప్రారంభించాలని, కూటమిలోని అన్ని పార్టీల నేతలను కలుపుకొని వెళ్లాలని చెప్పారు.

**ఆర్థికేతర హామీలు త్వరగా అమలుచేయాలి..** ఎన్నికల హామీల అమలుకు సంబంధించి ఆర్థిక అంశాలు, ఆర్థికేతర అంశాలను వేరు చేయాలని చంద్రబాబు సూచించారు. ఆర్థికేతర అంశాలను వీలైనంత త్వరగా అమలు చేయాలని, ఆర్థికంగా ముడిపడినవాటిని రెండు నెలల్లో అమలు చేసేలా ప్రయత్నాలు ప్రారంభించాలని మంత్రులను ఆదేశించారు.

**డీఆర్సీ సమావేశాలపై నిర్లక్ష్యం వద్దు** జిల్లా ఇన్‌చార్జి మంత్రులు జిల్లా సమీక్ష కమిటీ (డీఆర్సీ) సమావేశాలు తప్పకుండా నిర్వహించాలని, కొందరు మంత్రులు వాటిని సక్రమంగా జరుపడం లేదని సీఎం ఆక్షేపించారు. ఇప్పటి వరకు సమావేశాలు పెట్టని జిల్లాల్లో ఈ నెలాఖరులోపు పెట్టాలని ఆదేశించారు. జిల్లాలకు వెళ్లినప్పుడు ప్రభుత్వపరంగా ఇచ్చిన హామీలపై ఇన్‌చార్జి మంత్రులు సమీక్షించాలని, వాటి అమలు పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదిక రూపొందించాలని స్పష్టం చేశారు. వారు జిల్లా పర్యటనలకు వెళ్లినప్పుడు ఆయా ప్రాజెక్టుల పనుల పురోగతిపై సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. 3 నెలలకోసారి ప్లానింగ్ బోర్డు సమావేశం కావాలని, జిల్లాల్లో ప్రాజెక్టుల పురోగతిపై నివేదికలివ్వాలన్నారు.

**అభివృద్ధిని పరుగులెత్తించాలి..** రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తాను 24/7 అందుబాటులో ఉంటానని, ఏడాదిలోపు రెవెన్యూ సమస్యలను నూరు శాతం పరిష్కరించేలా అడుగులు వేయాలని సీఎం నిర్దేశించారు. సాంకేతిక సమస్యల సాకుతో దాటవేత ధోరణి వీడాలని సూచించారు. 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ప్రతి మంత్రీ పని చేయాలన్నారు. పదవులు చేపట్టి ఏడాది పూర్తయిందని, ఇప్పటికే సబ్జెక్టుపై పట్టు వచ్చి ఉంటుందని, ఇకపై అభివృద్ధిని పరుగులెత్తించాలని స్పష్టంచేశారు.

**ఆర్సెలార్ పనులు సెప్టెంబరులోనే..** అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ పరిశ్రమ పనులు ఈ ఏడాది అక్టోబరులో.. వీలైతే సెప్టెంబరులోనే ప్రారంభించి తొలి దశను 2028 నాటికి పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. అమరావతిలో ప్రభుత్వపరంగా భారీ కన్వెన్షన్ హాలు నిర్మించాలన్నారు. వీలైనంత త్వరగా దీనిని అందుబాటులోకి తీసుకొస్తే భారీ ఎత్తున ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ సులువవుతుందని అభిప్రాయపడ్డారు. మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్ విజయవంతంపై సీఎం ప్రశంసలు కురిపించారు. మంత్రి కొల్లు రవీంద్ర బాగా చేశారని, ఈ తరహా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తూ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి కృషి చేయాలని మంత్రులకు సూచించారు. పోలవరం, తిరుపతిలాంటి చోట్ల కన్వెన్షన్ సెంటర్లు, హోటళ్ల నిర్మాణానికి ప్రాధాన్యమివ్వాలన్నారు.

# వామ్మో.. మేం చేయలేం!

సైతం తలలు పట్టుకుంటున్నారు. పలాస-కాశీబుగ్గ మునిసిపాలిటీలో 15వ ఆర్థిక సంఘం, ప్రత్యేక నిధులు, మునిసిపల్ నిధులు మొత్తంగా రూ.2.32 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాలని నిర్ణయించారు. మొత్తం 31 వార్డుల్లో 72 పనులకుగానూ ప్రణాళికలు రూపొందించి టెండర్లు పిలిచారు. టెండర్ల వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. మొత్తం పనులు జరిగిపోతాయని ఇంజనీరింగ్ అధికారులు, కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు తెగ సంబరపడి పోయారు. తీరా టెండర్లు తెరిచేసరికి అధికారులు విస్తుపోయారు. మొత్తం 72 పనులకుగాను కేవలం రూ.56 లక్షలతో 12 పనులకు టెండర్లు దాఖలయ్యాయి. అదీ అయిష్టంగానే కాంట్రాక్టర్లు టెండర్లు వేయడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నా.. కాంట్రాక్టర్లు ఆసక్తి చూపకపోవడంతో అధికారులు అయోమయం చెందుతున్నారు. సకాలంలో టెండర్లు, పనులు పూర్తికాకపోవడంతో నిధులు వెనక్కి మళ్లే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

**గత బిల్లులే లేవు.. కొత్త పనులు ఎలా?** పలాస-కాశీబుగ్గ మునిసిపాలిటీలో ఏడాదిగా చేసిన పనులకుగాను ఇప్పటివరకూ ఒక్క పైసా కూడా ఇంజనీరింగ్ అధికారులు అంచనాల మేరకు ఇవ్వలేదు. కొత్తగా పనులు ఇస్తే తాము ఏ విధంగా చేయగలమని కాంట్రాక్టర్లు ప్రశ్నిస్తున్నారు. అయితే ఇంజనీరింగ్ అధికారుల సమాధానాలు వేరుగా ఉన్నాయి. పనులు చేసినా వాటిపై విజిలెన్స్, ముఖ్యమంత్రి, ఆడిట్, ఎస్పీ, చివరకు కోర్టుల్లో కూడా జరిగిన పనులపై విచారించి బిల్లులు ఇవ్వాలని వరుస ఫిర్యాదులు వెళ్తున్నాయని పేర్కొంటున్నారు. ఇలా అయితే తాము ఏ విధంగా చివరి బిల్లులు పెట్టగలమని వారు ప్రశ్నిస్తున్నారు. నిబంధనల ప్రకారం విజిలెన్స్ ఫిర్యాదులు ఉన్నా చివరి బిల్లుల్లో 25శాతం మినహాయించి మిగిలిన మొత్తం ఇవ్వవచ్చు. కానీ, రిస్క్ చేసి బిల్లులు పెట్టాల్సిన ఆవశ్యం ఏముందని అధికారుల ప్రశ్న. పనులు చేయడంలో ఉత్సాహం చూపిస్తున్న ఇంజనీరింగ్ అధికారులు బిల్లులు పెట్టడంలో తాత్సారం చేస్తున్నాని కాంట్రాక్టరు ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణలోనే పనులు చేపడుతున్నామని పేర్కొంటున్నారు. నాణ్యతపై ఫిర్యాదులు వచ్చినా సమాధానం ఇవ్వాల్సిన అధికారులే మొహం చాటేస్తే తాము ఇక్కడ పనులు చేయలేమని స్పష్టం చేస్తున్నారు. దీంతో మునిసిపాలిటిలో అభివృద్ధి పనులపై నీలినీడలు అలముకున్నాయి. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష కలుగజేసుకుంటే తప్ప ఇక్కడ పనులు జరగవని స్పష్టమవుతోంది.

**ప్రభుత్వానికి తెలియజేశాం**

అభివృద్ధి పనులకు టెండర్లు రావడం లేదు. ఇప్పటికే ప్రభుత్వానికి, ఇంజనీరింగ్ అధికారులకు ఈ విషయం తెలియజేశాం. విజిలెన్స్, ఇతర శాఖల ఫిర్యాదులు చేసినా వాటిపై కూడా వివరణ ఇచ్చాం. లేనిపోని ఫిర్యాదులు చేయడం వల్ల అభివృద్ధి ఆగిపోతుంది. జంట పట్టణాల్లో అంతా కలిసే అభివృద్ధి సాధించాలి. కాంట్రాక్టర్లను ఒప్పించి పనులు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం.

# గజినీ జగన్

"గతంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల పర్యటనలను నేను అడ్డుకున్నానా?."అంటూ గజినీలా మాజీ సీఎం జగన్ ప్రశ్నలు వేస్తున్నారు. ప్రజలు అన్నీ మరిచిపోయారనుకుని వైసీపీ అధినేత ఇష్టానుసారం అబద్ధాలు ఆడేస్తున్నారు. ఏది చెప్పినా అమాయకంగా నమ్మేస్తారనుకుని సత్తెనపల్లి ఘటనపై గలీజు కహానీలు సొంత పత్రికలో వండి వార్చుతున్నారు. తాను సీఎంగా ఉండగా తిరుపతి.. విశాఖ... అనపర్తి.. అంగళ్లు.. ఇలా అప్పటి విపక్ష నేత చంద్రబాబును అడ్డుకోనిదెక్కడ? చివరికి ఉండవల్లి నివాసం నుంచి ఆయన బయటికి రాకుండా గేట్లకు తాళ్లు కట్టించిన అరాచకమూ, విపక్ష నేత ఇంటి దగ్గర వీరంగం చేసిన బీభత్స పాలన సైతం ప్రజలకు గుర్తుండదని జగన్ ఎలా అనుకుంటున్నారని నెటిజన్లు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. "నేను మాజీ సీఎంను. జడ్ ప్లస్ సెక్యూరిటీ నా హక్కు." అని వైసీపీ అధినేత జగన్ సెలవిస్తున్నారు. భద్రతను పోలీసులు కల్పించాలంటే వారిచ్చే సూచనలు నేతలు పాటించాలి కదా? సత్తెనపల్లి ఘటనలో పోలీసుల సూచనలను పట్టించుకోకపోగా, వాటిని ఆంక్షలుగా వక్రీకరించడం ఏమిటి? తన భద్రత గురించి గుండెలు బాదుకుంటున్న జగన్.. ఎన్ఎస్‌జీ సెక్యూరిటీలో ఉన్న చంద్రబాబుకు 2019లో భద్రత తగ్గించలేదా? ఉమ్మడి ఏపీ చివరి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి సెక్యూరిటీని కేవలం 2ప్లస్ 2కు జగన్ హయాంలోనే కదా కుదించింది?...సత్తెనపల్లి పర్యటనలో దళితుడు, తన పార్టీ కార్యకర్త సింగయ్యను బలితీసుకున్నది కాక.. చంద్రబాబుకు, పోలీసులకు ప్రశ్నలు అంటూ అబద్ధాలూ, నిందలు ప్రచారం చేయడం ఏమిటని నెటిజన్లు మండిపడుతున్నారు. అరాచక పాలన ఐదేళ్లూ కొనసాగించి, అమరావతి మహిళలపై లాఠీలతో విరుచుకుపడ్డారు. అలాంటి జగనేనా రెడ్‌బుక్ పాలన అంటూ గుండెలు బాదుకుంటున్నదని ఆశ్చర్యపోతున్నారు. సత్తెనపల్లి ఘటన, అక్కడ చోటుచేసుకున్న మరణాలపై చర్యలు తీసుకుంటున్న పోలీసులకు మాజీ సీఎం హోదాలో సహకరించాల్సిన ఆయన.. అన్యాయం, కుట్ర, కుతంత్రం అంటూ సోమవారం చంద్రబాబు, పోలీసులకు ప్రశ్నలు సంధించారు. ఒక్కో ప్రశ్నను ప్రస్తావిస్తూ మాజీ సీఎంను నెటిజన్లు సోషల్ మీడియాలో ఏకిపారేశారు.

**జగన్:** గతంలో చంద్రబాబుగానీ, పవన్‌కల్యాణ్ గానీ తిరుగుతున్నప్పుడు ఇలాంటి ఆంక్షలు మేం ఎప్పుడైనా పెట్టామా?

**జవాబు:** సీఎంగా మీరు ఉన్నప్పుడు అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును సొంత నియోజకవర్గం కుప్పం వెళ్లకుండా అడ్డుకుని డీఎస్పీ సుధాకర్ రెడ్డి అవమానించలేదా? తిరుపతి విమానాశ్రయంలో ఎనిమిది గంటలపాటు నిర్బంధించలేదా? టీడీపీ నేత అయ్యన్నపాత్రుడి కుమారుడి పెళ్లికి నర్సీపట్నం వెళుతుంటే విశాఖపట్నంలో చంద్రబాబుకు వ్యతిరేకంగా మీ పార్టీ మూకలు వీరంగం సృష్టించలేదా? అనపర్తి నియోజకవర్గంలో లారీలు అడ్డుపెట్టి చీకట్లో చంద్రబాబును నడిపించలేదా? ఉండవల్లి నివాసం నుంచి ఆయన బయటికి రాకుండా గేట్లకు తాళ్లు కట్టి నిర్బందించలేదా? అంగళ్లులో అరాచకం సృష్టించిందెవరు..కేసులు నమోదు చేసింది ఎవరిపైన.? హైకోర్టు అనుమతితో అమరావతి సాధన కోసం అప్పట్లో 'న్యాయస్థానం నుంచి దేవస్థానం' కార్యక్రమంలో పాల్గొన్న మహిళా రైతుల్ని నెల్లూరు జిల్లాలో అడ్డుకుని మీ నేత కాకాని గోవర్ధన్ రెడ్డి వేధింపులకు గురి చేయలేదా? ప్రతిపక్ష నేత చంద్రబాబు ఇంటిపై అప్పట్లో మీ నేత జోగి రమేశ్ దాడి చేయలేదా? జనవాణి పేరుతో విశాఖపట్నం వెళ్లిన పవన్ కల్యాణ్‌ను హోటల్ నుంచి బయటికి రాకుండా అడ్డుకోలేదా? అర్ధరాత్రి ఆయన పార్టీ కార్యకర్తలు 70మందిని పోలీసు బెల్టులతో కొట్టించి హత్యాయత్నం కేసులు పెట్టించలేదా? ఇప్పటం గ్రామానికి వెళుతుంటే పవన్‌పై ఆంక్షలు పెట్టలేదా? సొంత రాష్ట్రంలోకి వస్తున్న జనసేన అధ్యక్షుడిని రాష్ట్ర సరిహద్దుల్లో రోడ్డుపై కూర్చోబెట్టలేదా? హత్యకు గురైతే దళిత యువతి రమ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళుతున్న లోకేశ్‌ను పోలీసు జీపు ఎక్కించి కృష్ణాజిల్లాలోని మారుమూల పోలీసు స్టేషన్‌కు తరలించలేదా.? యువగళం పాదయాత్రని ఇబ్బంది పెట్టలేదా? **జగన్:** జడ్ ప్లస్ భద్రత ఉన్న మాజీ ముఖ్యమంత్రికి బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని, డ్రైవర్‌ను ప్రభుత్వమే ఇవ్వాలి.. ప్రొటోకాల్ మీరు పాటించకపోవడంతో సొంత డబ్బుతో బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని కొని, మీరు ఇచ్చిన డ్రైవర్‌తోనే నడిపిస్తున్నా. మాజీ సీఎం వాహన రక్షణ బాధ్యత మీది కాదా?.

**జవాబు:** మాజీ ముఖ్యమంత్రి హోదాలో బుల్లెట్ ప్రూఫ్ సఫారీ వాహనాన్ని ఏర్పాటుచేస్తే తిరస్కరించింది మీరు కాదా.? మీ సొంత డబ్బుతో కొనుక్కున్నానని చెబుతున్న ఫార్చ్యునర్ కారు యజమానిగా మీ పేరు లేదు. మీరు అత్యంత నిజాయితీపరుడిగా కితాబిచ్చిన మీ మాజీ ఓఎస్డీ పేరుతో ఉంది. ఆయనకు మీరిచ్చే జీతం ఎంత.? ఆయన ఆదాయం ఎంత.? దళితుడిని తొక్కించి ప్రాణాలు తీయించిన మీ కారు నడుపుతున్న డ్రైవర్ వెంకట రమణారెడ్డి ఎన్ని సంవత్సరాలుగా మీదగ్గర ఉన్నారు.? పోలీసు ట్రాన్స్‌పోర్టు సిబ్బంది తరచూ తీసుకునే మధ్యంతర శిక్షణకు ఆయనను మీరు పంపారా.? మీరు ఎంపీగా ఉన్నప్పటి నుంచీ పదేళ్లకుపైగా మీ వద్ద ఆయన్ను పెట్టుకున్నారంటే సమర్థవంతమైన డ్రైవర్ అనా.? లేక సామాజిక వర్గం చూశారా?. **జగన్:** ప్రతిపక్షంగా ఉన్నందున మీ వాగ్దానాలు, హామీలు, మేనిఫెస్టో, పాలనా వైఫల్యాలు, రెడ్ బుక్ రాజ్యాంగం, అవినీతిపై నేను ప్రెస్ మీట్లు పెట్టి ప్రశ్నిస్తే.. తట్టుకోలేక డైవర్షన్ రాజకీయాలు చేయడం అత్యంత హేయకరం. కాస్తయినా సిగ్గు తెచ్చుకుని మారండి. **జవాబు:** ప్రతిపక్ష హోదాకు కూడా మీరు పనికి రారంటూ ప్రజలు ఇచ్చిన తీర్పును ఏడాదిలోపే మరిచిపోతే ఎలా?. కూటమి పాలనలో వైఫల్యాలు ప్రశ్నిస్తామంటున్న మీరు అరాచకపాలనకు బ్రాండ్ అంబాసిడర్. రాష్ట్రంలో ప్రజలు ఏడాదిగా ప్రశాంతంగా జీవిస్తున్నారు. అవినీతిని కూకటివేళ్లతో పెకిలిస్తున్నందువల్లే ఓఎస్డీ, కార్యదర్శి, పార్టీ ప్రధాన కార్యదర్శి వరుసగా జైలు పాలయ్యారు. మీ హయాంలో ఒక్క నోటిఫికేషన్ కూడా వెయ్యకుండా, ఏపీపీఎస్‌సీ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడి యువత జీవితాలతో ఆడుకుని ఇప్పుడు నీతికబుర్లు చెప్పడమే అత్యంత హేయం. ప్రజలు మీపై ప్రేమ చూపిస్తే కనీసం ప్రతిపక్ష హోదా వచ్చేది. ఉండేది.. ఇలాంటి మాటలు చెప్పేందుకు మీకుండాలి సిగ్గు!. **జగన్:** సత్తెనపల్లి పర్యటన నుంచి తిరిగొచ్చేటప్పుడు ప్రమాదం గురించి మా పార్టీ నాయకులు నాకు చెప్పారు. అప్పటికే మా వాళ్లు ఆసుపత్రికి చేరుకున్నారు. బాధిత కుటుంబానికి పది లక్షల రూపాయల సహాయం అందించాం. యజమానిని కోల్పోయిన కుటుంబం పట్ల మా బాధ్యతను చేతనైనంతగా నిర్వర్తించాం..

# రాజధాని భూ సమీకరణకు జూలైలోగా నోటిఫికేషన్ జారీ

రాజధాని అమరావతి ప్రాంతంలో మరో 40 వేల ఎకరాల భూమిని సమీకరించనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. దీనికిగాను జూలైలోగా నోటిఫికేషన్ జారీ చేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ భూ సమీకరణకు 2015నాటి ల్యాండ్ పూలింగ్ స్కీం నిబంధనలు ఉంటాయని, ల్యాండ్ పూలింగ్ నిబంధనలు-2025ను సీఆర్‌డీఏ నోటిఫై చేసేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. మంగళవారం సచివాలయంలో మంత్రి మాట్లాడుతూ.. రాజధానిలో భూసమీకరణ కింద తీసుకున్న 34 వేల ఎకరాలు ఆర్థికంగా అభివృద్ధి కావాలంటే హైదరాబాద్ తరహాలో అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం, హోటళ్లు, టూరిజం, క్రీడానగరం, స్మార్ట్ పరిశ్రమలు అవసరమని తెలిపారు. వీటివల్ల జీఎస్టీ పెరుగుతుందని, సమాంతరంగా అమరావతి అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. ఇందుకోసం కనీసం 10 వేల ఎకరాలు కావాల్సి ఉందన్నారు. సంబంధిత నిబంధనలను సీఆర్‌డీఏ నోటిఫై చేసి, విధి విధానాలు ఖరారు చేసి, జూలైలోగా నోటిఫికేషన్ ఇస్తుందన్నారు. 29 గ్రామాలను ఆనుకుని జాతీయ రహదారికి తూర్పువైపు, కృష్ణానదికి ఇవతల ఉత్తర ప్రాంతం, ఔటర్ రింగ్ రోడ్డుకు పడమర వైపు ఆనుకుని ఉన్న గ్రామాల్లో భూ సమీకరణ చేపడతామన్నారు. దీనిపై గ్రామ కమిటీల ద్వారా తీర్మానాలు చేపడతామని, ఎమ్మెల్యేలు, కలెక్టర్లకు సూచనలు చేశామని వివరించారు. 5 వేల ఎకరాల్లో విమానాశ్రయం: అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయానికి 5వేల ఎకరాలు, అంతర్జాతీయస్థాయి క్రీడా నగరానికి 2,500 ఎకరాలు, స్మార్ట్ ఐటీ పరిశ్రమలకు 2,500 ఎకరాల కేటాయిస్తామని తెలిపారు. దీనిలోనే ఉద్యోగుల పిల్లలకు స్కూళ్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అమరావతిలో అధికారుల భవనాలు ఏడాదిలోపు, ట్రంక్ రోడ్లు ఏడాదిన్నర నుంచి రెండేళ్లలోపు, లేఅవుట్ రోడ్లు రెండున్నరేళ్లు, ఐకానిక్ టవర్స్ నిర్ణీత వ్యవధిలోగా సిద్ధమవుతాయని చెప్పారు. కరకట్ట నాలుగులైన్ల విస్తరణ పనుల విషయంలో కాంక్రీటు వాల్ నిర్మాణంపై ఎన్జీటీతో చర్చిస్తున్నామని చెప్పారు. సీడ్ యాక్సెస్ రోడ్డుకు సంబంధించి మిగిలిన భూ సమీకరణపై మంత్రి మండలిలో అనుమతి వచ్చిందని, త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు.



# బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధించుకుంటాం:ఎమ్మెల్సీ కవిత

ప్రకటించిన డిక్లరేషన్ సాధించే వరకు పోరాడుతామని అన్నారు. ఇవాళ(మంగళవారం) మెదక్ జిల్లాలో కామారెడ్డి డిక్లరేషన్ రాజ్యాంగ బద్ధంగా 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కల్వకుంట్ల కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇది రాజకీయ వేదిక కాదు.. మానవ హక్కుల వేదిక అని చెప్పారు.విద్యకు, ఉద్యోగాలకు, రాజకీయాలకు వేర్వేరుగా రేవంత్ ప్రభుత్వం రిజర్వేషన్ బిల్లులు పెట్టాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. ఢిల్లీకి బీసీ రిజర్వేషన్ బిల్లు పంపామని తమకు ఏం సంబంధం లేదనేలా కాంగ్రెస్ నేతలు అనడం సరికాదని చెప్పారు. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఒక్కరోజైనా బీసీ బిల్లు గురించి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో మాట్లాడారా అని ప్రశ్నించారు. బీసీ బిల్లు వస్తే ఉద్యోగాలు, రాజకీయ అవకాశాలు, నిధులు వస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణనలో చిత్తశుద్ధి లేదని తెలిపారు ఎమ్మెల్సీ కవిత. బీసీ బిల్లు సాధనకు కేంద్రప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. బీసీ బిల్లు ఆమోదం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రావడానికి జులై 17వ తేదీన రైల్‌రోకో చేపడతామని ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అంశం తేలకుండా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు పెడతామనడం సరికాదని అన్నారు. బీసీలకు రిజర్వేషన్‌లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే ఆపుతామని చెప్పారు. అందరూ ఏకతాటిపైకి వచ్చి పోరాడితే బీసీ బిడ్డల కాళ్ల వద్దకు పదవులు వస్తాయని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

ఇంటి నిర్మాణ అనుమతికి రూపాయే

తెలిపింది. చిన్న భవనాలకు అనుమతుల్లో వెసులుబాటు కల్పించారు. గతంలో బాల్కనీలకు అనుమతి లేదు. ఇప్పుడు అవకాశం కల్పించారు. ఒక్క రూపాయి ఫీజుతో 50 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించే భవనాలకు అనుమతి లభించనుంది. సెట్‌బ్యాక్ విషయంలో వెసులుబాటు కల్పించారు.

50 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించే జీ, జీం భవనాలకు కేవలం ఒక్క రూపాయి ఫీజు మాత్రమే చెల్లించి అనుమతి తీసుకోవచ్చు. ఈ వెసులుబాటు వల్ల దాదాపు 10 శాతం మంది భవన అనుమతిదారులకు లబ్ధి చేకూరుతుంది.

3 మీటర్ల ఎత్తు దాటిన భవనాలకు బాల్కనీలు గరిష్ఠంగా 1.5 మీటర్ల వెడల్పుతో నిర్మించేందుకు అనుమతి ఇచ్చారు. అన్ని రకాల భవనాలు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, హోటల్స్, గవర్నమెంట్ కాంప్లెక్స్‌లకు సీసీ కెమెరాలను తప్పనిసరి చేశారు.

9 మీటర్ల వెడల్పు ఉన్న రోడ్లలో కూడా పరిశ్రమల స్థాపనకు అనుమతి(రెడ్ కేటగిరి మినహా), రెడ్ కేటగిరి పరిశ్రమల ఏర్పాటుకు 12 మీటర్ల వెడల్పు కలిగిన రోడ్డు తప్పనిసరి.

100 చదరపు మీటర్ల ప్లాట్‌లకు 2 మీటర్ల వెడల్పు ఉన్న అంతర్గత రోడ్డు, 100 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విసీర్ణం ఉన్న ప్లాట్లకు 3.6 మీటర్ల వెడల్పు ఉన్న అంతర్గత రోడ్డు ఉంటే సరిపోతుంది.

# సెట్‌బ్యాక్‌లో మార్పులు

100 చదరపు మీటర్లలోపు ప్లాట్లకు సెట్ బ్యాక్‌లు అవసరం లేదు. 1 మీటర్ నుంచి 3 మీటర్ల వరకు ఫ్రంట్ సెట్ బ్యాంక్ ఉండాలి. 100 చ.మీ నుంచి 500 చ.మీ విస్తీర్ణం ఉన్న ప్లాట్‌కు 0.75-2 మీటర్ల ఫ్రంట్ సెట్‌బ్యాక్ ఉండాలి. 500 చ.మీ నుంచి 2500 చ.మీ విస్తీర్ణం ఉన్న ప్లాట్లకు 3-5.5 మీటర్ల ఫ్రంట్ సెట్ బ్యాక్ ఉండాలి. 300 చ.మీ కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మించే భవనాలకు సెల్లార్ పార్కింగ్‌కు అనుమతి. అదే ప్లాట్‌లో సెట్‌బ్యాక్స్ మార్చుకునేందుకు అవకాశం కల్పించారు. ఇరుకుగా ఉండే ప్లాట్లకు సెట్‌బ్యాక్స్ సరిచేసుకోవచ్చు. ఫ్రంట్ సెట్‌బ్యాక్ ప్రాంతంలో సెక్యూరిటీ పోస్టు ఏర్పాటుకు అనుమతి. బిల్డింగ్, సెట్‌బ్యాక్ ప్రాంతంలో ఫ్రంట్ సెట్‌బ్యాక్‌లో కాకుండా మిగిలిన సెట్‌బ్యాక్‌లతో ఎస్టీపీ, ఈటీపీ ఏర్పాటుకు అనుమతి. ఒక సైట్‌లో 18 మీటర్ల వెడల్పు ఉన్న రోడ్లు రెండు కంటే ఎక్కువ ఉంటే 45 మీటర్ల ఎత్తు వరకూ నిర్మాణానికి అనుమతి ఇస్తారు. 24 మీటర్ల వెడల్పు గల రోడ్లు రెండు కంటే ఎక్కువ ఉంటే 50 మీటర్ల ఎత్తు వరకు నిర్మాణానికి అనుమతి. తడి, పొడి చెత్త వ్యర్థాల నిర్వహణ ప్రతి భవనంలో తప్పనిసరిగా చేపట్టాలి. భవన అనుమతులకు ఎలాంటి టీడీఆర్ అయినా ఫర్వాలేదు. రోడ్ల వెడల్పు 18 మీటర్లలోపు దాని కంటే ఎక్కువ ఉన్న చోట్ల ఫ్రంట్, ఇతర సెట్ బ్యాక్‌లలో మార్పులు చేసుకోవచ్చు. చిన్న చిన్న ప్లాట్లకు రోడ్డు విషయంలో సడలింపులిచ్చారు.

# ఉనికి కోసమే జగన్ బల ప్రదర్శనలు

రాష్ట్రంలో వైఎస్ జగన్ తన ఉనికిని కాపాడుకునేందుకే పర్యటనలు, బలప్రదర్శనలు చేస్తున్నారని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. మంగళవారం నెల్లూరులోని ఇందిరాభవన్‌లో ఆమె విలేకరులతో మాట్లాడారు. పల్నాడు జిల్లా రెంటపాళ్ల పంచాయతీలో..జగన్ కారు కింద పడి సింగయ్య అనే వృద్ధుడు మరణిస్తే.. ఈ ఘటనకు ఆయన బాధ్యత వహించకుండా, సమర్థించుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. అధికారంలో ఉండగా పరదాల మాటున తిరిగిన జగన్ ఇప్పుడు సంఘ విద్రోహులను పరామర్శించేందుకే ప్రాధాన్యమిస్తున్నారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రధాని మోదీ పాదాల వద్దకు చేరి అప్పట్లో కేంద్రం అమలు చేసిన ప్రతి బిల్లుకూ మద్దతు తెలిపారని, రాష్ట్ర సంపదను అదానీ, అంబానీలకు దోచిపెట్టారని ఆరోపించారు. ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టుపై దృష్టి పెట్టలేదన్నారు. ఇప్పుడు ఎన్డీఏ కూటమి అ?ధికారంలోకి వచ్చిన తర్వాత కూడా రాష్ట్రానికి ఎలాంటి మేలు జరగడం లేదన్నారు. పోలవరం ప్రాజెక్టును 45 అడుగుల ఎత్తు కట్టాల్సి ఉన్నా కేంద్రం 41 అడుగులే కడతామంటూ పార్లమెంట్‌లో తీర్మానం చేసినా ఒక్క ఎంపీ కూడా దీన్ని ప్రశ్నించలేదని నిలదీశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో బీజేపీ మోసం చేసిందని, దీనిని రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించక పోవటం సరికాదని పేర్కొన్నారు. సూపర్‌సిక్స్ అమలులోనూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, యువతకు ఉద్యోగ భృతి కల్పిస్తామని చెప్పిన చంద్రబాబు వాటిని విస్మరించారని అన్నారు. అన్నదాత సుఖీభవ రైతులకు ఇవ్వలేదని, తల్లికి వందనం కూడా అందరి తల్లులకూ పడలేదని.. ఇలా సూపర్‌సిక్స్‌కు కోతలు విధిస్తూ పోతే చంద్రబాబును ఎలా నమ్మాలంటూ ప్రశ్నించారు. అంతకుముందు నగరంలో వైఎస్ రాజశేఖరరెడ్డికి షర్మిల పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కాగా, జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికీ మోదీ దత్తపుత్రుడే అని షర్మిల ఒంగోలులో అన్నారు.

# జగన్‌కు నోటీసు

### తాడేపల్లి నివాసంలో స్వాధీనం-నల్లపాడు స్టేషన్‌కు తరలింపు
### నోటీసు అందుకున్న ఎమ్మెల్సీ లేళ్ల-పోలీసుల అదుపులో కారు డ్రైవర్
### సింగయ్య మృతిపై దర్యాప్తు ముమ్మరం

వైసీపీ కార్యకర్త చీలి సింగయ్య మృతికి కారణమైన కేసులో మాజీ సీఎం జగన్ ప్రయాణించిన కారును పోలీసులు సీజ్ చేశారు. మంగళవారం రాత్రి గుంటూరు జిల్లా నల్లపాడు పోలీసులు తాడేపల్లి నివాసంలో వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డికి నోటీసు అందజేసి ప్రమాదానికి కారణమైన ఏపీ 40 డీహెచ్ 2349 నెంబరు గల ఫార్చ్యూనర్ కారును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కారును నల్లపాడు పోలీస్స్టేషన్‌కు తరలించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన కారు డ్రైవర్ ఏఆర్ కానిస్టేబుల్ రమణారెడ్డిని ఇప్పటికే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రకాశం జిల్లాకు చెందిన రమణారెడ్డి జగన్‌కు కారు డ్రైవర్‌గా ఉన్నారు. కారును అధికారికంగా గుర్తించేందుకు ఫోరెన్సిక్, ఆర్టీఏ అధికారులు రంగంలోకి దిగనున్నారు. వారిచ్చే నివేదిక అనంతరం తదుపరి చర్యలు తీసుకోనున్నారు. సింగయ్యను ఢీ కొట్టింది జగన్ కారే అని వీడియో పుటేజీలతో సహా పోలీసుల వద్ద స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. ఇప్పటికే డ్రైవర్ కూడా నేరాన్ని అంగీకరించాడు. ఈ కేసులో మాజీ సీఎం జగన్‌తో పాటు మాజీ మంత్రులు విడదల రజని, పేర్ని నాని, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, జగన్ పీఏ కె. నాగేశ్వరరెడ్డి, కారు డ్రైవర్ రమణారెడ్డిలను నిందితులుగా ఉన్నారు. ఈ నేపథ్యంలో నిబంధనలకు అనుగుణంగా పోలీసులు ఫోరెన్సిక్, ఆర్టీఏ అధికారుల నుంచి నివేదిక తీసుకోనున్నారు. అనంతరం నిందితులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఈ నెల 18న పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలోని రెంటపాళ్ల గ్రామంలో జగన్ పర్యటించారు. పోలీసుల షరతులను ధిక్కరించి వైసీపీ నాయకులు వేలాది మందితో ర్యాలీగా గ్రామానికి వెళ్లారు. ఈ క్రమంలో ఏటుకూరు బైపాస్ వద్ద వెంగళాయపాలెం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త చీలి సింగయ్య జగన్ కారుపై పూలు చల్లేందుకు రోడ్డు పక్కన నిలబడి ఉండగా ఆ కారు ఢీకొనడమే కాకుండా ఫర్లాంగు దూరం ఈడ్చుకుంటూ వెళ్లింది. ఈ ఘటనలో సింగయ్య మృతి చెందారు.

# కొలవలి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమము.






## అన్నదాతలకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయం యమ్.ఏ.ఓ.మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి.

**ముద్దనూరు మండలం పల్లె వెలుగు జూన్ 24** ముద్దనూరు మండలం కొలవలి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని రైతులకు సూచనలు సలహాలు అందించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభ సాటిగా మార్చి రైతులను తీర్చి దిద్దడమే ప్రభుత్వ ధ్యేయం అన్నారు.ఇందులో భాగంగానే వారం లో రెండు రోజులు చొప్పున ప్రతి మంగళవారం మరియు బుధవారం ఉదయం ఒక గ్రామం సాయంత్రం ఒక గ్రామం చొప్పున సమావేశాలు నిర్వహించి, ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించి,ప్రతి రైతు ప్రతి పథకం లబ్ధి పొందేలా అవగాహన కల్పించడమే పొలం పిలుస్తోంది కార్యక్రమము యొక్క ఉద్దేశ్యం అన్నారు. ఖరీఫ్ సీజన్ లో సాగు చేసే పంటల గురించి, రకాల ఎంపిక గురించి,విత్తనశుద్ధి,విత్తనాల నాణ్యత ప్రమాణాలు, ఎరువుల వాడకం గురించి రైతులకు వివరించారు.

అలాగే ప్రతి రైతు పురుగు మందులు,ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మెళకువలు రైతులకు వివరించారు.వ్యవసాయ శాఖ ద్వారా లైసెన్స్ అనుమతి పొందిన డీలర్లు దగ్గర మాత్రమే విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసి నగదు బిల్లు పొంది భద్రపరచుకోవాలి అన్నారు.గ్రామాల్లోకి అనామక వ్యక్తులు వచ్చి ఏవైనా అమ్ముతుంటే తమ దృష్టికి తీసుకువస్తే అటువంటి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.సూక్ష్మ పోషకాల ప్రాధాన్యత గురించి రైతులకు వివరించి వాడే విధానం లో మెళకువలు తెలిపారు. అనంతరం గ్రామంలో బత్తాయి పంటలో అంతరపంటగా సాగుచేసినటువంటి చిక్కుడు పంటను పరిశీలించి రసం పీల్చేపురుగుల ఉధృతిని గమనించి రైతులకు తగు సూచనలు, సలహాలు అందించినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకుడు యస్.వెంకట రమణ ,గ్రామ సర్వేయర్ గఫార్ బాష మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మా కళాశాలలో చేర్పించండి

## విద్యార్థుల తల్లిదండ్రులకు అధ్యాపకుల వేడుకోలు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 24:** సార్! మీ ఇంట్లో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఉన్నారా! పాసైన వెంటనే మాకు సమాచారం అందివ్వండి మా కళాశాలలో ఉత్తమ బోధన ఉంటుంది! అన్ని వసతులు ఉంటాయి మీ పిల్లల భవిష్యత్తుకు ఎలాంటి డోకా ఉండదు దయచేసి మా కళాశాలలో చేర్పించండి అంటూ ప్రైవేట్ కళాశాలలకు చెందిన అధ్యాపకులు గ్రామాలు పట్టుకొని మరీ ప్రచారం చేస్తూ ఉంటారు. కొత్త సంవత్సరం ఆరంభం కాగానే ప్రతి కళా శాల యాజమాన్యం చేసే పనులు ఈ విధంగానే ఉంటాయి. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలకు తామేమి తీసిపోమంటూ బండి ఆత్మకూరు ప్రభుత్వ కళాశాలకు చెందిన పలువురు లెక్చరర్లు అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దయచేసి మీ ఇళ్లలో పదవ తరగతి విద్యార్థులు ఉంటే చెప్పండమ్మా !పదవ తరగతి పాస్ అయిన వెంటనే మీ పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించండి. మీ కొరకు ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రభుత్వ కళాశాలను ఏర్పాటు చేసింది. ప్రైవేటు కళాశాలలకు ధీ టుగా ప్రభుత్వ కళాశాలలోనూ విద్యా బోధన ఉంటుంది. అంటూ కళాశాల లెక్చరర్లు విద్యార్థుల తల్లిదండ్రులను అభ్యర్థిస్తున్నారు. పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించమని ఎవరు కూడా మమ్మల్ని సంప్రదించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల ల లెక్చలర్లతో చెప్పుకుంటున్నారు. సొంత లాభం మానుకొని పొరుగువారికి సాయపడవోయ్! అన్న రీతిలో బండి ఆత్మకూరు ప్రభుత్వ కళాశాల లెక్చలర్లు గత నాలుగు రోజులుగా గ్రామాలు పట్టుకొని తిరుగుతున్నారు. కెమిస్ట్రీ లెక్చరర్ రఘునాథరెడ్డి, తెలుగు లెక్చరర్ ప్రసాద్, సివిక్స్ శివరామకృష్ణ చారి, గత నాలుగు రోజుల నుండి గ్రామాలలో తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాలలో బోధనలను గురించి వివరిస్తున్నారు. గత సంవత్సరం 60 నుండి 120 మంది విద్యార్థుల దాకా కళాశాలలో ఉన్నారని ప్రస్తుతం ఈ ఏడాది ఈ సంఖ్యను రెట్టింపు చేయాలన్న ఉద్దేశంతో లెక్చరర్ల బృందం గ్రామాలలో ఎన్ రోల్ మెంట్ ప్రోగ్రామ్ ను నిర్వహిస్తున్నారు. ఎలాంటి స్వలాభాపేక్ష లేకుండా సొంత ఖర్చులతో గ్రామాలలో పర్యటిస్తూ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కొక్క గ్రూపులో 80 మంది విద్యార్థుల వరకు చేరే అవకాశం ఉంటుందని లెక్చరర్లు సూచిస్తున్నారు. కళాశాలలో ఎంపీసీ బైపిసి సిఇసి ఎం బైపీసీ ఇంగ్లీషు తెలుగు మీడియం తెలుగు హిందీ సబ్జెక్టులు ఉన్నాయని లెక్చరర్లు తెలుపుతున్నారు కరిమద్దెల ఎర్రగుంట్ల . కాకనూరు, భోజనం, పెద్దదేవలాపురం, నారాయణపురం, గ్రామాలలో కళాశాల బృందం పర్యటించి విద్యార్థులను కళాశాలలో చేర్పించే పనిలో పడ్డారు. ప్రభుత్వ కళాశాల వ్యవస్థ ను బాగు చేయాలని కృషి చేస్తున్న కళాశాల బృందాన్ని అభినందించి తీరాల్సిందే!



# శ్రీశైలం రిజర్వాయర్ నుంచి తక్షణమే రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని విడుదల చేయాలి.



## జలవనరుల శాఖకు లేఖ వ్రాసిన బొజ్జా దశరథరామిరెడ్డి.

**పల్లె వెలుగు నంద్యాల.** ఎగువన వర్షాల కారణంగా శ్రీశైలం రిజర్వాయర్ కు నీటి ప్రవాహం మొదలై 857 అడుగులకు స్థాయికి శ్రీశైలం రిజర్వాయర్ లో కృష్ణా జలాలు చేరిన నేపథ్యంలో పోతిరెడ్డిపాడు, మల్యాల ఎత్తిపోతల పథకాల నుండి రాయలసీమ ప్రాజెక్టులకు తక్షణమే నీటి విడదల చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం ప్రాజెక్టుకు భారీ వరద వస్తున్న నేపథ్యంలో రాయలసీమ ప్రాజెక్టులకు నీటి విడుదల చేయాలని కోరుతూ జలవనరుల శాఖ ఛీఫ్ ఇంజనీర్, కర్నూలు వారికి మంగళవారం మెయిల్ ద్వారా బొజ్జా లేఖను పంపారు. ఈ సందర్భంగా నంద్యాల సమితి కార్యాలయంలో సమితి కార్యవర్గ సభ్యులతో కలిసి బొజ్జా మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు భద్రతకు సంబంధించిన అంశాలను సరి చేసేంతవరకు భారీ వరదలను నుండి శ్రీశైలం ప్రాజెక్టును రక్షించుకోవాల్సిన అవసరం కూడా ఉందని అన్నారు. వరదలు వచ్చిన వెంటనే గేట్లు ఎత్తి శ్రీశైలం రిజర్వాయర్ నుండి నీటిని సముద్రానికి పారబోసిన సందర్భాలు చాలా ఉన్నాయనీ, దిగువకు నీరు తరలిపోయిన తర్వాత రాయలసీమ ప్రాజెక్టులకు శ్రీశైలం నుండి నీరు పొందడం గగనం అవుతోందన్నారు. శ్రీశైలం రిజర్వాయర్ ను వరదల నుండి రక్షించడానికి, రాయలసీమ తాగు సాగునీటి అవసరాలను తీర్చడానికి, రాయలసీమ హక్కులను కాపాడుకోవడానికి తక్షణమే పోతిరెడ్డిపాడు నుండి మల్యాల ఎత్తిపోతల పథకం నుండి రాయలసీమలోని వివిధ రిజర్వాయర్లకు, ప్రాజెక్టులకు నీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం రుతుపవనాలు రాయలసీమలో ప్రత్యేకమైన పరిస్థితులను కల్పించాయనీ సాధారణంగా రావలసిన రుతుపవనాల కంటే సుమారు 15 రోజులు ముందుగా రాయలసీమలో రుతుపవనాలు ప్రవేశించడంతో మంచి వర్షాలు రాయలసీమలో విస్తారంగా కురిసాయి. ఈ సంవత్సరం వర్షాలు కూడా అధికంగా ఉంటాయన్న వాతావరణ శాఖ అంచనాల నేపథ్యంలో ప్రధానంగా కేసీ కెనాల్, తెలుగు గంగ, ఎస్ ఆర్ బి సి ఆయకట్టు కింద ఒక లక్ష ఎకరాలకు పైగా పొలాలలో మొక్కజొన్న, సోయాబీన్, మినుము తదితర ఆరుతడి పంటలను రైతులు సాగు చేశారన్నారు. వాతావరణ శాఖ అంచనాలకు విరుద్ధంగా రుతుపవనాల గమనం మందగించడంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ పంటలను కాపాడుకోవడానికి ప్రాజెక్టులకు తక్షణమే నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని బొజ్జా ప్రభుత్వాన్ని కోరారు. శ్రీశైలం ప్రాజెక్టు భద్రత, రాయలసీమ ప్రాజెక్టులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే శ్రీశైలం రిజర్వాయర్ నుండి రాయలసీమలోని వివిధ రిజర్వాయర్లకు, ప్రాజెక్టులకు విడుదల చేయాలని విజ్ఞప్తి చేసారు.

ఈ కార్యక్రమంలో కెసి కెనాల్ పరిరక్షణ సమితి నాయకులు బెక్కం రామసుబ్బారెడ్డి, ఉప్పలపాటి బాలీశ్వరరెడ్డి, వై.యన్.రెడ్డి, న్యాయవాది సయ్యద్ అసదుల్లా, మహేశ్వరరెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, భాస్కర్ రెడ్డి, మహమ్మద్ పర్వేజ్, కొమ్మా శ్రీహరి, జానో జాగో కన్వీనర్ మహబూబ్ భాష, రాఘవేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా ఉంటామని భరోసానిచ్చిన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** నంద్యాల నియోజకవర్గంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పరామర్శించి, వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. నంద్యాల జిల్లా గుంతనాల గ్రామానికి చెందిన బొప్ప నాగేంద్ర పుల్లమ్మ దంపతుల కుమార్తె గోస్పాడు మండలం తేళ్లపురి గ్రామ సచివాలయ సెక్రటరీ అయిన బొప్ప సుజాత బ్రెయిన్ డెడ్ అయినది. ఆమె ఈ లోకాన్ని విడిచిపోతూ మరో ఎనిమిది మందికి తన అవయవాలను దానం చేసి జీవం పోసింది. ఈ మేరకు గుంతనాల గ్రామంలో మృతురాలి తల్లిదండ్రులను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్రెడ్డి కలిపి పరామర్శించి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదే విధంగా నంద్యాల పట్టణం 21వ వార్డులో ఇటీవల మృతి చెందిన వైఎస్సార్సీపీ కార్యకర్త సుబ్బరాయుడు కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. వీరి వెంట వైసీపీ నాయకులు రాజారెడ్డి, జనార్ధన్ రెడ్డి, వేణు, సుబ్బరాయుడు, అనీల్ అమృతరాజ్, తదితరులు ఉన్నారు.



## ఎంపీ బస్తిపాటి నాగరాజు ఎంపీ గా ప్రమాణ స్వీకారం చేసి ఏడాదైన సందర్భంగా వేడుకలు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ఎంపీ గా ప్రమాణ స్వీకారం చేసి ఏడాదైన సందర్భంగా జిల్లాలో ని పలు చోట్ల టిడిపి నాయకులు, అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు... కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.. రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో విజయవాడలోని ఓ ప్రైవేట్ హొటల్ లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ నాగరాజు కేక్ కట్ చేసారు...ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల వారు ఆధరించడంతోనే తాను ఎంపీగా గెలుపొందానని, తన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఎప్పటికి రుణ పడి ఉంటానన్నారు.. జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతుగా కృషి చేస్తున్నానని తెలిపారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, విద్యాసంస్థల అధినేత చంద్రశేఖర్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు..

## రైతు పండించిన పొగాకు మద్దతు ధర కల్పించాలని కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** రైతులు పండించిన పొగాకు మద్దతు ధర కల్పించాలని, పొగాకు కొనుగోలు కేంద్రాన్ని నంద్యాలలో ఏర్పాటు చేయాలని, కలెక్టర్ ఆఫీస్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించాలని, రైతుల పండించిన పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేయాలని, పొగాకు రైతులను మోసం చేసిన పొగాకు కంపెనీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన పొగాకు రైతులు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి రమేష్ కుమార్, ఏ రాజశేఖర్ జిల్లా సహాయ కార్యదర్శి, టి రామచంద్రుడు, సిపిఎం నాయకులు లక్ష్మణ్, నరసింహ పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ర్యాలీ ఆటో సిపిఐ శాఖ సమావేశం.




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే నంద్యాల పట్టణ సిపిఐ శాఖ సమావేశాలలో ట్రాలీ ఆటో సిపిఐ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకట కృష్ణ అధ్యక్షతన వహించగా ఈ సమావేశమునకు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి నాగరాముడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, డి శ్రీనివాసులు, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ హాజరు కావడం జరిగింది . శాఖ సభ్యులతో ఎన్టీఆర్ కాంప్లెక్స్ చుట్టూ ర్యాలీ నిర్వహించి సీనియర్ కామ్రేడ్ అనంతయ్య పతావిష్కరణ గావించడం జరిగింది . అనంతరం నిర్వహించిన సమావేశంలో 9 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది .



## పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించిన వ్యవసాయ అధికారి



**సి బెళగల్ పల్లెవెలుగు జూన్ 24** సి.బెళగల్ మండలంలోని కంబదహాలు మరియు సి.బెళగల్ రైతు సేవ కేంద్రాలలో నందు మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ పొలం పిలుస్తుంది అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ లో సాగు చేస్తున్నటువంటి పంటల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా మండలంలోని అధిక విస్తీర్ణంలో ప్రత్తి సాగవుతున్నందువల్ల, రైతు సోదరులు ముందుగా పత్తి పంటలో సరైన యాజమాన్య పద్ధతిలో పాటించాలని తెలియజేశారు. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ సిబ్బందితో కలిసి పత్తి పంటలను పరిశీలించడం జరిగినది. ఈ వర్ష భావ పరిస్థితులలో 19.19.19 ఒక ఒక లీటర్ నీటికి రెండు గ్రాముల చొప్పున మరియు అదే ఒక లీటర్ నీటికి 2.5 గ్రాముల యూరియాని కలిపి పిచికారి చేసుకోవడం వల్ల బెట్ట పరిస్థితిలో నుంచి పంటను రక్షించుకోవచ్చు అని తెలియజేశారు. రసం పీల్చే పురుగు నివారణకు ఒక లీటర్ నీటిలో 2 గ్రాముల ఎసిఫేట్ మరియు ఐదు ఎం ఎల్ వేప నూనె కలిపి పిచికారి చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.

# పచ్చి రొట్టె ఎరువులతో నేల ఆరోగ్యం





**సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన దిగుబడి**
**జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ**

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 24:** సాంకేతిక పరిజ్ఞానానికి ఉపయోగించి రైతులు నాణ్యమైన దిగుబడిని సాధించాలని నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళికి అవసరమైన ఆకలి పరిష్కార మార్గమైన ఆహారాన్ని ఉత్పత్తి చేస్తున్న అన్నదాతలకు సాంకేతిక విప్లవం ద్వారా మరింత నాణ్యమైన దిగుబడిని సాధించేందుకు అధికారులు అందరూ కృషి చేయాలని జిల్లా వైశాధికారి పిలుపునిచ్చారు. రసాయనిక రహిత సేంద్రియ వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడి పొందడమే కాకుండా నేలలో గర్భణ శాతం సూక్ష్మ పోషకాలు అధికంగా పెరుగుతాయని సేంద్రీయ ప్రకృతి వ్యవసాయ వరి నేలకు నత్రజని అందిస్తూ ప్రోటీన్స్ ఎక్కువగా ఉన్నందున పశువులు దానాకు ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులు మిశ్రమ పంటలు వేసుకోవాలని వరి సాగు చేసే నీళ్ళలో జీలుగా పిల్లి పెసర ఉలవలు వంటి పచ్చబొట్టే పంటలు వేసుకోవాలని చెప్పారు బండి ఆత్మకూరు మండలం పూర్తిగా వరి మొక్కజొన్న పండించే ప్రాంతం కనుక వరితో పాటు వరిగడ్డి మొక్కజొన్న కాండం ఇతర భాగాలు ఫ్యాక్టరీలకు బయో డీజిల్ కొరకు డిమాండ్ ఉన్నందున రైతులు సాంకేతిక పరిజ్ఞానంతో ఆర్చిక లబ్ధి పొందాలని వ్యవసాయ అధికారి సూచించారు. మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ మండే ఆత్మకూరు గ్రామంలో 55 మందికి మట్టి నమూనాల సేకరించి వాటి వివరాలు రైతులకు అందజేశామని భూసార పరీక్ష ఆధారిత ఎరువుల వాడకాన్ని చేపడుతున్నామని తెలిపారు. వ్యవసాయ భూములు కవులు చేసుకునే రైతులు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి నుండి పౌలు గుర్తింపు హక్కు పత్రం పొందాలని ఏవో రైతులకు సూచించారు. బండి ఆత్మకూరు పశువైద్యాధికారి అనూష మాట్లాడుతూ పశువు గణన సర్వే జరుగుతుందని రైతులకు మినీ గోకులం కొరకు అప్లికేషన్ పెట్టుకోవాలని తెలియజేశారు కౌలు రైతులకు కౌలు గుర్తింపు ఎక్కువ పత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి వైవి మురళీకృష్ణ పంపిణీ చేశారు. అనంతరం ఎర్రగుంట్ల గ్రామం నందు మొక్కజొన్న పైనున్న పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ తో పాటు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ వెటర్నరీ డాక్టర్ అనూష ఏఈఓ సాయి హిమబిందు వ్యవసాయ విచారణ సిబ్బంది అశోక్ శత్రువు నాయక్ ఆసియా పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలను భయపెడుతున్న పాములు



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 24:** జానెడు కడుపును నింపు కొనేందుకు ఉపాధి కూలీలు పడరాని పాట్లు పడుతూ ఉన్నారు. ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఇటీవల కాలంలో ప్రత్యేకించి మహిళలే పాము కాట్లకు గురి అవుతున్నారు. ప్రమాదమని తెలిసిన పూట గడిచేందుకు తప్పనిసరిగా మహిళలు కరువు పనులకు వెళ్లాల్సిన దుర్భర దారిద్రమైన పరిస్థితులు నెలకొంటూ ఉన్నాయి. మూడు రోజుల క్రితం రామ సుబ్బమ్మ అనే మహిళ ఉపాధి పనులకు వెళ్లి పాము కాటు గురై ఆసుపత్రి పాలయ్యింది. కాలువలో పనిచేస్తున్న రామసుబ్బమ్మను పాము కాటు వేసింది. దీంతో ఆమె వెంటనే బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకోగా వైద్యుల ఆమెకు ప్రథమ చికిత్స చేసి నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంపై దగ్గరుండి పర్యవేక్షించాల్సిన అధికారులు దూరంగా ఉన్నారు. అదే రోజు రాత్రి 8 గంటల ప్రాంతంలో ఆసుపత్రికి చేరుకున్న ఉపాధి సిబ్బంది తీరికగా ఆమెను పరామర్శించారు. ఉపాధి పనులకు వెళ్తున్న వారు పాముకాట్లకు గురి అవుతుండడం కొత్తేమి కాదు. మండలంలో ఇప్పటికే ఐదారు మంది మహిళలు పాముకాట్లకు గురయ్యారు. సోమవారం బండి ఆత్మకూరులో ఉపాధి పనులకు వెళ్లిన మహిళలకు కాలువలో పెద్ద కొండచిలువ దర్శనమిచ్చింది. దీంతో అక్కడి మహిళలంతా కొండచిలువను చూసి పరుగులు తీశారు. తరువాత కొంతమంది ఆ కొండలచిలువను తరిమేసే ప్రయత్నాలు చేశారు. తర్వాత కొండచిలువ అక్కడి నుండి పారిపోవడంతో ఉపాధి కూలీలు హమ్మయ్య అంటూ ఊపిరి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.



# పందిపాడు ఇందిరమ్మ కాలనీ అంటే ఎందుకు ఇంత చులకన





**మేము మనుషులం కాదా మేము**
**ఏం పాపం చేశాము**
**కనీసం మేము మౌలిక వసతులకు**
**నోచుకోలేమా**
**ప్రతిరోజు మేము నరకమము**
**అను భవిస్తున్నాం**
**మా కాలనీకి రోడ్లు త్రాగడానికి నీళ్లు**
**డ్రైనేజీలు సదుపాయాలు కల్పించండి**
**కాలనీవాసులు ఆవేదన**
**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు**
**మరియు ప్రభుత్వానికి వినిపించిన**
**కాలనీవాసుల ఆవేదన**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** పాణ్యం నియోజకవర్గం లోని కల్లూరు మండలం ఇండస్ట్రియల్ ఎస్టేట్ లోని 2009 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన పేద ప్రజలకు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో ఇక్కడ 2500 కుటుంబాలకు ప్రభుత్వం స్థలాలు కేటాయించింది ప్రతి ఒక్కరి దగ్గర ?2000 ,4000 రూపాయలు డిడి కట్టించుకుని ఇక్కడ స్థలం కేటాయించారు అయితే ఇప్పటివరకు కాలనీలో కనీసం మౌలిక సదుపాయాలు ప్రభుత్వం ఎక్కడ చేకూర్చలేదు గత ప్రభుత్వంలో ప్రజలు వేడుకోగా ఇక్కడ వీధిలైట్లు వాడుకోవడానికి నీళ్ల మోటర్లు ఏర్పాటు చేశారు. కానీ కాలనీ ప్రజలు కోరుకునేది రోడ్లు డ్రైనేజీలు కాలువలు కానీ ఇక్కడ వర్షం పడిందంటే అంతా నల్ల మట్టి రావడంతో వర్షాకాలంలో బయటకు రావాలంటే వారం రోజులు టైం పడుతుంది ఇక్కడ అంతా కూలీ నాలి పని చేసుకొని జీవనం కొనసాగిస్తూ ఉంటారు రాత్రి అయితే చుట్టుపక్కల విషపూరితపు వంటి పురుగులు సంతరిస్తూ ఉంటాయి, వాటికి భయపడి కాలనీవాసులు బయటకు పిల్లల్ని పంపలేని పరిస్థితి మరియు ఇక్కడ త్రాగడానికి నీళ్ల కోసం కనీసము మూడు కిలోమీటర్లు వెళ్ళవలసి వస్తుంది చిరు వ్యాపారులు మరియు ఉద్యోగులు బయటకు వెళ్లలేని పరిస్థితులు మోటార్ సైకిల్ కానీ వాహనాలు కానీ నడుపుటకు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాలనీ వాసులు అందరూ ఎన్నోసార్లు కలెక్టర్ ఆఫీస్ కి మరియు మున్సిపల్ కమిషన్ ని కలవడం జరిగింది. చిన్నపిల్లవాడు ఏడుస్తే అదిగో బూచాడు వచ్చాడంటూ చెప్పి అన్నం తినిపించే తల్లి అక్కడ కొడుకు కి కడుపు నింపే ప్రయత్నం చేస్తుంది. కానీ ఇక్కడ అదే మాదిరిగా అధికారులు కాలనీవాసులకు మీకు రోడ్లు వస్తాయి మౌలిక సదుపాయాలు వస్తాయంటూ చెప్పి కాలయాపనం చేస్తున్నారే తప్ప ఇంతవరకు రోడ్లు కాదు కదా కనీసము ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు అనీ కాలనీవాసులు వాపోతున్నారు అంటే ప్రభుత్వము స్పందన కార్యక్రమంలో చెప్పే మాయ మాటలు అని మాయమాటలే అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతసేపు సచివాలయం వాళ్లు వచ్చి ప్రభుత్వం మంచి చేస్తుంది అని చెప్పి ప్రభుత్వం బాగా పనిచేస్తుంది అన్ని దాంట్లో టిక్కులు కొట్టుకొని వెళ్ళిపోతు నారని తప్ప మాకు మాత్రం రోడ్లు రావడం లేదు మా కాలనీ అంటే ఎందుకు ఇంత చిన్న చూపు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఒకసారి మా కాలనీకి ఎమ్మెల్యేలు మంత్రులు ఎంపీలు వచ్చి చూస్తే మా బాధ అర్థం అవుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి ఇప్పటికైనా కాలనీ వాసుల ఆవేదన విని ప్రభుత్వం వీళ్ళకి రోడ్లు మరియు కనీస మౌలిక వసతులు కల్పించాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో అన్వర్ భాష, నాగరాజు, రాము, మౌలాలి, తదితరులు పాల్గొన్నారు






## సమస్యలపై స్పందిస్తున్న "ముమ్మడి"

**పథకాల ఎంపికలో పారదర్శకత**





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 24:** అన్నా! ప్రభుత్వానికి సంబంధించి పథకాలు మంజూరయ్యాయి. ఏ ఊరికి ఎన్ని మంజూరు చేయమంటారు అంటూ అధికారులు నాయకులను వేడుకోవడం గతంలో సర్వసాధారణంగా ఉండేది. ప్రస్తుతం పరిస్థితులు అందుకు భిన్నంగా మారాయి. బండి ఆత్మకూరు మండలానికి నూతనంగా తెలుగుదేశం అధ్యక్షుడిగా ముమ్మడి నాగ కృష్ణారెడ్డి ఎంపిక కావడమే కారణంగా చెప్పుకో వచ్చు. బండి ఆత్మకూరు మండలానికి గతంలో గోకులం షెడ్లు మంజూరయ్యాయి. ఈ పథకం ద్వారా ఎవరు లబ్ధి పొందారు అన్న విషయం ప్రశ్నార్థకమే. నాయకులు చెప్పిందే విధంగా అధికార యంత్రాంగం తూచా తప్పకుండా గోకులం షెడ్లు మంజూరి విషయంలో స్వామి భక్తిని చాటుకున్నారు అన్నది బహిరంగ రహస్యం. అయితే ఇటీవల బండి ఆత్మకూరు మండలానికి జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన గోకుల షెడ్లు విషయంలో నూతన అధ్యక్షుడు ఉమ్మడి నాగ కృష్ణారెడ్డి నిక్కచ్చిగా పారదర్శకంగా వ్యవహరించారు. గోకులం షెడ్లు ప్రతి గ్రామానికి అందాలన్న లక్ష్యంతో మండలానికి షెడ్లు మంజూరైన విషయాన్ని చరవాణిలకు సంబంధించిన గ్రూపులలో పడేశారు. కృష్ణారెడ్డి నిర్ణయాన్ని కార్యకర్తలు హర్షిస్తున్నారు. గోకులం షెడ్లు ప్రతి గ్రామానికి మంజూరవుతాయని కూడా కార్యకర్తలు ఆనంద పడుతున్నారు. గోకులం షెడ్లతోపాటు ప్రతి పథకాల మంజూరి విషయంలో ముమ్మడి కృష్ణారెడ్డి ఇదే తీరుగా వ్యవహరించాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు. గ్రామాలలో ఏదైనా సమస్యలు వచ్చినప్పుడు ముమ్మడి కృష్ణారెడ్డి సరైన రీతిలో స్పందిస్తూ ఉన్నారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో ఆదివారం సాయంత్రం నుండి విద్యుత్ సరఫరా లేదు. దీంతో పలువురు వ్యక్తులు గ్రామంలో విద్యుత్తు లేదన్న విషయాన్ని చరవాణిల ద్వారా కృష్ణారెడ్డి దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై స్పందించిన కృష్ణారెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో సంప్రదించారు. సరఫరా లో అంతరాయం ఏర్పడిన విషయంపై ట్రాన్స్ కో అధికారులతో ఆరా తీశారు. లింగాపురం సంత జుటూరు గ్రామాల మధ్య ఉన్న విద్యుత్ స్తంభాలను ఓ ప్రోక్లైనర్ ఢీకొనడంతో స్తంభాలు విరిగిపోయాయి అన్న విషయాన్ని గుర్తించారు. ఈ విషయాన్ని ముమ్మడి వెంటనే విద్యుత్ శాఖ అధికారి కంబగిరికి సమాచారం అందించారు. ప్రోక్లైనర్ విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో విద్యుత్ సబ్ స్టేషనులో బ్రేకర్ ఫెయిల్ అయిపోయింది. దీంతోపాటు జంపర్లు ఎక్కడికి కక్కడ చేయిపోయాయి అన్న విషయాన్ని కూడా గుర్తించారు. ట్రాన్స్కో ఏ ఈ కంబగిరి సిబ్బందిని రప్పించి ప్రత్యేక ఫీడర్ ద్వారా లింగాపురం గ్రామానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. తిరిగి సోమవారం ఉదయం సబ్ స్టేషన్ లోని బ్రేకర్కు మరమ్మత్తులు చేయించి విద్యుత్ సరఫరాను ఏర్పాటు చేయించారు. ఈ విషయంలో సకాలంలో స్పందించి సమస్యను పరిష్కరించినందుకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముమ్మడి నాగ కృష్ణారెడ్డికి లింగాపురం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. సరఫరాను పునరుద్ధరించడంలో సకాలంలో స్పందించి మరమ్మతులు చేసిన అధికారులను పట్ల కూడా గ్రామస్తులు కృతజ్ఞతను కనపరుస్తున్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు పూర్తి, తీర్పు రిజర్వ్

తనపై 2021లో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ ముగిసింది. చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ కేసు నమోదైంది. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం ధర్మాసనం తన తీర్పును రిజర్వ్ చేసింది. 2021లో జరిగిన ఒక బహిరంగ సభలో అప్పటి మంత్రి జగదీశ్ రెడ్డి చేతిలో నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మైక్‌ను లాక్కున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై చౌటుప్పల్ తహశీల్దార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు రాజగోపాల్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఈ కేసు ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ దశలో ఉంది ఈ కేసులో చౌటుప్పల్ పోలీసులు తమపై తప్పుడు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని ఆరోపిస్తూ, కేసును కొట్టివేయాలని రాజగోపాల్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.

## అది ఫేక్ వీడియో అంటారా?... జగన్‌పై షర్మిల ఫైర్

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మంగళవారం నాడు నెల్లూరు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె తన సోదరుడు, వైసీపీ అధ్యక్షుడు జగన్ లక్ష్యంగా తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రతి విషయంలోనూ జగన్ ప్రజలను వంచించారని, అధికారం చేతిలో ఉన్నప్పుడు ప్రజల వద్దకు వెళ్లని ఆయన, ఇప్పుడు ఓటమి తర్వాత జన సమీకరణ పేరుతో బల ప్రదర్శనలకు దిగుతున్నారని ఆమె మండిపడ్డారు. మాజీ సీఎం జగన్ పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన విషాద ఘటనపై షర్మిల స్పందించారు. జగన్ కారు సైడ్ బోర్డుపై నిలబడి ప్రయాణించడం మొదటి తప్పని, ఆయన షేక్ హ్యాండ్ ఇస్తున్న సమయంలోనే ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనకు సంబంధించిన వీడియోను ఫేక్ అని ప్రచారం చేయడం అత్యంత దురదృష్టకరమని ఆమె వ్యాఖ్యానించారు. జగన్ తీరును తూర్పారబడుతూ షర్మిల, "జగన్‌కు ఏ నిబంధనలు, ఆంక్షలు

# రైతులు పంటలకు భీమా చేయించుకోవాలి.






## మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి..

మహానంది, పల్లె వెలుగు రైతు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం క్రింద పంట బీమా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలంలోని నందిపల్లె, సీతారామపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రకృతి వైపరీత్యాల వలన పంట నష్టం సంభవించినప్పుడు, ఇన్సూరెన్స్ చేసుకున్న రైతులకు బీమా పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు.వరి పంటకు ఎకరాకు రూ. 800 , మొక్కజొన్న పంటకు ఎకరాకు రూ.660, కంది పంటకు ఎకరాకు రూ.400, మినుము పంటకు ఎకరాకు రూ.190 రూపాయలు ప్రీమియం చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. వరి పంటను గ్రామము యూనిట్ గా, మొక్కజొన్న ,కంది, మినుము పంటలను మండలం యూనిట్ గా పరిగణిస్తారని రైతులకు తెలియజేయడం జరిగిందన్నారు.పంట రుణం తీసుకున్న రైతులకు సంబంధిత బ్యాంకు వారు ప్రీమియం వసూలు చేసి, బీమా కంపెనీకి నేరుగా చెల్లిస్తారని, పంట రుణం తీసుకొని రైతులు కామన్ సర్వీస్ సెంటర్లని సంప్రదించి ప్రీమియం చెల్లించాలన్నారు.వరి పంటకు ప్రీమియం చెల్లించడానికి చివరి తేదీ ఆగస్టు 15వ తేదీ గా నిర్ణయించారని, మిగతా పంటలకు జూలై 31 లోగా ప్రీమియం చెల్లించాలన్నారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఆశించినప్పుడు ఆకుల పైన రంధ్రాలు కనిపిస్తాయని, మొవ్వు లోపల పురుగు సంబంధించిన విసర్జన మల పదార్థము కూడా కనిపిస్తూ ఉంటుందన్నారు. నివారణకు మొక్కజొన్న విత్తనానికి ఇమిడా క్లోప్రిడ్ అనే మందుతో ఐదు మిల్లీలీటర్లు కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని, పంట తొలి దశలో కత్తెర పురుగు గుడ్లు నివారణకు వేప నూనెను ఎకరాకు ఒక లీటర్ చొప్పున పిచికారి చేయాలని, అదేవిధంగా ఎకరాకు 5 నుండి 6 లింగాకర్షణ బుట్టలు పంటలో అమర్చుకొని పురుగు ఉధృతి గమనిస్తూ ఉండాలన్నారు. ఎకరాకు మూడు నుండి నాలుగు కిలోల కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలను మువ్వ లో పడే విధంగా వేసుకోవాలని , పురుగును గమనించిన వెంటనే అశ్రద్ధ చేయకుండా క్లోరాంత్ర నిలిప్రోల్ అనే మందును 0.3 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.

పంట దశలలో తయోడికార్బ్ అనే మందును 1 గ్రాము ఒక లీటర్ నీటికి లేదా స్పైనిటోరం అనే మందును 0.5 మి. లీ ఒక లీటర్ నీటికి లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ అనే మందును 0.4 గ్రాములు ఒక లీటర్ నీటికి లేదా స్పైనో సాడ్ అనే మందును 0.3 మి. లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 10 కిలోల తవుడు, రెండు కిలోల బెల్లం , రెండు నుండి మూడు లీటర్ల నీరు కలిపి 24 గంటలు పులియబెట్టి సుడులలో వేసుకునే ముందు 100 గ్రాముల తయోడీకార్బ్ మందుని కలుపుకొని,విషపు ఎరగా తయారు చేసుకుని మొక్క సుడిల్లో వేయడం ద్వారా పురుగును సమర్థవంతంగా నివారించవచ్చునని తెలిపారు. కౌలుకు తీసుకున్న ప్రతి రైతు కౌలు కార్డు తీసుకోవాలని వరి పంటలో ఎకరాకు 20 కిలోల ముడి జింకు తప్పకుండా వేసుకోవాలని, భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మీకాంత్,రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియను పటిష్టం చేయడంలో రాజకీయ పార్టీల అభిప్రాయాలు, సూచనలు కీలకం.

## తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీకి సహకరించండి. జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్.

పల్లె వెలుగు నంద్యాల. జిల్లాలో ఎన్నికల ప్రక్రియను పటిష్టం చేయడంలో రాజకీయ పార్టీల అభిప్రాయాలు, సూచనలు కీలకమని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాలోని మృతులు, మార్పులు, చేర్పులను బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే సంబంధిత ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాలకు సంబంధించి సమావేశంలో చర్చించారు. అనంతరం సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో అమలు చేసిన హెూమ్ ఓటింగ్ శాతాన్ని ఇంకా పెద్ద ఎత్తున అమలు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే పోస్టల్ బ్యాలెట్ లో గెజిటెడ్ అధికారి సంతకం, జిల్లాలో గిరిజనలు, చెంచు జనాభా ఎక్కువగా ప్రాంతాల్లో వారికి ఓటింగ్ పై చైతన్యం కల్పించడం, మృతులు, డూప్లికేట్ ఓటర్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామని డిఆర్ఓ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎన్నిక విభాగ



సూపరింటెండెంట్ జయ ప్రసాద్, ఇంచార్జి ఎఓ సుభాకర్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి కొట్టం శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సయ్యద్ రియాజ్ బాషా, టిడిపి పార్టీ ప్రతినిధి కె.శివరాం రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలల దోపిడీని కట్టడి చేయడంలో విఫలమైన విద్యాశాఖధికారులు

## విద్యాశాఖ అధికారుల వైఖరిని నిరసిస్తూ పిడియస్ యు ఆధ్వర్యంలో నిరసన పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న

కడప ఇన్చార్జి పల్లె వెలుగు జూన్ 24 వైయస్సార్ జిల్లా పరిధిలోని కడప నగరం,ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, బద్వేల్, మైదుకూరు, కమలాపురం, పులివెందుల ప్రాంతాల్లో ఉన్న కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టడంలో కడప,ప్రొద్దుటూరు డిప్యూటీ డిఈఓలు రాజగోపాల్ రెడ్డి, మీనాక్షిల విఫలమయ్యారని వారి తీరును నిరసిస్తూ మంగళవారం పిడిఎస్ యు ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి డీఈఓ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు ఈ సందర్భంగా పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ.. సిబిఎస్ఈ,ప్రైమరీ తదితర పాఠశాలలు గుర్తింపు లేకుండా కొనసాగుతున్నాయని, పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు,యూనిఫామ్,అడ్మిషన్ టెస్ట్ లు విద్యార్థులకు పెడుతూ మోసం చేస్తూ విద్యార్థులు కనీస సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తూ లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ డిఈఓ లో రాజగోపాల్ రెడ్డి మీనాక్షిలు విధులు నిర్వహిస్తున్నారా లేదో అర్థం కావడం లేదు అన్నారు.కేవలం రెన్యువల్ పాఠశాలల్లో, ఇటీవల జరిగిన ఎయిడెడ్ పోస్టుల వ్యవహారంలో లక్షలాది రూపాయలు తీసుకుంటున్నారే తప్ప ఏనాడు కూడా అధికారికంగా ఆకస్మికతనిఖీలు కార్పొరేట్




ప్రైవేట్ పాఠశాలలు ఇంతవరకు చేయలేదన్నారు.ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో శంషుద్దీన్ వినతి పత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా కార్యదర్శి జి. శ్రీనాథ్ యాదవ్, జిల్లా నాయకులు మహేష్,శ్రీను,శివ,యశ్వంత్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే ప్రపంచ శాంతికై వామపక్షాలు నిరసన.

## పాలస్తీనా, ఇరాన్ లలో మారన హెూమం ఆపాలి. అమెరికా సామ్రాజ్యవాదాన్ని నిరసిస్తూ వామపక్షాల నిరసన. జిల్లా వామపక్ష పార్టీల వెల్లడి.

కడప ఇన్చార్జి పల్లె వెలుగు జూన్ 24 కడప స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో, కడప జిల్లా వామపక్ష పార్టీల ఐక్య కార్యచరణ కమిటీ సమావేశం కామ్రేడ్ బాదుల్లా అధ్యక్షతన జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ వామపక్ష పార్టీల సమావేశం నిర్ణయాలు తెలియజేశారు. ప్రపంచ టెర్రరిస్టు దేశంగా ఐక్యరాజ్యసమితిచ్చే పిలవబడుతున్న ఇజ్రాయిల్, అమెరికా మద్దతుతో, పాలస్తీనా, ఇరాన్ పైన ఏకపక్ష యుద్ధం చేయటాన్ని వామపక్ష పార్టీల సమావేశం తీవ్రంగా ఖండించిందని తెలిపారు. అమెరికా సామ్రాజ్యవాద వైఖరితో ఇజ్రాయులకు మద్దతుగా ఇరాన్ పై ప్రత్యక్ష యుద్ధానికి దిగడం అంతర్జాతీయ న్యాయ చట్టాలకు పూర్తిగా విరుద్ధమైన వైఖరిని వారు విమర్శించారు. పాలస్తీనా, ఇరాన్లలో మారణ హెూమం చేస్తున్న ఇజ్రాయిల్ను అమెరికా బలపరచడం అప్రజాస్వామిక చర్య అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదాన్ని నిరసిస్తూ, ఇజ్రాయిల్ మారన హెూమాన్ని ఆపాలని, దేశవ్యాప్తంగా జూన్ 25వ తేదీ అన్ని రాష్ట్రాలలో, అన్ని జిల్లా కేంద్రాలలో, ప్రపంచ శాంతి వర్ధిల్లాలని, అంతర్జాతీయ న్యాయ చట్టాలు కాపాడాలని, సామ్రాజ్యవాదం నశించాలని, తెలియజేస్తు దేశ ప్రజల నిరసనలు జరుగుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.రామ్మోహన్, వి.అన్వేష్, జిల్లా కమిటీ సభ్యులు కే.శ్రీనివాసు రెడ్డి, బి.దస్తగిరి రెడ్డి, ఆర్.ఎస్.పి జిల్లా కార్యదర్శి కే.సుబ్బరాయుడు, జిల్లా నాయకులు డి.గోపి, నరసింహారావు, సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డబ్ల్యూ రాము, ఆర్.ఎం.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రమణయ్య, సిపిఐ (ఎంఎల్) లేబరేషన్ జిల్లా కార్యదర్శి బి.ఓబయ్య మరియు సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్ ) లిబరేషన్, ఆర్.ఎస్.పి, ఫార్వర్డ్ బ్లాక్, ఆర్.ఎం.పి.ఐ. వామపక్ష పార్టీల కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




### కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ పీఠం తమ వారికే కేటాయించుకునేందుకు ఎంపీ ముమ్మర ప్రయత్నాలు

## చైర్మన్ పదవిని సుజాతకు ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు ని కలిసిన ఎంపీ



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని తాను ప్రతిపాధించిన వారికే ఇప్పించుకోవడానికి ఎంపీ బస్తిపాటి నాగరాజు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు...కర్నూలు నగరంలోని 40 వ మున్సిపల్ వార్డు టిడిపి ఇంచార్జి కురువ చంద్రశేఖర్ సతీమణి సుజాత పేరును ఆయన ప్రభుత్వానికి సిఫార్సు చేసిన విషయం తెలిసిందే...అయితే చైర్మన్ పదవి రేసులో పలువురు పోటీ పడుతున్న తరుణంలో మార్కెట్ చైర్మన్ పదవిని ఎలాగైనా సుజాతకు వచ్చేలా ఎంపీ నాగరాజు ప్రయత్నులు సాగిస్తున్నారు... ఈ క్రమంలోనే సుజాత భర్త చంద్రశేఖర్ తో కలిసి ఎంపీ విజయవాడలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుని కలిశారు... ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ పదవిని సుజాతకు కేటాయించాలని మంత్రిని ఎంపీ నాగరాజు కోరారు...

# జిల్లాలో విస్తృతంగా విజిబుల్ పోలిసింగ్.

## రోడ్డు ప్రమాదాల నివారణకు,సైబర్ క్రైమ్,మోసపూరిత ఏపీకే ఫైల్ గురించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు. జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా ఐపిఎస్ .



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లాలో విస్తృతంగా విజిబుల్ పోలిసింగ్నిర్వహించడంతో పాటు రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్,మోసపూరిత ఏపీకే ఫైల్ గురించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు పోలీసు అధికారులు, సిబ్బంది నిర్వహించారు. రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పోలీసు అధికారులు సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా నంద్యాల జిల్లాలో రోడ్డు భద్రత పై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులకు, యువతకు, ఆటో,లారీ డ్రైవర్లకు, ద్విచక్ర వాహన దారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ హెల్మెట్లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్ గా నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. యువత ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. జాగ్రత్తే జీవితాన్ని కాపాడుతుంది.” తల్లితండ్రుల పై చాలా గురుతర బాధ్యతలు ఉన్నాయని, వారి పిల్లలకు రోడ్డు భద్రతపై, తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు రోడ్ క్రాస్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.మైనర్ లకు వాహనం ఇవ్వకూడదని తల్లి దండ్రులకు సూచించారు. పౌరుల రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకొని, నంద్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియమాలను బలోపేతం చేయడంలో భాగంగా వివిధ ప్రధాన రహదారులపై స్పీడ్ బ్రేకర్స్ మరియు జీబ్రా క్రాసింగ్ లైన్స్ ఏర్పాటు చేయబడ్డాయి.ప్రత్యేకంగా ప్రధాన కూడళ్లలో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలలో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే, పాదచారుల సురక్షిత రాకపోకల కోసం జీబ్రా లైన్స్ స్పష్టంగా గీసి, మరింత దృష్టిని ఆకర్షించేలా రూపొందించారు.

**సైబర్ క్రైమ్.** ఈ మధ్యకాలంలో వాట్సప్ యాప్ లలో సైబర్ నేరగాళ్ళు మోసపూరితమైన “పీఎం కిసాన్ యోజన ,”ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ఏపీకె”, “ఎస్బిఐ ఈ కేవైసీ. ఏ పీకే”, మరియు “యు నో ఎస్ బి ఐ. ఏపీకె” వంటి ఫైల్స్ ని పంపుతున్నారు. వీటిని క్లిక్ చేయడం వలన ఫోన్ లో వున్న వ్యక్తిగత సమాచారం కానీ డబ్బులు కానీ దొంగలించబడే అవకాశం వుంధి.ఇలాంటి ఏపీకే పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలి. “హ్యాకర్లు ఒకే క్లిక్తో మొత్తం బ్యాంక్ బ్యాలెన్స్లను తుడిచిపెట్టవచ్చు లేదా సున్నితమైన డేటాను దుర్వినియోగం చేసి బాధితులను బ్లాక్ మెయిల్ చేయవచ్చు. కొన్ని అప్లికేషన్లు ఎస్ ఎం ఎస్ ద్వారా పంపి ఓటిపి లను కూడా అడుగవచ్చు” అని ఎస్పీ హెచ్చరించారు. ఏదైనా సైబర్ క్రైమ్ నేరాలు జరిగినప్పుడు కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సైబర్ క్రైం పోర్టర్ ఎన్ సి ఆర్ పి లో గాని, %షషష.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీఙ.అఅ% వెబ్ సైట్ లో గాని,1930 కు కాల్ చేసి గాని ఫిర్యాదు చేసి గాని లేదా మీకు దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు వెళ్లి గానీ మీరు ఫిర్యాదు చేసిన మీ వివరాలు గొప్పంగా ఉంచడం జరుగుతుంది.



## సమయపాలన పాటించండి డీలర్ల సమీక్ష సమావేశం నిర్వహించిన ఇంచార్జ్ తాసిల్దార్



గూడూరు పల్లెవెలుగు జూన్ 24 ప్రభుత్వ చౌక ధరల దుకాణాల ద్వారా అర్హులైన పేదలకు అందించే రేషన్ బియ్యం పంపిణీలో డీలర్లు సమయపాలన పాటించాలన్నారు గూడూరు తాసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తాసిల్దార్ సీఎస్ డిటి తో కలసి మంగళవారం డీలర్ల సమీక్ష సమావేశం నిర్వహించారు తాసిల్దార్ మాట్లాడుతూ 65 సంవత్సరములు పైబడిన వారికి ఈనెల 26 నుంచి 30వ తేదీ లోపు బియ్యం సరఫరా వారి ఇంటి వద్దకు వెళ్లి ఇవ్వవలసిందిగా డీలర్లకు ఆదేశించారు అలాగే ప్రతి నెలఒకటో తేదీ నుండి 15 తారీకు వరకు సక్రమంగా రేషన్ పంపిణీ చేయవల సిందిగా తెలిపారు ఈ కార్యక్రమంలో సిఎస్ డిటి నవీన్ రెవెన్యూ అధికారులు డీలర్లు పాల్గొన్నారు

# నోయిడాలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ 400వ షోరూం ఘనంగా ప్రారంభం

## హాజరైన మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహమ్మద్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నోయిడా పట్టణంలో సెక్టార్ 18లో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ 400వ షోరూంను ప్రారంభించారు. కార్యక్రమానికి మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి.అహమ్మద్ హాజరై వారి చేతులమీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 400 దాటిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ల సంఖ్య, రూ.78,000 కోట్ల టర్నోవర్ ను పెంచడమే లక్ష్యంగా కొనసాగుతున్నట్లు చెప్పారు.భారతదేశంలోని నోయిడాలో కొత్త షోరూముని ప్రారంభించడం ఒక మైలురాయిగా నిలిచిపోయిందని అన్నారు.భారతదేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా 15దేశాల్లో తమ ఉనికిని విస్తరించడానికి దూకుడుగా వృద్ధి ప్రణాళికను మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ రూపొందించినట్లు పేర్కొన్నారు.2025,జూన్,23న ప్రపంచం లోనే అతిపెద్ద రిటైల్ ఆభరణాల వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్,తమ 400వ షోరూం ప్రారంభోత్సవంతో,అంతర్జాతీయ స్థాయిలో ఒక గొప్ప మైలురాయిని చేరుకుందన్నారు.నోయిడాలోని సెక్టార్ 18లో కొత్త షోరూమ్ ప్రారంభంతో,తమ విస్తరణ కార్యక్రమాల్లో ఒక మైలురాయిగా గుర్తించబడింది.ఇది ప్రపంచవ్యాప్తంగా మలబార్ బ్రాండ్ యొక్క వేగవంతమైన విస్తరణను బలోపేతం చేస్తుందన్నారు. మలబార్ యొక్క 400వ షోరూం ప్రారంభోత్సవం అనేది భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా మలబార్ ఉనికిని మరింతగా పెంచే లక్ష్యంతో కూడిన విస్తృతమైన, ప్రతిష్టాత్మక వృద్ధి వ్యూహంలో భాగం అన్నారు.ప్రస్తుతం రూ.63,000 కోట్ల టర్నోవర్,13 దేశాలలో ఉనికి కలిగిన మలబార్,తమ బ్రాండ్ ఆదాయాన్ని రూ. 78,000 కోట్లకు పెంచాలని,ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 15 దేశాలు,భారత దేశంలోని 22రాష్ట్రాలు,3 కేంద్రపాలిత ప్రాంతాల్లో తమ ఉనికిని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియా ఆపరేషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఓ.ఆషర్, గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.పి.వీరన్ కుట్టి, గ్రూప్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సలీష్ మాథ్యూ,రిటైల్ ఆపరేషన్స్ హెడ్ పి.కె.సిరాజ్ (రెస్ట్ ఆఫ్ ఇండియా)బీ రీజినల్ హెడ్ ఎన్.కె.జిషాద్,మేనేజ్మెంట్బృందంలోనిఇతరసభ్యులుపాల్గొన్నారు



## ఘనంగా టీడీపీ నేత పెళ్లి రోజు వేడుకలు





**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో టీడీపీ నేత గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకను టిడిపి కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహేష్ రెడ్డి దంపతులు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు.అనంతరం టీడీపీ నేత మహేశ్వర్ రెడ్డి కి , నాయకులు, కార్యకర్తలు కేక్ తినిపించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగేశ్వరరావు, టిడిపి కార్యకర్తలు బషీర్ అహ్మద్,హామద్ హుస్సేన్, ప్రభాకర్, శేఖర్, మునాఫ్, హుస్సేన్ భాష, జమాల్, హుస్సేని, వలి, ఇర్ఫాన్, ఓబులేసు,హారి, చంద్ర పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్న ఉచిత స్పర్శ దర్శనం సౌకర్యం పున: ప్రారంభం

**పల్లె వెలుగు శ్రీశైలం...** శ్రీశైలం క్షేత్రంలో ప్రతి భక్తుడి కోరికకు అనుగుణంగా ఉచిత స్పర్శ దర్శనాన్ని జులై 1 నుండి పున: ప్రారంభించనట్లు ఆలయ ఈ.వో శ్రీనివాసరావు పేర్కొన్నారు.గతంలో వలనే వారంలో 4 రోజులపాటు మంగళవారం, బుధ, గురు, శుక్రవారాలలో ఉచిత స్పర్శ దర్శనం కల్పించబడుతున్నది. రెండు గంటలపాటు మధ్యాహ్నము గం.1.45 నుండి 3.45 వరకు ఉచిత స్పర్శ దర్శనం కొనసాగుతుంది. అలాగే స్పర్శ దర్శనానికి వచ్చు భక్తులు సంప్రదాయ వస్త్రధారణ తప్పనిసరి. ఈ సందర్భంగా ఈ.వో మాట్లాడుతూ సామాన్య భక్తులకు ప్రాధాన్యతను ఇస్తూ శ్రీ మల్లికార్జున స్వామి వారిని స్వయంగా స్పర్శించడం ద్వారా ఆధ్యాత్మిక అనుభూతిని పొందాలని ప్రతి భక్తుడి కోరికకు అనుగుణంగా ఈ ఉచిత స్పర్శ దర్శనం సౌకర్యం పున: ప్రారంభించడం జరిగుతున్నదని అన్నారు. సామాన్య భక్తులకు ఎటువంటి రుసుమును చెల్లించకుండా ఉచితంగా శ్రీ స్వామివారి స్పర్శ దర్శనం చేసుకునేందుకు ఈ అవకాశం కల్పించబడుతుందని అన్నారు. ఉచిత స్పర్శ దర్శనంలో కూడా జవాబుదారితనము, పారదర్శకత కోసము కొత్తగా టోకెన్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరుగుతుందని తెలిపారు. ఉచిత స్పర్శ దర్శనం కోసం ఏ రోజుకు ఆరోజు కౌంటర్ల ద్వారా టోకెన్లు జారీ చేయబడతాయని తెలిపారు. ఈ కంప్యూటర్లలో భక్తుని పేరు, ఆధార్ నెంబరు మరియు ఫోన్ నెంబర్లను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ టోకెన్లు లను ఉచిత దర్శనం ప్రవేశద్వారం వద్ద గల స్కానింగ్ ద్వారా తనిఖీ చేసి భక్తులను ఉచిత స్పర్శ దర్శనానికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. అవకాశాన్ని బట్టి రోజుకు 1000 నుండి 1200 టోకెన్లు జారీ చేయబడతాయని, టోకెన్లు పొందిన భక్తులు మాత్రమే ఉచిత దర్శనానికి అనుమతించడం జరుగుతుందన్నాంటు. కావున ఉచిత స్పర్శ దర్శనాన్ని వెళ్లే భక్తులు తప్పనిసరిగా ఉచిత టోకెన్లు పొందవలసి ఉంటుందని వివరించారు. ఉచిత దర్శనం సమయంలో రూ. 300/-, రూ.150 /-లు గల అలంకార దర్శన కౌంటర్లు నుండి క్యూలైన్లను నిలుపుదల చేయబడతాయని అన్నారు. గతంలో ఉన్నట్లుగానే ఎప్పుడైనా ఊహించని విధంగా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసిన సందర్భంలో కూడా ఈ స్పర్శ దర్శనం నిలుపుదల చేయబడుతుంది. అని ఆలయ ఈ.వో శ్రీనివాసరావు తెలిపారు.



## పచ్చదనానికి ప్రణాళికలు రూపొందించండి

### నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలో పచ్చదనం పెంపునకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే దాదాపు 4 వేల మొక్కలు నాటడం జరిగిందని, అవకాశం ఉన్న ప్రతి ప్రాంతంలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. డివైడర్లు, రహదారుల ఇరువైపులా, పార్కుల్లో, ఖాళీ స్థలాలను గుర్తించాలన్నారు. ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, డిఈఈలు, ఏఈలు, పాల్గొన్నారు.

## ట్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థులు

**శిరివెళ్ళ :-** పల్లె వెలుగు.ఆదర్శ పాఠశాలలో చదివిన నలుగురు విద్యార్థులు ట్రిబుల్ ఐటి లో సీట్లు సాధించారని ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ ఇష్రాత్ బేగం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఇద్దరు అమ్మాయిలు , ఇద్దరు అబ్బాయిలు ట్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించారన్నారు. గుమ్మ కావ్య అనే విద్యార్థిని కు నూజివీడు లో , సిరి చందన అనే విద్యార్థినికి ఒంగోలు లో , హర్ష వర్ధన్ రెడ్డి మరియు తేజనాథ్ అనే విద్యార్థులకు ఆర్కే వ్యాలీ లలో , సీట్లు వచ్చినట్లు ఆమె తెలిపారు. సీట్లు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు , పాఠశాల సిబ్బంది , తదితురులు అభినందించారు.




# బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం



**పల్లె వెలుగు శ్రీశైలం..** శ్రీశైల మహా క్షేత్రంలో లోకకల్యాణం కోసం దేవస్థానం మంగళవారం సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలు వీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం, బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.



## ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా డి.ఈ ఓ .గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలి. విద్యా హక్కు చట్టాన్ని కాలరాస్తున్న పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలి. %ూాూ% ఆంధ్ర విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి లక్కు కార్తీక్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా జిల్లావ్యాప్తంగా ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ షాపింగ్ మాల్ తలపించే విధంగా పాఠశాల ఆవరణంలోనే పుస్తకాలు యూనిఫామ్ లు బెల్టు షూ అమ్ముతూ పాఠశాలను వ్యాపార కేంద్రాలుగా మార్చి దందా కొనసాగిస్తున్నటువంటి ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల పక్షాన విద్యార్థుల తల్లిదండ్రుల పక్షాన ఆంధ్ర విద్యార్థి సంఘం మంగళవారం నాడు డి. ఈ .ఓ. గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు అజయ్ సోషల్ మీడియా కన్వినర్ లతీఫ్ మరియు లోకేష్ ఆంధ్ర విద్యార్థి సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంటూరు కేంద్రంగా నయా దందా

### పెళ్లి కానీ డబ్బున్న పురుషులే వారి టార్గెట్

### నిత్య పెళ్లికూతురు కేసును చేదించిన దువ్వూరు పోలీసులు

### పోలీసుల స్పందన తీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న బాధితులు

### పలువురు అరెస్ట్

### - దువ్వూరు ఎస్సై వినోద్ కుమార్

**దువ్వూరు మండలం పల్లె వెలుగు జూన్ 24** నిత్య పెళ్లికూతురు కేసును దువ్వూరు పోలీసులు చేదించారు. వివరాల్లోకి వెళితే కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం దువ్వూరు మండల పరిధిలోని మురళి నగర్ గ్రామానికి చెందిన గురివి రెడ్డి కుమారుడు చంద్రఓబుల్ రెడ్డికి పెళ్లి సంబంధం నిమిత్తం చాగలమర్రి మండలం చిన్న వంగలి గ్రామానికి చెందిన మ్యారేజ్ ఆర్గనైజర్ కేశవరెడ్డి, గుంటూరు జిల్లా బాపట్ల కు చెందిన షబీనా, విజయవాడకు చెందిన లక్ష్మి, శాలిని, నందిగామ కు చెందిన జానీ భాషలు కలిసి జ్యోతి రెడ్డి అనే నవవధువుతో వివాహం నిశ్చయం చేసి వరుడు తరపున 2 లక్షల రూపాయల ప్యాకేజీగా నిర్ణయించి గుంటూరులోని పెద్దకాకాని గుడిలో వివాహం నిర్వహించారు. వివాహమైన వారం తర్వాత నవవధువు జ్యోతి రెడ్డి వరుడు ఇంటి నుండి కొంతబంగారు ఆభరణాలు తీసుకొని అర్ధరాత్రి సమయంలో లారీ ఎక్కి పారిపోయిందని వరుడు చంద్రబాబు రెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు దువ్వూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసును దువ్వూరు ఎస్సై వినోద్ కుమార్ ఆధ్వర్యంలో విచారించి కేసులు ఛేదించడం జరిగింది. ఎస్సై వినోద్ కుమార్ మాట్లాడుతూ మంగళవారం మోసపూరితంగా మోసం చేసిన నలుగురు వ్యక్తులను జానీ భాష, లక్ష్మీదేవి, కేశవరెడ్డి, శాలినీలను అరెస్టు చేసి కోర్టు హాజరపరిచినట్లు తెలిపారు. కాగా నవ వధువు జ్యోతి రెడ్డి మరియు మరికొంతమంది మ్యారేజ్ ఆర్గనైజర్లు ఇంకా అరెస్టు కావలసి ఉందని తెలిపారు.



## ఇంటర్ విద్యాశాఖపై అవినీతి ఆరోపణలు

ఇంటర్మీడియట్ విద్యాశాఖపై అవినీతి ఆరోపణలు గుప్పుమన్నాయి. పలు పోస్టులకు పదోన్నతుల విషయంలో ముడుపులు డిమాండ్ చేశారనే అంశం ఏసీబీ విచారణకు దారితీసింది. తాజాగా కమిషనరేట్లోని ఓ సూపరింటెండెంట్ను ఏసీబీ అధికారులు విచారించారు. ఇంటర్ విద్యాశాఖలో ఇటీవల పలువురికి పదోన్నతులు ఇచ్చారు. దీనికోసం ఓ సూపరింటెండెంట్ స్థాయి అధికారి నగదు వసూలు చేశారనే ఆరోపణలు వచ్చాయి. బోధనేతర ఉద్యోగిగా పనిచేస్తున్న ఓ దివ్యాంగ ఉద్యోగి లైబ్రేరియన్ నుంచి సదరు సూపరింటిండెంట్ రూ.లక్ష డిమాండ్ చేశారని తెలిసింది. దీనిలో భాగంగా తొలుత రూ.15 వేలు గూగుల్ పే ద్వారా తన ఖాతాలో వేయించుకున్నారన్న ఆరోపణలు వచ్చాయి. అయినా పదోన్నతి రాకపోవడంతో ఆ ఉద్యోగి ఏసీబీకి ఫిర్యాదు చేశారు.

# విశ్వ పాత్రికేయులు దేవర్షి నారదుల జయంతి సందర్భంగా పాత్రికేయుల ఆత్మీయ సమావేశం






**నంద్యాల, జూన్ 24:** నంద్యాల జిల్లాలోని సాహితీ సుధా ఫౌండేషన్ మరియు విశ్వహిందూ పరిషత్ కార్యాలయం సంయుక్తంగా విశ్వ పాత్రికేయులు దేవర్షి నారదుల జయంతిని పురస్కరించుకుని పాత్రికేయుల ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించాయి. సమాచార రంగంలో విశేష కృషి చేస్తూ, సమాజ చైతన్యానికి, అభివృద్ధికి పాటుపడుతున్న పాత్రికేయులను ఈ సందర్భంగా సన్మానించారు. నంద్యాల జిల్లా సంఘ్ చాలక్ శ్రీ చిలుకూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి శ్రీ రామకృష్ణా డిగ్రీ మరియు పీజీ కళాశాలల అధినేత శ్రీ రామకృష్ణారెడ్డి, శాంతినికేతన్ పాఠశాలల అధినేత శ్రీ సుధాకర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కర్నూల్ విభాగ్ సహ సంపర్క్ ప్రముఖ్ శ్రీ పరుశురాముని రామకృష్ణ ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ విభాగ్ సహ కార్యవాహ శ్రీ రామాంజనేయులు, శ్రీ సరస్వతి శిశుమందిర్ అనంతపురం సంభాగ్ ప్రముఖ్ శ్రీ హిమనాథ్, విభాగ్ ప్రౌఢ ప్రముఖ్ శ్రీ రాంప్రసాద్, సక్షం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నేట్ల మహేశ్వర రెడ్డి, జిల్లా ప్రచార ప్రముఖ్ శ్రీ రవి ,జిల్లా సహ ప్రచార ప్రముఖ్ శ్రీ శ్రీనివాసులు, నగర ప్రచార ప్రముఖ్ శ్రీ చింతలపల్లె వాసు, పాలూరి సుబ్బారావు, నరేంద్రతో పాటు ప్రముఖ పాత్రికేయ మిత్రులు మరియు పట్టణ ప్రముఖులు (మొత్తం 41 మంది) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మహర్షి నారదుల వారు 'కలహ భోజనుడు' అనే నిందను మోస్తూ కూడా ముల్లోకాలు పర్యటించి విశ్వ కళ్యాణం కోసం కృషి చేశారని తెలిపారు. అదేవిధంగా, పాత్రికేయులు కూడా సమాజంలో ఎన్నో ఒత్తిడుల మధ్య పనిచేస్తూ సమాజ హితం కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు. నేటి సామాజిక పరిస్థితులలో విలువలతో కూడిన సామాజిక నిర్మాణం కోసం, చీకటి మాటున జరుగుతున్న అసాంఘిక, దేశ విద్రోహ కార్యకలాపాలను వెలుగులోనికి తెచ్చి సమాజాన్ని చైతన్యపరచడమే పాత్రికేయుల ప్రధాన బాధ్యత అని ఉద్ఘాటించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా 'పంచ పరివర్తన్' పేరుతో విలువల ఆధారిత, సానుకూల సమాజ నిర్మాణం కోసం పునరంకితం అవుతున్నదని వక్తలు తెలియజేశారు.





# దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ గా వెంకట్ రెడ్డి

**జూన్ 24. పల్లె వెలుగు దినపత్రిక దమ్మాయిగూడ :** దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ గా వెంకట్ రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీ ని అభివృద్ధి చేసేందుకు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, సిబ్బంది సహకరించాలని కోరారు.



## ఏఐటీయూసీ జిల్లా నాల్గవ మహాసభలను జయప్రదం చేయండి



**జూలై 27న సంగారెడ్డి పట్టణంలో కరపత్రం ఆవిష్కరించిన ఏఐటియుసి నాయకులులిఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక సమస్యల పైన నిరంతర పోరాటం చేస్తాం కనీస వేతనాలు అమలు అయ్యేవరకు పోరాటం నిర్వహిస్తాం**

**ఏఐటీయూసీ సంగారెడ్డి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్**

**నారాయణఖేడ్ జూన్/23/ పల్లె వెలుగు** సంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా కార్మిక సమస్యల పైన నిరంతరం రాష్ట్ర వ్యాప్తంగా దేశ వ్యాప్తంగా కూడా ఆందోళన చేపడతారని అన్నారు కార్మికుల సమస్యల పైన నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు కార్మికుల వ్యతిరేకంగా చట్టాలకు ఎప్పటికప్పుడు ఖండిస్తూ కార్మికుల పక్షాన నిలబడుతున్న సంఘం జిల్లా మహాసభలు సంగారెడ్డి పట్టణంలోని టీఎన్జీవో భవన్లో నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా ఈ మహాసభలో అంగన్వాడి ఆశ మధ్యాహ్న భోజనం ఎఫ్ సి అమాలి కార్మికుల గ్రామపంచాయతీ మున్సిపల్ గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేసే కార్మికుల సమస్యల పైన ఏఎన్ఎం సమస్యల పైన ఈ మహాసభలో చర్చించడం జరుగుతుందన్నారు ఈ సభకు ముఖ్యఅతిథిగా యూసుఫ్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు పాల్గొంటారని అన్నారు ఈ జిల్లాలో ఉన్న కార్మికుల సమస్యల పైన ఈ మహాసభ చర్చించడం జరుగుతుంది ఈ మహాసభ లో తీసుకున్న నిర్ణయాలను అమలయ్యే వరకు ఎఐటియుసి ఆధ్వర్యంలో పోరాట నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బి లక్ష్మి జిల్లా నాయకులు చిరంజీవి భవనిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షులు పిల్లి శ్రీకాంత్ లో ఉపాధ్యక్షులు కుమ్మరి రాజు మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు

# దళితుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న జగన్

## సింగయ్య మృతికి జగనే కారణం టిడిపి నేత కదిరికోట ఆదెన్న



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 24** వైసీపీ అధినేత వై.యస్. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా దళితుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, దళితుల ఆత్మ ఘోషలతో మరోసారి జగన్ పతనం ఖాయమని టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న పేర్కొన్నారు. ఆయన మంగళవారం పాత్రికేయులతో మాట్లాడుతూ... 2019లో అధికారం చేపట్టిన తర్వాత తొలి ఏడాది లో కరోనా సమయంలో దళితుడైన డాక్టర్ సుధాకర్ ను మానసికంగా వేధించి అతని మరణానికి జగనే కారణమవడంతో డాక్టర్ సుధాకర్ ఆత్మ ఘోషించిన ఫలితంగానే 2024 లో అధికారం కోల్పోయారని తెలిపారు.2025 లో వైసిపి ప్రతిపక్షపాత్ర తొలి ఏడాదిలో పల్నాడు జిల్లా, రెంటపాళ్ళ పర్యటనలో. మాజీ సీఎం జగన్ కారు కిందపడి మృతి చెందిన దళితుడైన సింగయ్య ఆత్మఘోషతో 2029 ఎన్నికల్లో ఒక్క సీటు రాకుండా భూస్థాపితం కావడం ఖాయమన్నారు. దళితుల ఆత్మల ఘోషలే జగన్ పతనానికి నాంది పలుకుతున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తన కారు టైర్ కింద సొంత పార్టీ కార్యకర్త పడి నలిగిపోతుంటే. కారు ఆపకుండా ముళ్ళ పొదల్లోకి ఈడ్చి పడేయించిన జగన్ కు మానవత్వం లోపించింద న్నారు. చంద్రన్న నేతృత్వంలోని కూటమి ఏడాది పాలన సుపరిపాలనగా ప్రశాంత వాతావరణం అన్ని వర్గాల ప్రజలలో ఏర్పడిందన్నారు. నేడు చంద్రన్న పాలన చల్లని పాలనగా కొనసాగుతుందన్నారు. సింగయ్య మృతి పై పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులందరిపై చర్యలు తీసుకోవాలని కదిరికోట ఆదెన్న డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు, మాజీ విద్యా కమిటీ చైర్మన్ రోజా ఆర్ట్స్ ఉసేని తదితరులు పాల్గొన్నారు.

## కొండంత అండగా నిలిచిన నల్లమల ముద్దుబిడ్డ వంశీకృష్ణ



**నాగర్ కర్నూల్ జూన్ 23 (పల్లె వెలుగు దినపత్రిక):** చారకొండ మండలం లోని సిర్సనగండ్ల గ్రామ పరదిలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం భూముల్లో అక్రమంగా ఉన్నటువంటి ఆ గ్రామ ప్రజల్ని ,కోర్టు ఉత్తర్వుల ద్వారా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పోలీసుల సహకారంతో వారిని కాళీ చేయించిన సందర్భంగా, సర్వం కోల్పోయిన 27 కుటుంబల వారికి కొండంత అండగా నిలిచిన నల్లమల్ల ముద్దుబిడ్డ డాక్టర్ వంశీకృష్ణ గారికి ధ్యవాదములు తెలిపి,ఆశీర్వాదాలు అందజేస్తున్న బాధిత కుటుంబాలు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకట్ గౌడ్ గారు ,మండల పార్టీ అధ్యక్షులు బలరాం గౌడ్ గారు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్ గారు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి గారు, గ్రామ అధ్యక్షులు సురేందర్ రెడ్డి గారు, మండల నాయకులు ,%జీజదీ% వెంకటయ్య గారు,%చీూఖ×% అధ్యక్షులు గోరేటి శివ గారు, కడారి వెంకటయ్య గారు,బత్తిని సిద్ధార్థ రెడ్డి గారు, మాజీ సర్పంచ్ ప్రశాంత్ గారు, రూప్ సింగ్ గారు, మరియు బాధిత కుటుంబాలు.

# తెలుగుదేశం పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది.





## రాజీనామా చేసిన మండల టిడిపి అధ్యక్షుడు దేశాయ్ గురు రాజ్

**నందవరం పల్లె వెలుగు జూన్ 24** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలం నాయకుడు గురురాజ దేశాయ్, మరియు మాజీ సర్పంచ్, ఎల్ ఎల్ సి కాలువ చైర్మన్ రామన్న గౌడ్, యూత్ నాయకుడు సాదిక్ సుమారు 250 మంది ముఖ్య నాయకులు, అనుచరులు తెలుగుదేశంపార్టీకి క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేస్తున్నట్లు గురురాజ దేశాయ్ మీడియా సమావేశంలో ప్రకటించారు. ఈ రాజీనామాలు ఎమ్మిగనూరు టీడీపీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. గురురాజ దేశాయ్ పార్టీకి చేసిన సేవలు, నందవరం మండలంలో ఆయనకు ఉన్న పట్టు అందరికీ తెలిసిందే. అలాంటి కీలక నాయకుడు పార్టీని వీడటం టీడీపీకి తీరని నష్టమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ రాజీనామాల వెనుక అంతర్గత విభేదాలు లేదా నియోజకవర్గంలో పార్టీ నాయకత్వంపై అసంతృప్తి వంటి కారణాలు ఉన్నాయా అనే దానిపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ పరిణామం ఎమ్మిగనూరు టీడీపీలో బలహీనతను స్పష్టంగా చాటిచెబుతోంది. కీలక సమయంలో ఇంతమంది నాయకులు పార్టీని వీడటం రానున్న ఎన్నికల్లో టీడీపీ అవకాశాలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గురురాజ దేశాయ్ తన తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని రిజిస్టర్ పోస్ట్ ద్వారా జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డికి పంపిస్తున్నట్లు మీడియాకు తెలియజేశారు. ఈ రాజీనామాలపై తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఎలా స్పందిస్తుందో, నష్ట నివారణ చర్యలు చేపడుతుందో చూడాలి.

## ఏపీ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలపై ఆంక్షల తొలగింపు

రాష్ట్రంలోని వార్డు సచివాలయ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. బదిలీలకు సంబంధించి వెసులుబాటు కల్పించే నిర్ణయం తీసుకుంది. బదిలీలకు సంబంధించి ప్రస్తుతం అమలు చేస్తున్న నిబంధనలను సడలిస్తూ ఈ రోజు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం.. వార్డు సచివాలయ ఉద్యోగులు ఇకపై తమ సొంత మండలానికి బదిలీపై వెళ్లవచ్చు. దీంతోపాటు, ప్రస్తుతం పనిచేస్తున్న పట్టణంలోని ఇతర వార్డులకు లేదా ఉమ్మడి జిల్లా పరిధిలోని ఇతర మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు బదిలీ అయ్యేందుకు కూడా అవకాశం కల్పించింది. ఇదివరకున్న నిబంధన ప్రకారం సొంత మండలానికి బదిలీపై వెళ్ళే అవకాశం లేదు. ఈ మార్పు వల్ల చాలా మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నారు. అయితే, వార్డు సచివాలయ ఉద్యోగులకు బదిలీ విషయంలో వెసులుబాటు కల్పించడంపై గ్రామ సచివాలయ ఉద్యోగుల నుంచి భిన్నమైన స్పందన వ్యక్తమవుతోంది. తమకు కూడా ఇదే తరహాలో బదిలీ నిబంధనలను సడలించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఒకే శాఖకు చెందిన ఉద్యోగులవిషయంలోరెండువేర్వేరునిబంధనలుఅమలుచేయడ టసరైన పద్ధతి కాదని వారు అభిప్రాయ పడుతున్నారు.



ఈ నేపథ్యంలో, తమకు కూడా సొంత మండలాల్లో పనిచేసే అవకాశం కల్పించాలని కోరుతూ అన్ని జిల్లా, మండల కేంద్రాల్లోని సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఒక ప్రకటనలో తెలిపింది.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు పూర్తి, తీర్పు రిజర్వ్

తనపై 2021లో నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ ముగిసింది. చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ కేసు నమోదైంది. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం ధర్మాసనం తన తీర్పును రిజర్వ్ చేసింది. 2021లో జరిగిన ఒక బహిరంగ సభలో అప్పటి మంత్రి జగదీశ్ రెడ్డి చేతిలో నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మైక్‌ను లాక్కున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై చౌటుప్పల్ తహశీల్దార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు రాజగోపాల్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఈ కేసు ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ దశలో ఉంది. ఈ కేసులో చౌటుప్పల్ పోలీసులు తమపై తప్పుడు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారని ఆరోపిస్తూ, కేసును కొట్టివేయాలని రాజగోపాల్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. మంగళవారం జరిగిన విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది తమ వాదనలు వినిపిస్తూ, పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు ఈ కేసుకు వర్తించవని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ తరఫు న్యాయవాది కూడా తమ వాదనలు సమర్పించారు.



# ఎమ్మెల్యే గారు శిలాఫలకలు సరే రోడ్ల నిర్మాణం ఏది..?

**- గతంలో పాతిన శిలా పలకాలు దిక్కు లేదు ..మళ్లీ కొత్తవెందుకు.?.**

**- సర్పంచ్ ఎన్నికల కోసమేనా ఈ తంటాలు..**

**- మాజీ ఎంపీపీ చెదురు పల్లి వెంకటయ్య గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్ల మధుసూదన్ రెడ్డి..**

**- - మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండీ అలీం**



వెల్దండ జూన్ 24 (పల్లె వెలుగు దినపత్రిక )అధికార పార్టీ ఎమ్మెల్యే గారు శిలాఫలకాలు వేస్తున్నారూ సరే రోడ్ల నిర్మాణం ఎక్కడ అని వెల్దండ మాజీ ఎంపీపీ చెదురుపల్లి వెంకటయ్య గౌడ్ , బీఆర్ఎస్ జిల్లా నాయకులు చల్ల మధుసుధన్ రెడ్డి , మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ ఎండీ అలీం లు అన్నారు. మంగళవారం వెల్దండ మండల కేంద్రంలో రాచూరు రహదారిలో శిలా ఫలకం వద్ద విలేకర్ల సమావేశంలో మట్లాడారు..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారాంలోకి వచ్చాక వెల్దండ వెల్దండ మండలంలో రాచూరు , కంటోన్పల్లి, పోతేపల్లి గ్రామాలకు బిటి రోడ్లు మంజూరు అయ్యాయని అందుగాను రూ .22.75 కోట్ల నిధులు మంజూరైనట్లు శిలాఫలకాలు వేసి ప్రారంభోత్సవాలు చేశారు.. శిలాఫలకాలు వేసి నాలుగు నెలలు అవుతున్న రోడ్ల నిర్మాణాలు చేపట్టలేదు కానీ బైరాపూర్, అజిలాపూర్, గొల్లోని పల్లి నుంచి మఱ్రి గుంత తండా వరకు , చంద్రయన్ పల్లి గ్రామాలకు బిటి రోడ్లు వేస్తామని శిలాఫలకాలు వేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వారు ఆరోపించారు.. కాంగ్రెస్ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించే ప్రమాదం ఉందని ఎన్నికల జిమ్మిక్కులో భాగంగానే మళ్లీ శిలాఫలకాల డ్రామాలు ఆడుతున్నారని వారు మండిపడ్డారు.. పాత శిలాఫలకాలికే దిక్కులేదు కొత్త శిలాఫలకాలు ఎందుకు వేశారో చెప్పాలని వారి డిమాండ్ చేశారు.. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోని ఇలాంటి పరిస్థితి ఉంటే ప్రజలు ఎవరికి చెప్పుకోవాలని వారు ప్రశ్నించారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలు భూస్థాపితం చేయడం ఖాయమని తెలిపారు. ఈ సమావేశంలో బండోన్ పల్లి మాజీ సర్పంచ్ అంజయ్య, మాజీ ఎంపీటీసీ లింగం ముదిరాజు, టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జోగు రవికుమార్, అమర్ సింగ్ ఉన్నారు.

# మాట తప్పని మడమ తిప్పని నేత కసిరెడ్డి నారాయణరెడ్డి

**10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉండి ఏం చేశారు...?**

**15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న జైపాల్ యాదవ్ ఏం చేశారు...?**

**ఎవరు మెప్పు కోసం ఈ విమర్శలు...?**



వెల్దండ జూన్ 24 (పల్లె వెలుగు దినపత్రిక ) కాంగ్రెస్ యువ నాయకుడు గున్నేళ్ళ శ్రీనివాస్ , హరికిషన్ నాయక్, నారకట్ల రమేష్ మాట్లాడుతూ 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉండి గ్రామాలకు బిటి రోడ్డు సౌకర్యం ఎందుకు కల్పిం చలేదని కాంగ్రెస్ నాయకులు.. బిఆర్ఎస్ నాయ కులను ప్రశ్నించారు.మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడారు..రాచూర్ గ్రామానికి బీటీ రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభం అవుతాయని,తిమ్మి నోని పెల్లి రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయని, రాచూర్ గ్రామానికే కాదు కమటోనీ పల్లి పోతే పల్లి గ్రామాలకు కూడా బీటీ రోడ్డు పనులు ప్రారంభమ వుతాయని తెలిపారు.మాజీ ఎమ్మె ల్యే జైపాల్ యాదవ్ కల్వకుర్తి ఎమ్మె ల్యేగా 15 సంవత్సరాలు అధి కారంలో ఉండి ఏం ఉద్ధరించాడని అన్నారు. ఎవరీ మెప్పు కోసం,గతంలో ఏం అభివృద్ధి చేశారని కల్వకుర్తి ఎమ్మెల్యే ను విమర్శిస్తున్నారని అన్నారు. మాట తప్పని మడమ తిప్పని నేత కసిరెడ్డి అని, ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరు స్తాడని అన్నారు.శిలాఫల కాలు కాదు రోడ్లు వేసి చూపి స్తా మని,ఎమ్మెల్యే గా గెలిచిన కసిరెడ్డి నారాయణరెడ్డి రెండు సంవత్సరాల కాలంలోనే వేల కోట్ల రూపాయ లతో నియోజక వర్గాన్ని అన్ని విధాల అభి వృద్ధి చేస్తున్నాడని అన్నారు.రాబోయే కాలంలో వెల్దండ మండలంలో ఉన్న గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యాన్ని కల్పించి తీరుతాడని తెలి పారు.శిలాఫలకాలతో కాలక్షేపం మీరు చేశారని, మేము కాదని తెలిపారు. త్వరలోనే బీటీ రోడ్ల పనులను ప్రారంభిస్తామని అన్నారు.సమావే శంలో కాంగ్రెస్ నాయకులు హరి కిషన్ నాయక్, నారా కట్ల రమేష్ సుధీర్, రమేష్, శివ, నర్సింగ్ తదితరులు ఉన్నారు.

# అమ్మ పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి





**మొక్కలు పంపిణీ చేస్తున్న మహిళా మోర్చా కార్యదర్శి కొల్లి మాధవి, బుద్ధి శ్రీనివాస్, చంద్రారెడ్డి**

జూన్ 24. పల్లె వెలుగు దినపత్రిక నాగారం: ప్రతి ఒక్కరూ తమ అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి కొల్లి మాధవి పిలుపునిచ్చారు. జూన్ 23 నుండి జులై 6 వరకు శ్రీ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ జన్మదినం వరకు జరగబోయే కార్యక్రమాల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర మహిళా మోర్చా పిలుపుమేరకు నాగారం మున్సిపాలిటీలోని ఆర్ఎల్ నగర్ శ్రీ స్వయంభు అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద మేడ్చల్ రూరల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీ వేణుగోపాల్ ఆద్వర్యంలో అమ్మ పేరుతో మొక్కలు నాటి, మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొల్లి మాధవి హాజరై మొక్కలు నాటి, మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బలిదాన్ దివస్ కార్యక్రమంలో భాగంగా పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని స్వచ్ఛమైన గాలి కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు వాటిని సంరక్షించాలని అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, జిల్లా సెక్రటరీ శ్యాంసుందర శర్మ, శ్రీనివాస్ గౌడ్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సుజాత, నాయక్, సంధ్యారెడ్డి, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, పోతంశెట్టి, సురేందర్, శ్రీనివాస్, జ్యోతి పాండే శైలజ, విజయలక్ష్మి, శారద, మండల మహిళలు, మహిళా మోర్చా నాయకురాళ్ళు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మందమర్రి విలేకరుల ఆందోళనకు టిడబ్ల్యూజెఎఫ్ సంఘీభావం

**జర్నలిస్ట్ ల పై కాగ్రెస్ నాయకుని అనుచితవాక్యలను కండిస్తున్నాం.**

**టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అద్యక్షుడు మిట్టపల్లి మధు.**




మంచిర్యాల బ్యూరో జూన్ 24, పల్లె వెలుగు. మందమర్రి విలేకరులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకుడి పై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రెస్ క్లబ్ సభ్యులు చేపట్టిన ఆందోళనకు టిడబ్ల్యూజేఎఫ్ అండగా ఉంటుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మిట్టపల్లి మధు తెలిపారు. మంగళవారం మందమర్రి పట్టణంలోనీ ప్రెస్ క్లబ్ ముందు స్థానిక విలేకరులు నల్ల బ్యాడ్జీలు ధరించి చేపట్టిన నిరసనలో అ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కామర వెంకటస్వామి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిట్టపల్లి మధు మాట్లాడుతూ .... రాష్ట్రంలో జర్నలిస్టులపై తరచుగా భౌతిక దాడులు జరుగుతున్నాయని, విలేకరులకు రక్షణ కరువైందని అన్నారు. విలేకరులు ఐకమత్యం తో ఉండి దాడులను ఎదుర్కోవాలని ఆయన సూచించారు. సంఘటితంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. జిల్లాలో విలేకరులకు తమ సంఘం అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ కోశాధికారి సబ్బాని భాస్కర్, నాయకులు బి సుమన్. ఏ, సురేష్ , శానాగొండ శ్రీనాథ్ ,ఎన్ సతీష్ ,వీరస్వామి సురేందర్, జే. రాజేష్, స్థానిక విలేకరులు పాల్గొన్నారు.,

# గంజాయి, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం







**ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి భవిష్యత్ అందిద్దాం.**

**మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన.**

**రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,**

మంచిర్యాల బ్యూరో జూన్ 24, పల్లె వెలుగు. గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలనే ఒక మంచి ఉదేశ్యంతో మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో బాగంగా ఈరోజు జైపూర్ మండలంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ...... ప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్తు రోజుల్లో మాధకద్రవ్యాల నిర్మూలన నేటి తరం విద్యార్థుల చేతిలోనే ఉంది అని అన్నారు. విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సీపీ సూచించారు. గంజాయి డ్రగ్స్ అలవాటు వలన శారీరక మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలియజేశారు. మాదక ద్రవ్యాల నిర్ములన గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యం గా రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మత్తుకు బానిస అవడానికీ అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం, చెడు స్నేహితులు, సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దు. గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. ఈరోజు ఇక్కడ తెలుసుకున్న విషయాలను కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, బంధువులకు తెలియజేసి డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు ఎక్కువ సమయం స్కూల్స్, హాస్టల్ లలో ఉంటారు కావున ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూన్న వారిపై కేసులు నమోదు చేశాం అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు అధికారుల తో కలిసి మాదక ద్రవ్యాలు, గంజాయి వాడకంపై పోస్టర్లను ఆవిష్కరించారు.

అనంతరం మేము డ్రగ్స్ తీసుకొము, బంధుమిత్రులు, చుట్టుపక్కల వారు, స్నేహితులు మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా వారిని చూసుకునే బాధ్యత మాదే అని డ్రగ్స్ వల్ల కలిగే అనార్ధాల గురించి వారికి వివరిస్తాం " అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లా రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, జైపూర్ ఎస్ ఐ శ్రీధర్, బీమారం ఎస్ఐ శ్వేతా, శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్, సిసి హరీష్, కస్తూర్బా ప్రిన్సిపాల్. ఫణి బాల, సాంఘిక సంక్షేమ ప్రిన్సిపాల్. కోలా నాగేశ్వరరావు, సాంఘిక సంక్షేమ కోటపల్లి ప్రిన్సిపాల్ బి. రమేష్ బాబు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, నార్కోటిక్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.




# నూతనంగా బూత్ కమిటీ ఎన్నిక అధ్యక్షుడిగా సాయికృష్ణ



నాగర్ కర్నూల్ జిల్లా జూన్24 (పల్లవెలుగు దినపత్రిక): ఈరోజు బల్మూరు మండలం మంగళ కుంటపల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు బాలస్వామి యాదవ్ గారు సమక్షంలో మంగళ కుంటపల్లి గ్రామంలోనూతన బూత్ కమిటీ వేయడం జరిగింది నూతనంగా ఎన్నుకోబడిన మంగళ కుంటపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్షులు - 193 బూత్ అధ్యక్షుడు లి సాయి కృష్ణ సభ్యులు గా ఎన్నుకోవడం జరిగింది నూతన బూత్ అధ్యక్షులకు హార్థిక శు భాకాంక్షలు ఈ సమావేశానికి పాల్గొన్న మండల అధ్యక్షులు బాలస్వామి గారు మండల మాజీ అధ్యక్షులు పెద్దయ్య యాదవ్ గారు మండల జనరల్ సెక్రెటరీ సైదులు గారు కోశాధికారి. రామాచారి. శక్తి కేంద్ర ప్రబరి . చందు నాయక్ మల్లయ్య. మన్నే గణపతి. బి రాజు. రామస్వామి. సైదమ్మ. వెంకటేష్. బి కవిత. మన్నె మానస. మన్నే సైదులు. మన్నె శ్రీశైలం. రాజు. తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇరాన్, ఇజ్రాయెల్ లకు ట్రంప్ హెచ్చరిక

మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసిన ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం ఈ రోజు నుంచి అమల్లోకి వచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. గత కొద్ది గంటలుగా ఇరాన్ పలు దఫాలుగా ఇజ్రాయెల్ భూభాగాలపై క్షిపణులతో దాడులు చేసిన నేపథ్యంలో, ఈ ఒప్పందాన్ని ఉల్లంఘించవద్దని ట్రంప్ ఇరు దేశాలను హెచ్చరించారు. "కాల్పుల విరమణ ఇప్పుడు అమల్లో ఉంది. దయచేసి దీన్ని ఉల్లంఘించవద్దు" అని ట్రంప్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు పన్నెండు రోజుల పాటు సాగిన యుద్ధానికి ముగింపు పలికేందుకు పూర్తిస్థాయి కాల్పుల విరమణకు ట్రంప్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.

# ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యం.





**నారాయణఖేడ్ జూన్/24/ పల్లె వెలుగు** నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రైతులకు ఎకరాకు 6 వేల రూపాయల చొప్పున అకౌంట్లో జమ చేసిన సందర్భంగా మంగళవారం రోజు రైతు భరోసా మొత్తం నిధుల పంపిణీ పూర్తయిన సందర్భంగా రైతు భరోసా సంబరాలను రైతులతో కలిసి నిర్వహించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రైతు భరోసా నిధులను ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లో పూర్తి చేసిన సందర్భంగా నారాయణఖేడ్ శాసనసభ్యు లు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అధ్వర్యంలో ఖేడ్ నియోజకవర్గం రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ మల్లిఖార్జున ఖర్గే,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,తుమ్మల నాగేశ్వరరావు, దామోదర్ రాజనర్సింహ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి,టాపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు..

**అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ** ఇది ఇందిరమ్మ రాజ్యం అని,ఇందిరమ్మ రాజ్యం అంటేనే రైతుల రాజ్యమని మరోసారి మా ప్రభుత్వం రుజువు చేసిందని అన్నారు.. రైతు భరోసా ద్వారా అందుకున్న నిధులను రైతులు పంట పెట్టుబడులకు వాడుకొని,మంచి పంటలు పండించుకోవాలని ఆకాంక్షించారు.. ఇప్పటికే రైతుల సంక్షేమం కోసం మా ప్రభుత్వం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని,కానీ ఇవేమీ కనపడని ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు.. ఇప్పటికైనా మా ప్రభుత్వం రైతులకు చేస్తున్న మంచిని గ్రహించి దురుద్దేశంతో చేసే విమర్శలు మానుకోవాలని రైతులకు మేలు చేసే ఆలోచనతో ముందుకు రావాలని హితము పలికారు.. రైతుల సంక్షేమమే మాకు తొలి ప్రాధాన్యమని,అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు అందరూ కలిసి పనిచేస్తున్నారన్నారు.. రైతుల సంక్షేమం పట్ల మా ప్రభుత్వ వైఖరి చిత్తశుద్ధి ఏమాత్రం మారదని అన్నారు గతంలో ఎప్పుడు లేని విధంగా రైతు భరోసా నిధులను ఇచ్చిన మాట ప్రకారం తొమ్మిది రోజుల్లోనే పూర్తి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు..

ఈ కార్యక్రమంలో వారితో పాటు నియోజకవర్గ రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు






# ఈనెల 9 నిర్వహించే సమ్మెను విజయవంతం చేయండి.

**శ్రీరాంపూర్ జీఎం కు సమ్మె నోటీసు అందజేసిన సిఐటియు .**




**మంచిర్యాల్ బ్యూరో, జూన్ 24, పల్లె వెలుగు.** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక జీవోలను నిరసిస్తూ జులై 9న సేపటే సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు కోరారు. మంగళవారం నాలుగు లేబర్ కోడ్లను నిలుపుదల చేయాలని సింగరేణి పరిరక్షణకు కొత్త గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు శ్రీరాంపూర్ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ శ్రీనివాస్ కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఎస్ సి ఈ యు బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ మాట్లాడుతూ సింగరేణిలో జూలై 9 వ తేదీన జరుప తలపెట్టిన సమ్మె ను సంపూర్ణంగా జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ చర్యలు సింగరేణికి శాపంగా మారాయని సింగరేణిని కాపాడుకోవడానికి సమ్మె ఒక్కటే మార్గంగా కనబడుతుందని తెలిపారు . ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాలని కార్మికులను కట్టు బానిసలుగా మార్చనున్న ఈ లేబర్ కోర్డులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కస్తూరి చంద్రశేఖర్ చీఫ్ ఆర్గనైజర్ వెంగళ శ్రీనివాస్, బ్రాంచ్ నాయకులు పెరుక సదానందం, తోడే సుధాకర్, సిరికొండ శ్రీనివాస్, బోడకుంట శంకర్, బొజ్జ నవీన్, గుపెల్లి కృష్ణ, వెంకట్ రెడ్డి ,తిరుపతి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు..

# మహారాష్టకే మకుటాయ మానుడు ఛత్రపతి శివాజీ.



**మంత్రాలయం జూన్24 పల్లె వెలుగు. (ప్రతినిధి)** శివాజీ సేనాపతి ఒకరు కల్యాణ దుర్గాన్నిజయించాడు. ఎన్నో అస్త్రశస్త్రాలతో పాటు, అపారమైన ధనం కూడా అతడి వశమైంది. ఒక సైనికుడు కల్యాణదుర్గాన్ని పాలించే రాజు యొక్క కోడలిని తీసుకువచ్చి సేనాపతి ఎదుట ఉంచాడు. ఆమె అత్యంత సౌందర్యవతి. సేనాపతి ఆమె సౌందర్యానికి ముగ్ధుడైపోయాడు. ఆమెను శివాజీ మహారాజుకు ఇవ్వాలని నిర్ణయించుకొని, ఆమెను ఒక పల్లకీలో కూర్చోబెట్టి శివాజీ వద్దకు తీసుకొని వెళ్ళాడు. శివాజీ సేనాపతులతో యుద్ధానికి సంబంధించి తనపాలనా వ్యవస్థ సంభాషణలు జరుపు తున్నాడు. ఆసేనాపతి చక్రవర్తికి నమస్కరించి మహారాజా! కల్యాణ దుర్గం నుండి మీకొక అపురూపమైన కానుక తెచ్చాను. అన్నాడు పల్లకీవైపు చూపుతూ. శివాజీ వెంటనే లేచి పల్లకీ పరదాను తొలగించి చూశాడు. అందులో ఓనవయవ్వన సౌందర్యవతి కూర్చొని ఉన్నది. వెంటనే శివాజీసిగ్గుతో తలదించుకున్నాడు. శివాజీ పరాయి స్త్రీలను సైతం సొంత తల్లిలా గౌరవించేవాడు. ఆయన బాధతో సేనాపతివైపు చూస్తూ అయ్యో మనఅమ్మలు కూడా ఇంత అందంగా ఉండి ఉంటే మనం కూడా ఎంత అందంగా ఉండేవారమో! అన్నాడు. నువ్వు నాతో ఉండి కూడా నాస్వభావాన్ని తెలుసుకోలేక పోయావు కదా! అని సేనాపతిని కోపగించు కున్నాడు. వెళ్ళు, వెళ్ళి ఈమెను సగౌరవంగా వాళ్ళ ఇంట్లో దింపిరా అని సేనాపతిని ఆజ్ఞాపించాడు. ఇది శివాజీ మహరాజ్ మహోన్నత సంస్కారం.

# భారతదేశం మతపరంగా భిన్నత్వంలో ఏకత్వం

**మంత్రాలయం జూన్ 24 పల్లె వెలుగు. (ప్రతినిధి)** భారతదేశం మతపరంగా భిన్నత్వం నిండిన దేశం. చరిత్రలో కొన్ని సందర్భాల్లో శైవమతానికీ, వైష్ణవమతానికీ మధ్య మనోహరమైన భక్తి పోటీలు ఉన్నట్లుగానే, చింతా జనకం అయిన ఘర్షణలూ జరిగాయి. చరిత్రలో జరిగిన కొన్ని ఉదాహరణలు చోళరాజవంశ కాలంలో శైవ ప్రభావం అధికంగా ఉండగా, కొన్ని చోట్ల వైష్ణవాలయాలు ధ్వంసం అయినట్లు శాసనాల్లో పేర్కొనబడింది. రాజరాజ చోళుడు మరియు ఆయన వారసులు శైవభక్తులుగా ఉన్నారు. కొంత కాలానికి వైష్ణవ మతాలు, అలయాలు నిర్లక్ష్యం చేయబడ్డాయని కొన్ని చారిత్రక వర్గాలు చెబుతాయి. రామానుజాచార్యుల కాలంలో, శైవ మతాధిపతుల వ్యతిరేకతను ఎదుర్కొన్న ఘటనలు ఉన్నాయి. శైవ భక్తుల ఆధిపత్యం ఉన్న శ్రీరంగంలో రామానుజుడు ప్రవేశించేందుకుప్రయత్నించగా విరోధం ఎదురైనట్లు రామానుజ చరిత్రలు పేర్కొంటాయి. హంపివిరూపాక్ష ఆలయ ప్రాంగణంలో, కొన్ని శైవస్థలాలపై ఉన్న వైష్ణవ చిహ్నాల్ని తొలగించి మళ్ళీ శైవచిహ్నాల్ని పెట్టిన ఘట్టాలు ఉన్నట్లు చారిత్రక పరిశోధనలు వెల్లడించాయి. ఇవన్నీమనం తెలుసు కోవాల్సిన ప్రధాన విషయం ఏమిటంటే ఇవి ప్రజలమధ్య కాదు, అధికారుల మరియు మతాధికారుల మధ్య జరిగిన సంఘర్షణలు. ప్రజలు ఎప్పుడూ శివునికీ, విష్ణువునికీ సమానంగా భక్తి చూపిస్తూ వచ్చారు.భవిష్యత్తు కోసం నేర్చు కోవాల్సిన పాఠం. శివుడు వైరాగ్యానికి మార్గదర్శి విష్ణువు. ప్రేమకు, క్షమకి ప్రతిరూపం.భారతీయ తత్వం హారేకృష్ణ హరహర మహాదేవ అనే కీర్తనతో ఒక్కటే . ధర్మం స్థాపన!

# అన్నదాతలకు శుభోదయం

## -వరుణదేవుడు కరుణించబోతున్నాడు.

**మంత్రాలయం జూన్24 పల్లె వెలుగు. (ప్రతినిధి)** రైతుమిత్రులకు,ప్రేమికులకు శుభోదయం. వానమ్మా రైతన్నలను కరుణించమ్మా. వచ్చినట్లే వచ్చి ముఖం చాటేసిన వానమ్మా కరుణించాలని పల్లెల్లో కప్పతల్లి ఆటలు మోదలైనాయి. సంస్కృతి సాంప్రదాయాలు తెలుసు కుందాం. ఇలా చేస్తే వర్షం పడుతుందని నమ్మకం ఇది మన పూర్వీకుల ద్వారా మనకు తెలిసిందే... వానమ్మా కరుణించవమ్మా. వర్షం పడాలని కప్పల పెళ్ళి కళ్యాణం ఎంత కమణీయం. కప్పతల్లి ఆట.. రైతుల ప్రయత్నాలు.. వెనుకటి సంప్రదాయం. ఇలా కప్పల్ని ఊరంతా ఊరేగించి వాటికి స్నానం చేయించి వాటికి పెళ్ళి చేస్తే వర్షం పడుతుందని నమ్మకంతో ఎదురుచూసి ఎదురుచూసి రైతులు చివరి ప్రయత్నంగా ఇలా చేస్తారు. ఓవానమ్మా కరుణించవా.. నిన్నటి నీరాక కోసం ఎదురు చూస్తూనే ఉన్నాం. ఎందుకీ అలక... రావమ్మా ఓ వానమ్మా నేలతల్లి పిలుస్తోంది. నీరాకతో విత్తనానికి పురుడు వస్తుందని ఎదురు చూస్తూ నిరీక్షణలో రైతన్నలు ఉసూరుమంటు ఆకాశంలోని నీలి మేఘాల వైపు బేలగా చూస్తున్నా కరుణించవా చినుకమ్మా. నీరాకనే మా రైతన్నలకు పెద్ద పండుగ. దయతలచి మా ఆశలను నీరుగార్చకమ్మా. రా కదలిరా. మా కళ్ళలో ఆనంద భాష్పాలు కురిపించమ్మా.

# మారుతీ పౌరోహిత్యం సంకలనం -హంపీ నడిపిన ప్రేమకథ

**మంత్రాలయం జూన్ 24పల్లె వెలుగు (ప్రతినిధి)** ఏయుద్ధమైనా ప్రజలకు మాత్రమే నష్టం చేస్తుంది. అధికార కాంక్ష పెరిగిన తర్వాత రాజ్యాల కన్ను సుభిక్షంగా ఉండే ప్రాంతాల మీద పడింది. అక్కడినుంచే కుటిల తంత్రాలు మొదలయ్యాయి. దేశం ఎలా ఉన్నా, ఎన్ని కరువులు సంభవించినా కానీ రాజ్యాలు తమ సైన్యాన్ని పెంచి పోషించే నిల్వలు మాత్రం గట్టిగానే పోగు చేసుకున్నాయి. ప్రపంచరిత్ర నిండా ఎన్నో మరకలున్నాయి, వెన్నుపోట్లు, వక్రీకరణలు ఇలా రాసుకుంటూ పోతే అంతం లేకుండా సాగుతూనే ఉంటుంది.కూలిన కోట గోడల వెనక ఉన్న మర్మమేమిటి అనేది శాసనాల్లో ఉంటుంది. అందులో రాజుల పరాక్రమం దానాలు, ధర్మాలు, వితరణల చిట్టాలు మాత్రమే ఉంటాయి. సాధారణ ప్రజానీకం పడిన బాధలు ఉండవు. గొంతు అరుచుకున్నా సరే గుక్కెడు పాలివ్వలేని తల్లుల బాధ అక్షరాలకు అందదు. రాచరికపు పాండిత్యం అంతా పల్లకిలో ఊరేగిన రాజుల చరితే రాసింది తప్పా పల్లకీ మోసిన బోయిల గురించిన ప్రస్తావనలు దాదాపు శూన్యమనే చెప్పాలి. అలాంటి మనుషుల కథని, అందునా ప్రేమ కథను చెప్పే ప్రయత్నం చేశారు ప్రముఖ కథకులు శ్రీ మారుతీ పౌరోహితం గారు. ఆయన రాసిన ఊరిమర్లు అనే కథల సంపుటి రాయలసీమ నేపథ్యంగా, సీమలో ఉండే అనేకమైన వెతలను బయటకు తీసుకువచ్చింది. 'కుశలంబే గదా ఆంజనేయ ' అనే కథ ఈయనకి ప్రాచుర్యం కల్పించినా ఆయన్ని అంచనా వేయడానికి మాత్రం చాలా కథలున్నాయి. అటు సీమ మాండలికాన్ని ఇటు తనకి తెల్సిన కన్నడ సీమ చరిత్రని ఆ భాషా మాధుర్యాన్ని మారుతీ గారు వదలకుండా తన కథల్లో చొప్పిస్తున్నారు. 'ప్రణయహంపీ' కాస్త 'హాళుహంపీ' గా మారిపోవడం వెనక విజయనగర సామ్రాజ్యాన్ని పాలిస్తున్న అళియరామరాయలు, పంచపాదూషాల సైన్యం 'రాక్షస తంగడి' వద్ద తలపడిన యుద్ధం, దాని వెనకగల కారణాలు, ఆయుద్దానంతర పరిస్థితులని అంచనా వేయడం ఈనవలలోని ఒక ప్రధాన అంశం. అక్కడితో మాత్రమే ఆగిపోలేదు రచయిత, ఆకత్తులు సంవాదం వెనక ఒక మెత్తని ప్రేమ కథని మనకి అందించారు.వీర రసంతో మొదలైన నవల అనేక మలుపులు తిరుగుతూ వెళ్తుంది. తెలుగు సాహిత్యం లో ఈమధ్య కాలంలో రెండు పార్శ్వాలుగా సాగిన చారిత్రాత్మక నవల రాలేదు అంటే అతిశయోక్తి కానే కాదు. కథని నేను ఇక్కడ పూర్తిగా చెప్పను గాని రచయిత ఊహా శక్తిని తప్పక మెచ్చుకుంటాను. నవలని నడిపే ఒడుపు కాస్త అటు ఇటుగా ఉన్నా మూలమైన విషయాన్ని మాత్రం చాలా బిగువుగా చెప్పారు. సంబజ్జ గౌడ ఈ నవల కథానాయకుడు, ముద్దుకుప్పాయి కథానాయిక, ఒక వీరుడు ఒక కళాకారిణి మధ్య నడిచే ఈ ప్రణయ కావ్యం హంపీ ఆ నగరపు చుట్టుపక్కల ఉండే అనేక దేవాలయాలు, ప్రాంతాలు, నగరాలు ఈప్రేమ కథలో భాగం అవుతాయి. స్త్రీ పురుషుల కలయిక పట్ల పెద్దగా ఆంక్షలు లేని ఆ కాలంలో కూడా నాయకా నాయికలు ఏకాంత సమయంలో కూడా యోగ క్షేమాలు మాత్రమే మాట్లాడుకోవడం అనేది రచయిత ఆ పాత్రలని ఎంత ఇష్టంతో రాశారో మనకి అర్థం అవుతుంది. ప్రేమలో ఎక్కడ మోహానికి తావివ్వలేదు. యుద్ధం విడదీస్తున్నదని తెల్సినా వారి ప్రేమ అజరామరం గానే నిలపడానికి రచయిత చేసిన ప్రయత్నం మెచ్చుకోతగింది. ప్రణయ హంపీ లో ఎలాగూ ప్రణయం ఉంది కదా అని రచయిత తన సొంత అభిప్రాయాన్ని మన మీద రుద్దకపోవడం ఒక గొప్ప సంగతి. రాజా వేశ్యల గురించిన ప్రస్తావన వాళ్ళ మీద వేసిన పన్నునుంచే సైనికుల జీతభత్యాలు నడిచినాయనే ఒక కఠోర వాస్తవం మనకి తెలుస్తుంది. బాగా బతికిన రాజ్యాలన్ని ఇలాగే ఉండేవేమోననే ఒక శంక మనసులో పాతుకు పోతుంది. పైగా సైన్యం యుద్దానికి వెళ్లే సమయంలో వాళ్ళ వెనక వెళ్లి వాళ్ళ శారీరిక అవసరాలు తీర్చే వేశ్య వృత్తి రాసిన విధానం బాగుంది. దాదాపు ఐదు లక్షల కాల్బలానికి కేవలం ఇరవైరెండు వేలమంది ఎలా సరిపోతారు. సైన్యం యుద్ధ విరమణ అనంతరం శృంగారానికి ప్రాధాన్యత ఇస్తూ అమ్మాయిల కోసం మల్లయుద్దాలు చేయడం వంటివి సైన్యాల మీద ఉండే నమ్మకాలు సడలిపోయేలా చేస్తాయి.కానీ ఇది నిజం. ఇదిలా ఉంటె మధ్యలో వలంది కథ మనల్ని చిన్నాభిన్నం చేస్తుంది. రాజ వేశ్యలకి యుద్దాలతో పనేం లేదని మనం అనుకోవచ్చు , కానీ ఈనవల ఆ భావన అపనమ్మకం అని పైన చెప్పిన ఋజువులతో సహా చూపిస్తుంది. ఒకానొక సందర్భంలో కథానాయిక కన్నా 'వలంది' బాధ పాఠకుణ్ణి ఎక్కువ కలవర పెడుతుంది. ప్రణయానికి ప్రాణాలు కాపాడుకోవడానికి మధ్యలో ఉండే " స్వేచ్ఛ" అనే మాట ఎంత గొప్పదో ఈ రెండు పాత్రల్లో మనం అంతర్లీనంగా చూడొచ్చు. యుద్ధం వల్ల కలవరపడే వ్యాపారస్తులు , వాళ్ల సొమ్ము పరాయి రాజుల పాలు కాకుండా దాచుకోవడానికి పడే తాపత్రయం ఇవన్నీ చరిత్ర చెప్పని నిజాలు. వాటన్నిటినీ ఈ నవల చర్చకు పెడుతుంది. పంచ పాదుషాల కలయిక ఆనేపథ్యంగా సాగే నాటకీయ పరిణామాలు ఇంకాస్త లోతుగా చర్చిస్తే బాగుండేది అనిపించింది. సొంత సైన్యం వెన్నుపోటు లాంటి అంశాలు ఒక్కసారి మనకి కథని వెనక్కి వెళ్లి మళ్ళీ చదవడానికి ఆస్కారం కలిపిస్తాయి.

ఓడిపోయిన రాజ్యం ఎలాఉంటుంది? ఓటమి తర్వాత రాజులు ఏమి చేస్తారు అనే ఘట్టాలు ఇందులో వస్తాయి. కొండవీటి రాజ్యంలో ఉన్న అవచి తిప్పయ్య శెట్టి లాంటి పేర్లు ఇక్కడ కూడా దర్శనం మిస్తాయి. రాజ్యం పట్ల రాజు పట్ల వాళ్ళకు ఉండే అపనమ్మకాలని ఈనవల రేఖా మాత్రంగా స్పృశిస్తుంది. యుద్ధం విడదీసిన ప్రేమ ఫలించిందా.? వికటించిందా.? అనే సస్పెన్స్ నేను చెప్పను కానీ మీకీ నవల ఒక అజరామరమైన ప్రేమ కథను అందిస్తుంది. కేవలం అద్దంకి శాసనాన్ని నేపథ్యంగా తీసుకుని రాసిన "బోయ కొట్టములు పంద్రెండు" సీమనుంచి వచ్చిన శప్తభూమి. ఈరెండు నవలల సరసన ఈ నవల కూడా సగర్వంగా నిలబడుతుంది. ఛాయా ఎప్పటిలాగానే మరో మంచి పుస్తకాన్ని తెచ్చింది. ఇలాంటి ప్రాజెక్ట్ ఒప్పు కోవడానికి పబ్లిషర్స్ తటపటాయిస్తున్న సమయంలో ఛాయ చేసిన ఈ ప్రయోగాన్ని అభినందించాలి. వీరలక్ష్మి గారి ముందుమాట బాగుంది. అనంతు డిజైన్ చేసిన కవర్ పేజీ బాగుంది. ముమ్మాటికి రచయిత కృషి అభినంద నీయం. మారుతీ పౌరోహితం గారినుంచి ఇలాంటి మేలిమి రచనలు మరిన్ని రావాలని ఈ 'ప్రణయ హంపీ' తన జైత్రయాత్ర కొనసాగించాలని మనః పూర్వకంగా కోరుకుంటున్నాను.

# గతంలో 12 గంటలు పైన పట్టే ప్రయాణం

## -ఇప్పుడు నాలుగు గంటల్లో చేయగలుగుతున్నాం.

**మంత్రాలయం జూన్ 24పల్లె వెలుగు (ప్రతినిధి)** నేను అంటూనే ఉంటాను. నాకు టైంలేదని గతంలో పదిమంది ఉండే కుటుంబంలోంచి ఇప్పుడు ఇద్దరు ఉండే కుటుంబంలోకి వచ్చాం అయినా నేను అంటూనే ఉంటాను నాకు టైం లేదని, ఒక వార్త ఒక చోట నుంచి ఇంకొక చోటు చేరడానికి నాలుగు నుంచి ఆరు రోజులు పట్టేది ఇప్పుడు నాలుగు సెకన్లలో వెళ్ళిపోతుంది అయినా సరే నేను అంటూనే ఉంటాను నాకు టైం లేదని

గతంలో మనకు ఇష్టమైన వాళ్ళని చూడడానికి నెలల కాలం పట్టేది ఇప్పుడు తలుచుకోగానే ఎదురుగా కనబడుతున్నారు అయినా సరే నేను అంటూనే ఉంటాను నాకు టైం లేదని

గతంలో ఇంటి నుంచి ఇంటికి వెళ్లడానికి గాని, మెట్లు ఎక్కి పైఅంతస్తు వెళ్ళడానికి కానీ శక్తి సమయః రెండు కావాలి. ఇప్పుడు నిమిషం కన్నా తక్కువ టైంలో పై అంతస్తులోకి వెళ్ళిపోతున్నాం. అయినా సరే నేను అంటాను నాకు టైం లేదు అని

గతంలో పోస్ట్ ఆఫీస్ లోను బ్యాంకు లోను గంటకు పైగా పని కోసం పెద్ద లైన్లో నిలబడి ఎదురు చూడాల్సి వచ్చేది, కానీ ఇప్పుడు సెకండ్లలో మన పనులు అయిపోతున్నాయి అయినా సరే నేను అంటాను నాకు టైం లేదని గతంలో మెడికల్ టెస్టు రిపోర్టులు రావడానికి రోజులు పట్టేది .ఇప్పుడు చిటికలో రోగ నిర్ధారణ జరిగిపోతోంది. అయినా సరే నేను అంటాను నాకు టైం లేదని

మరి నేను హొండా యాక్టివా హ్యాండిల్ ఒక చేత్తో పట్టుకుని, రెండో చేత్తో ఫోను మేడ వంచి పక్కగా పెట్టి మాట్లాడుతూ డ్రైవ్ చేసుకుని వెళ్ళిపోతున్నాను ఎందుకంటే బండి ఆపి పక్కన నిలబడి మాట్లాడే అంత టైం నాకు లేదు కాబట్టి కారు నడుపుతున్నప్పుడు కూడా అప్పుడప్పుడు రోడ్డు కేసు చూస్తూ ఒక చేత్తో స్టీరింగ్ పట్టుకుని రెండవ చేత్తో వాట్సప్ చూస్తూ లేదా మొబైల్ మాట్లాడుతూ నేను డ్రైవింగ్ చేస్తాను ఎందుకంటే కారు ఆపి మాట్లాడి వెళ్ళేటంత టైం నాకులేదు కాబట్టి ఒక ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర లైన్లో బళ్ళు ఆగినప్పుడు నేను పక్కనుంచి వెళ్లి మూడో లైన్ తయారుచేసి అక్కడ బండి ఆపుతాను,

ఎందుకంటే నాకు ఇంత లైన్లో నిలబడి ఎదురు చూసే టైం నాకులేదు కాబట్టి పదిమందిలో నేను ఉన్నప్పుడు కూడా అసహనంగా మొబైల్ పట్టుకుని వాట్సప్ మొత్తం పైకి కిందకి జరుపుకుంటూ ఉంటాను. కానీ సరిగ్గా మనసు విప్పి ఎవరితోనో మాట్లాడను ఎందుకంటే నాకు టైం లేదు కాబట్టిరాత్రి పొద్దు పోయే దాకా ఐపీఎల్ మ్యాచ్లు చూస్తూనే ఉంటాను,

ఇన్నాలో వీడియోలు చూస్తూనే ఉంటాను పొలిటికల్ వార్తలు వీడియోలు చూస్తూనే ఉంటాను. సినిమా వాళ్ళ పనికిమాలిన రీల్స్ చూస్తూనే ఉంటాను, కానీ నా కోసం నేను కొద్దిపాటి సమయాన్ని కూడా కేటాయించుకోలేకపోతున్నాను ఎందుకంటే నాకు టైం లేదు కాబట్టిఎంతో కష్టపడి జీవితాన్ని సాదరణంగా వేగంగా పనులన్నీ అయ్యేట్లు చేసుకోగలిగిన. ఇంకా అంటూనే ఉంటాను నాకు టైం లేదు అనిమనకి 24 గంటల సుదీర్ఘ సమయాన్ని ఇచ్చినప్పటికీ మనం టైంని నిర్దాక్షిణ్యంగా చంపేస్తూ మళ్ళీ నాకు టైంలేదు అంటూ టైంనే తిడతాం. మరి ఇవే 24 గంటలు మన అమ్మనాన్నలకి ఉన్నాయి కదా అందులోనే వాళ్లు కనీస సౌకర్యాలతో ఎంత చక్కగా ఆనందంగా సమయాన్ని ఉపయోగించుకున్నారు ఒకసారి ఆలోచించండి. కాబట్టి నాకు టైం లేదు అనడం కేవలం మన ఫెయిల్యూర్ మాత్రమే అని ఒప్పుకోవడం కాదంటారా? ఒక్కసారి ఆలోచించి సమాధానం చెప్పండి. ఎక్కడో చదివిన 4 ఇంగ్లీష్ లైన్లో నాకు కలిగిన భావనలు స్వేచ్ఛనువాదంగా రాశాను ఎందుకంటే ఇది మీఅందరికీ చెప్పడం నాలక్ష్యం

# తెలుగుదేశం పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది





**రాజీనామా చేసిన**
**మండల టిడిపి అధ్యక్షుడు దేశాయ్ గురు రాజ్**

నందవరం పల్లె వెలుగు జూన్ 24 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలం నాయకుడు గురురాజ దేశాయ్, మరియు మాజీ సర్పంచ్, ఎల్ ఎల్ సి కాలువ చైర్మన్ రామన్న గౌడ్, యూత్ నాయకుడు సాదిక్ సుమారు 250 మంది ముఖ్య నాయకులు, అనుచరులు తెలుగుదేశంపార్టీకి క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేస్తున్నట్లు గురురాజ దేశాయ్ మీడియా సమావేశంలో ప్రకటించారు. ఈ రాజీనామాలు ఎమ్మిగనూరు టీడీపీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. గురురాజ దేశాయ్ పార్టీకి చేసిన సేవలు, నందవరం మండలంలో ఆయనకు ఉన్న పట్టు అందరికీ తెలిసిందే. అలాంటి కీలక నాయకుడు పార్టీని వీడటం టీడీపీకి తీరని నష్టమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ రాజీనామాల వెనుక అంతర్గత విభేదాలు లేదా నియోజకవర్గంలో పార్టీ నాయకత్వంపై అసంతృప్తి వంటి కారణాలు ఉన్నాయా అనే దానిపై రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ పరిణామం ఎమ్మిగనూరు టీడీపీలో బలహీనతను స్పష్టంగా చాటిచెబుతోంది. కీలక సమయంలో ఇంతమంది నాయకులు పార్టీని వీడటం రానున్న ఎన్నికల్లో టీడీపీ అవకాశాలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గురురాజ దేశాయ్ తన తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని రిజిస్టర్ పోస్ట్ ద్వారా జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డికి పంపిస్తున్నట్లు మీడియాకు తెలియజేశారు. ఈ రాజీనామాలపై తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఎలా స్పందిస్తుందో, నష్ట నివారణ చర్యలు చేపడుతుందో చూడాలి.

# తొలకరి చినుకు.. ఆరుద్ర మెరుపు రైతుల్లో ఆనందోత్సవాలు

**- జూన్ 22నుంచి ప్రారంభమైన ఆరుద్ర కార్తె**
**ఆకాశం మేఘాలలో మార్పు చిరుజల్లులతో**
**రైతుల ఆనందాలు**

ములుగు జిల్లా బ్యూరో (పల్లె వెలుగు జూన్ 24: కార్తీ పేరు వినగానే మొదట గుర్తుకొచ్చేవి ఆరుద్ర పురుగులే. వాతావరణం చల్లబడి, తొలకరి జల్లులు కురియగానే నల్లని నేలపై ఇవి ఎర్రని బొట్లుగా మెరుస్తూ కనిపిస్తాయి. వర్షాలు కురుస్తుండటంతో ఈ మృగశిర కార్తెలోనే ఆరుద్ర పురుగులు నేల పై తిరుగుతూ సందడి చేస్తుంటాయి, రైతులకు ఆనందం కలిగిస్తుంటాయి. అన్నదాతలకు మేలు చేసే ఈ పర్యావరణ నేస్తాలు ఇప్పటి తరానికి ఇవేవో తెలియదు.. కానీ పల్లెటూళ్లో ఉండే పెద్దవారికి ఓ 30 ఏళ్లు పైబడిన వారందరికీ ఆ పురుగులు ఏంటో అవి తీసుకొచ్చే మెసేజ్ ఎంటో స్పష్టంగా తెలుసు.. ఇవి రైతులు దుక్కులు దున్నాక పొలాల్లో సందడి చేస్తాయి. వీటిని ఏ రైతు చంపడు.. ఎవ్వరినీ చంపనీయడు.. దేవతలకు, వరుణ దేవుడికి ప్రతిరూపంగా వీటిని భావిస్తారు.. కొలుస్తారు.. అలాంటి ఆరుద్ర పురుగులు వర్షాలు బాగవడి కాలమవుతుందనుకుంటేనే మనుషులకు కనిపిస్తాయి. ఈ పురుగులు గ్రామాల్లో కనిపించాయంటే రైతులు సంతోషంతో గంతులేస్తారు. ఎందుకంటే ఆరుద్ర పురుగులు కనిపించాయంటే ఆ సంవత్సరం సంవృద్ధిగా వర్షాలు వడతాయని సంకేతం.. చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండుతాయనే ధీమా రైతుల్లో నెలకొంటుంది.

**- రైతులకు ఆరుద్ర పురుగులు కనిపిస్తే కాలమైనట్టే అనే నమ్మకం** ఈసారి కాలమైనట్టే లెక్క 'అరుద్ర'తో రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. బీడువారిన నేతలపై తొలకరి జల్లులు వడగానే బిలబిలమంటూ ఆరుద్ర పురుగులు నేలపైకి వచ్చేస్తాయి. ఆరుద్రపురుగులు నేలపై కనిపిస్తే ఆ సంవత్సరం వర్షాలు ఎక్కువగా కురుస్తాయనీ.. రైతన్నలు చక్కగా వ్యవసాయం చేసుకోవచ్చని అంటారు. అలా.. ఆరుద్ర పురుగులకు, రైతులకు అవినాభావ సంబంధం ఉ ంది. ఎర్రగా, బొద్దుగా, చూడ ముచ్చటగా ఉండే ఆరుద్ర పురుగు అగమనాన్ని రైతులు శు భసూచకంగా భావిస్తారు. ఇక వ్యవసాయం పనులు మొదలు



పెట్టుకోవచ్చని ఆనందంగా పొలాలకేసి మళు తారు, ప – ఎర్రగా.. బొద్దుగా.. ఎర్రగా.. బొద్దుగా.. చక్కటి రంగులో మెరిసిపోయే ఈ అందమైన పురుగులు తొలకరి వర్షాలు కురవగానే కుప్పలు కుప్పలుగా కనిపించి కనువిందు చేస్తాయి. వ్యవసాయ పనులు మొదలు పెట్టేందుకు అరుద్ర కార్తె అనుకూలమైంది. ఈ కార్తెలో మాత్రమే కనబడే అరుదైన పురుగు ఆరుద్ర. అందుకే దాన్ని ఆరుద్ర పురుగు అంటారు. ఇవి ప్రకృతి నేస్తాలు. సాధారణంగా ఈ అరుద్ర పురుగులు ఆరుద్ర కార్తెలో కనిపిస్తాయి. ఈ పురుగులను రైతులు చూస్తే చాలు ఆనందంతో పరవశించిపోతారు. ఎందుకంటే ఆరుద్ర 3పురుగులు కనిపించాయంటే ఏడాది వర్షాలు సంవృద్ధిగా కురుస్తాయని రైతుల నమ్మకం. సుబ్బారెడ్డి మనిషి స్వార్ధం కోసం విచ్చలవిలవిడి ఎరువులు, రసాయనాలు వాడుతూ పుడమి తల్లిని కాలుష్యకాసారంగా మారుస్తున్నాడు. దీంతో వీటి ఉ నికికే ప్రమాదం ఏర్పడింది. పణ ఆరుద్ర పురుగును కొన్ని చోట్ల.. పట్టు పురుగు అనీ, చందమామ పురుగు అనీ, లేడీ బర్డ్ అనీ, హాంద్రగోప పురుగు అని కూడా అంటారు. హాషిలా చాలా పేర్లు ఉన్న ఈ పురుగు చూడటానికి ఎర్రని మఖ్మల్ బట్టతో చేసిన బొమ్మలాంటి పురుగులా ఉంటుంది. ముట్టుకుంటేనే అత్తిపత్తి చెట్టు ఆకుల్లా ముడుచుకు పోయే స్వభావం ఉన్న ఈ పురుగులు నేలమీద కాసింత ఇసుక నేలల్లో, పచ్చగడ్డి కాసింత ఉన్న చోట్లలో విరివిగా కనిపిస్తాయి. ఈ అందమైన, మెత్తనైన పురుగులు వర్షాకాలం తొలకరి వర్షాలు కురవగానే, బిల బిల మంటూ కుప్పలు కుప్పలుగా కనిపించి కనువిందు చేస్తాయి.

# సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదు.

**ప్రజాధనం దుర్వినియోగం అయిన**
**అధికారులు పట్టించుకోరా...?**
**రెండు నెలలకే కంకర తేలిన దుస్థితి.**
**చర్యలు చేపట్టాలంటున్న బిజెపి ఓబీసీ రాష్ట్ర**
**కార్యవర్గ సభ్యులు పరికిపండ్ల అశోక్.**

కేసముద్రం, జూన్ 24 పల్లె వెలుగు :కాట్రపల్లి గ్రామంలో ఇటీవల నిర్మించిన సిసి రోడ్లలో కాంట్రాక్టర్లు ఎక్కడ నాణ్యత ప్రమాణాలు పాటించలేదని బిజెపి ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరికిపండ్ల అశోక్ అన్నారు. కాట్రపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను పరిశీలించి మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత పాటించలేదని ఆరోపించారు. ప్రజాధనం దుర్వినియోగం అయితే అధికారులు పట్టించుకోరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మించిన ఏ రోడ్లలో కూడా నాణ్యత లేదని ధ్వజమెత్తారు. పది కాలాలపాటు ఉండాల్సిన రోడ్లు పట్టుమని పది రోజులు కూడా ఉండదన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు రాకుండా నిలిపివేసి మరల రోడ్లను నిర్మించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పారదర్శకత పాటించలేదని, ఉన్నవారికి ఇండ్లను ఇచ్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జల్లె విజేందర్, జల్లె పెద్ద విజందర్, పుల్ల కరుణాకర్, పానుగంటి సురేందర్, పసునూరి రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఇరాన్ లో ఆ 400 కిలోల యురేనియం ఇప్పుడు ఎక్కడ?

**ఇరాన్‌లోని మూడు అణు స్థావరాలపై**
**అమెరికా వైమానిక దాడులు**
**సుమారు 400 కిలోల శుద్ధి చేసిన**
**యురేనియం అదృశ్యం**
**ఇది 10 అణుబాంబుల తయారీకి**
**సరిపోతుందని అంచనా**
**దాడులకు కొద్దిరోజుల ముందే ఇరాన్**
**యురేనియం తరలించిందన్న అనుమానాలు**
**తమ అణు కార్యక్రమం శాంతియుత**
**ప్రయోజనాలకేనని చెబుతున్న ఇరాన్**
**అంతర్జాతీయ అణుశక్తి సంస్థ వెంటనే**
**తనిఖీలు చేపట్టాలని డిమాండ్**



ఇరాన్‌లోని మూడు కీలక అణు కేంద్రాలపై అమెరికా గత వారం జరిపిన వైమానిక దాడుల అనంతరం, సుమారు 400 కిలోల శుద్ధి చేసిన యురేనియం నిల్వలు కనపడకుండా పోవడం అంతర్జాతీయంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఈ పరిణామం ఇరాన్ అణు కార్యక్రమంపై కొత్త అనుమానాలకు, భద్రతాపరమైన ఆందోళనలకు దారితీస్తోంది. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్ ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ, గల్లంతైన యురేనియం దాదాపు 10 అణుబాంబుల తయారీకి సరిపోతుందని, దీనిని 60 శాతం వరకు శుద్ధి చేశారని, అణ్వాయుధంగా మార్చాలంటే 90 శాతానికి శుద్ధి చేయాల్సి ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో అణు ఒప్పందంపై చర్చలు పునఃప్రారంభించేటప్పుడు, ఈ యురేనియం ఇరాన్‌కు బలమైన బేరసారాల అస్త్రంగా మారవచ్చని నిపుణులు అంచనా. గత వారం ఫోర్డో, నతాంజ్, ఇస్ఫహాన్ నగరాల్లోని ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా శక్తివంతమైన 'బంకర్ బస్టర్' బాంబులతో దాడులు చేసింది. అయితే, ఈ దాడులకు కొద్ది రోజుల ముందే ఇరాన్ ఈ యురేనియం నిల్వలను, కొన్ని కీలక పరికరాలను రహస్య ప్రదేశాలకు తరలించి ఉండవచ్చని అమెరికా, ఇజ్రాయెల్ నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. దాడులకు ముందు ఫోర్డో అణు కేంద్రం బయట 16 ట్రక్కులు నిలిపి ఉన్నట్లు ఉపగ్రహ చిత్రాలు చూపించాయని, ఆ తర్వాత ఆ ట్రక్కులు మాయమయ్యాయని 'ది న్యూయార్క్ టైమ్స్' పేర్కొంది. తమ అణు కార్యక్రమం శాంతియుత ప్రయోజనాలకేనని ఇరాన్ పునరుద్ఘాటిస్తున్నప్పటికీ, ఈ పరిణామాలు ఆ వాదనను బలహీనపరుస్తున్నాయి. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (%ఆజాహిరా%) చీఫ్ రఫెల్ గ్రాసీ, వీలైనంత త్వరగా ఇరాన్ అణుకేంద్రాల్లో తనిఖీలను పునఃప్రారంభించాల్సిన ఆవశ్యకతను ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి స్పష్టం చేశారు. సైనిక ఘర్షణలు కొనసాగితే, ఈ తనిఖీలు ఆలస్యమై, దౌత్యపరమైన పరిష్కార అవకాశాలు దెబ్బతింటాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు, ఇరాన్ అణ్వాయుధాల తయారీ సామర్థ్యంపై అమెరికాలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# డీఐపిఆర్వో సిహెచ్.పురుషోత్తంను మర్యాదపూర్వకంగాకలిసిన

## నంది మీడియా ఎడిటర్ మహేష్ యాదవ్



నంద్యాల ప్రతినిధి జూన్ 24 పల్లె వెలుగు సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లాధికారి సిహెచ్. పురుషోత్తం సోమవారం పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు నంద్యాల డిఐపిఆర్ఓ కార్యాలయంలో సిహెచ్ పురుషోత్తంను నంది మీడియా ఎడిటర్ మహేష్ యాదవ్, ఆళ్లగడ్డ నంది మీడియాప్రతినిధి, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఓబులం ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . జిల్లాలో డిపిఆర్ఓ గా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సాధారణ బదిలీపై నంద్యాల జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో డీఐపిఆర్వోగా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సలహాలు, సూచనలు పాటిస్తూ.. శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. కార్యాలయంలో అందరూ బాధ్యతాయుతంగా కలిసికట్టుగా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లా అభివృద్ధిలో తమవంతు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరారు. జిల్లా మీడియా ప్రతినిధులు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన డీఐపిఆర్వోకు అభినందనలు తెలియజేశారు.

## జేఏసీ ఉద్యోగులు బదిలీలను ఆపాలని మున్సిపల్ కమీషనర్ కు వినతిపత్రం అందించడం జరిగింది.



ఎమ్మిగనూరు పల్లె వెలుగు: ఎమ్మిగనూరు మండల గ్రామ/వార్డు సచివాలయ జేఏసీ ఉద్యోగులు మున్సిపల్ కమిషనర్ మరియు మండల తహశీల్దార్ గారికి వినతిపత్రం అందజేశారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ, అనేక సంస్థాగత సమస్యలు ఎదుర్కొంటున్నామని వారు పేర్కొన్నారు. ప్రమోషన్ ఛానెల్స్, నోషనల్ ఇంక్రిమెంట్లు, మాతృ శాఖ కేటాయింపు, జాబ్ చార్ట్ లాంటి కీలక అంశాలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రారంభించిన బదిలీల ద్వారా హేతుబద్ధీకరణ ప్రక్రియపై ఉద్యోగులలో తీవ్రమైన ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో ముందుగా ప్రమోషన్లు, సీనియారిటీ జాబితా, మిగులు సిబ్బంది భవిష్యత్తుపై స్పష్టత అందించిన తర్వాత మాత్రమే బదిలీల ప్రక్రియ చేపట్టాలని, హేతుబద్ధీకరణను కమిటీ ద్వారా సమీక్షించాల్సిన అవసరం ఉందని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. ఈ వినతిపత్రాన్ని %ఆజాహిరా, +ఆమా% డిపార్ట్మెంట్లు మరియు జిల్లా కలెక్టర్ గారికి ఫార్వర్డ్ చేయమని సంబంధిత అధికారులను గ్రామ/వార్డు సచివాలయ జేఏసీ కోరడం జరిగింది.ద

## మతోన్మాదానికి ప్రత్యామ్నాయం కమ్యూనిజం.

కేసముద్రం, జూన్ 24( పల్లె వెలుగు బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాదానికి ప్రత్యామ్నాయం కమ్యూనిజమేనని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి అన్నారు. కేసముద్రం మండలం లోని పెద్ద మోరి తండ గ్రామ పంచాయతీ కొత్తురులో సాయంత్రం సిపిఐ గ్రామశాఖ మహాసభ మేడి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బి విజయ సారధి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాదం పేరుతో అరాచక పాలన సాగిస్తుందన్నారు. కులం, మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ లౌకికవాదానికి చిచ్చు పెడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పుతోందని విమర్శించారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను అంతం చేస్తూ అడవిలో ఉన్న ఖనిజ నిక్షేపాలను విదేశాలకు అమ్ముకోవాలని చూస్తుందని, దేశ సంపద ఈ దేశ ప్రజలకు దక్కాలన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించడం వలన ఎన్నో వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని దానిని ఏర్పాటు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను నిలబెట్టి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. జులై 3న జరిగే మండల మహాసభ, జులై 5, 6 తేదీల్లో జరిగే జిల్లా మహాసభలను కూడా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, సామ సారయ్య, అందె గురువయ్య, పవన్, అనిల్, శ్రీను, సురేందర్, సాంబ, అనిత, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి వెన్నుముక రైతన్న ఆ రైతన్నకే అండగా నిలబడింది కాంగ్రెస్ ప్రభుత్వం...

**ఖరీఫ్ సీజనుకు రైతన్నకు పెట్టుబడి సాయంగా ఎకరానికి ఆరువేల రూపాయలు చెల్లింపు...**

**తెలంగాణ రాష్ట్రం అంతటా తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ...**

**రైతన్న అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుంది...**

**కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నల పార్టీ...**

**దేశానికి వెన్నుముక రైతన్న ఆ రైతన్నకే అండగా నిలబడింది కాంగ్రెస్ ప్రభుత్వం...**

**ఏకకాలంలో రెండు లక్షల పంట రుణమాఫీ చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ..**

**భూభారతి చట్టంతో కాస్తుదార్లకు హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి రేవంత్ రెడ్డి ...**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 24 మంగళవారం రోజున గోవిందరావుపేట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ యందు ఇందిరాగాంధీ విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్ నాయకులు పెండెం శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిన శుభసందర్భంగా పాలాభిషేక కార్యక్రమం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్ విచ్చేసి రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతులకు పెట్టుబడి సాయంగా ఎకరానికి ఆరువేల రూపాయలు నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్యులు దనసరి సీతక్కకి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మరియు తుమ్మల నాగేశ్వర్ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నల పార్టీ, గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏకకాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ చేసినం, అకాల వర్షాల వల్ల నష్టం వస్తే పంటకు నష్టపరిహారం అందించాం, ఇందిరా జల ప్రభ ద్వారా బోర్లు వేయించాం, సబ్సిడీలో ఎరువులు, విత్తనాలు, తైవాన్ పంపులు అందించాం, రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చాం, అటవి హక్కుల చట్టం ద్వారా పోడు రైతులకు హక్కులు కల్పించాం, ఇలా అనుక్షణం రైతన్నకు అండగా నిలబడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల కాలంలోనే దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ చేసిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని, అలాగే రైతు భరోసా ద్వారా ఏడాదికి పన్నెండు వేల రూపాయలు పంటకు పెట్టుబడి సాయం అందిస్తున్నామని, అలాగే ధరణి పేరుతో గత ప్రభుత్వం భూస్వామ్య వ్యవస్థను పెంచిపోషించి రైతన్నను ఇబ్బందులకు గురి చేసింది అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ధరణి పోర్టల్ రద్దు చేసి భూ భారతి చట్టం తెచ్చి సాగు రైతులకు హక్కులు కల్పించింది అని అన్నారు. అలాగే అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులకు కూడా కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడింది అని, ఎకరానికి పది వేల చొప్పున పంట నష్టపరిహారం ఇస్తున్నాం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నల పార్టీ అని, గత తొమ్మిది రోజుల నుండి తొమ్మిది వేల



కోట్ల రూపాయలు కోటి నలభై తొమ్మిది లక్షల ఎకరాలకు పైగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి అని, ఖరీఫ్ సీజన్ పెట్టుబడి కోసం రైతుల పెద్దన్నలా రేవంత్ రెడ్డి నిలబడినందుకు, రైతుల అభివృద్ధికి అనుక్షణం ఆలోచిస్తూ రైతులకు అండగా నిలబడుతున్న మంత్రి సీతక్క కి మరొకసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## రైతు వేదికలలో రైతు భరోసా సంబరాలు.

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి.**

**మండలంలో రూ.15 కోట్ల 35 లక్షల రైతు భరోసా నిధులు జమ.**



కేసముద్రం, జూన్ 24 పల్లె వెలుగు కేసముద్రం మండలం లోని ఐదు క్లస్టర్ లో గల 15 రెవెన్యూ గ్రామాలకు చెందిన మొత్తం 15991 రైతులకు రూ.15 కోట్ల 93 లక్షల రైతు భరోసా నిధులను ప్రభుత్వం అందించగా మంగళవారం వరకు 14947 రైతుల ఖాతాల్లో రూ.15 కోట్ల 35 లక్షల రైతు భరోసా నిధులు జమైనట్టు మండల వ్యవసాయ అధికారి వెంకన్న తెలిపారు. రైతు భరోసా విజయవంతం కావడంతో మంగళవారం రాష్ట్రంలోని రైతు వేదికల్లో ప్రభుత్వం రైతు భరోసా సంబురాలను నిర్వహించింది. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కేసముద్రం రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి వెంకన్న, ఉప్పరపల్లి రైతు వేదికలో తహసీల్దార్ వివేక్ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు నిర్వహించారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా 2025 వానాకాలం సీజన్ కు తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకంలో భాగంగా సకాలంలో రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. రైతులకు సకాలంలో రైతు భరోసా నిధులు జమ అయిన సందర్భంగా రైతులు రైతు భరోసా నిధులతో తమకు కావలసిన ఎరువులు, విత్తనాలను కొనుగోలు చేయాలని, మంచి పంట దిగుబడులను పొందాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రైవేట్ వ్యాపారులను రైతులు నమ్మి మోసపోవద్దని సూచించారు. అదేవిధంగా రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, ఇతర పథకాలను గూర్చి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేసముద్రం, ధన్నసరి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, అల్లం నాగేశ్వరరావు, మహబూబాబాద్ జిల్లా ప్రాంతీయ రవాణా సంస్థ డైరెక్టర్ రావుల మురళి, కేసముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర్లు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు డి రాజేందర్, ఎం శ్రీనివాస్, ఎన్ సాయి చరణ్, కే రవి వర్మ, వి లావణ్య, పంచాయతీ సెక్రటరీలు, అభ్యుదయ రైతులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మోసం చేసినందుకు సంబరాలా...

## మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి

ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) జూన్ 24 : కాంగ్రెస్ పార్టీ రైతు సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటు అని మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈరోజు తాడ్వాయి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాడు కెసిఆర్ నాట్లకు నాట్లకు రైతుబంధు ఇస్తే..నేడు రేవంత్ రెడ్డి ఓట్లకు ఓట్లకు రైతు భరోసా ఇస్తుండు..ఎన్నికలప్పుడే రైతులు, గుర్తొస్తారా.. అని ఆయన ప్రశ్నించారు. రైతుల పేరిట సంబరాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి 18 నెలలు రైతులకు ఏం చేశారో చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. నాలుగు విడుదల రైతు భరోసా ఏగోట్టినందుకు రైతు సంబరాలా. చేసుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. మేనిఫెస్టోలో అన్ని పంటలకు బోనస్ అని చెప్పి చివరికి సన్నవడ్లకు ఇచ్చి చేతులు దులుపుకోవడం తోపాటు సన్నా వడ్లకు కూడా బోనస్ మూడు దపాలు ఎగోట్టినందుకు సంబరాలు చేసుకోవడం రైతులను మోసం చేయడం కదా అని ప్రశ్నించారు. రైతు భరోసా పేరు మీద ఎకరానికి రూ.15000 ఇస్తానని మేనిఫెస్టోలో చెప్పి మాట మార్చి మళ్లీ రూ.12000 ఇస్తానని చెప్పి చివరికి అవి కూడా రైతులకు పూర్తిస్థాయిలో ఇవ్వనందుకు సంబరలా చేసుకోవడం రైతులు సిగ్గ పడుతున్నారని అన్నారు. రైతు కూలీలకు ఇస్తానన్న రూ.12 వేల ఏగోట్టినందుకు సంబరాలా. రైతు కూలీలను మోసం చేసినట్లు కాదా అని అన్నారు. పంటలకు సాగునీరు ఇవ్వనందుకు సంబరాలా,వడగండ్ల వాన పడితే



రైతులను పట్టించుకోనందుకు సంబరాలా,రైతు బీమా ప్రీమియం కట్టకుండా బీమా ఎగ్గొట్టినందుకు సంబరాలా,ఖమ్మంలో, రంగారెడ్డిలో, గద్వాల జిల్లాల రైతులకు బేడీలు వేసినందుకు సంబరాలా,గతంలో కేసీఆర్ చెట్లకు గుట్లకు ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు ఇచ్చిండు అని చెప్పి బధనం చేసి నేడు మీరిస్తున్నది ఏంటి? మిమ్మల్ని ఏమనాలి. నిజమైన రైతు బంధు కేసీఆర్ మాత్రమే. నాడు కేసీఆర్ తీసుకొచ్చిన రైతు బంధు అంతర్జాతీయ గుర్తింపు పొందింది. రైతు బంధును అనేక ప్రపంచ సంస్థలు ప్రశంసించాయి అని అన్నారు కెసిఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధును దేశములో అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నయి, చివరికి దేశమే ఆదర్శంగా తీసుకొని ప్రధానమంత్రి కిసాన్ పేరు మీద దేశవ్యాప్తంగా ఇస్తున్నారని తెలిపారు . ఇతర రాష్ట్రాలు రైతుబంధును వివిధ పేర్లతో వారి రాష్ట్రాల్లో ఇస్తున్న నిజం కదా అని అన్నారు రైతులను అన్ని రకాల మోసం చేసినందుకు గాను కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు సంబరాలు జరుపుకోవడం సిగ్గుచేటు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాజ చంద్రం, మాజీ మండల అధ్యక్షుడు నుశెట్టి రమేష్, మండల మహిళా అధ్యక్షురాలు సోమ నాగమ్మ, తుమ్మల రాజేందర్, కొర్నిబెల్లి శేషగిరి, కొత్తూరు రోహిత్, గడదాసు దేవయ్య, బాబు, దుర్గం నవీన్, దుర్గం రవి, రామసహాయం దిలీప్ పాల్గొన్నారు.

## నారాయణపురం భూ సమస్యలు తీర్చాలి.

**సీసీఎల్ఏ కమిషనర్ ను కోరిన ఎమ్మెల్యే మురళీ నాయక్**



కేసముద్రం, జూన్ 24 పల్లె వెలుగు :నారాయణపురం లోని రైతుల భూ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సిసిఎల్ఏ కమిషనర్ ను కోరారు. ధరణి వల్ల కొన్ని వందల మంది రైతులు తమ పట్టా భూములు కోల్పోయి పట్టా భూములను ఆన్ లైన్ లో అటవీ భూములుగా చూపించటం వల్ల భూములు కోల్పోయి ఏళ్లుగా సమస్యకి పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారని ఎంఎల్ఏ తెలిపారు. తక్షణమే భూ రికార్డులు సరిచేసి నారాయణపురం రైతులందరికీ న్యాయం చేయాలని అన్నారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ బాధితులందరికీ తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎంఎల్ఏ తెలిపారు.

# మా భూములకు పట్టాలు ఇవ్వండి మహాప్రభో..



## ప్రభుత్వాన్ని వేడుకుంటున్న నారాయణపురం రైతులు

కేసముద్రం, జూన్ 24(పల్లె వెలుగు ): మాకు ఎప్పుడు రైతు భరోసా సంబరాలు అంటూ నారాయణపురం గ్రామ రైతులు మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి ధారావత్ రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిది రోజులుగా రైతన్నల ఖాతాలో కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేయడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా సంబరాలు జరుపుకుంటున్నారని, తాము గత 60 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న 1827 ఎకరాల భూములను 2017లో గత ప్రభుత్వం భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా అటవీ భూములుగా పేర్కొంటూ పట్టాలు రద్దు చేసిందని, ఈ నేపథ్యంలో గత ప్రభుత్వం ఎంజాయ్ మెంట్ సర్వే చేసి 600 ఎకరాలకు పట్టాలు ఇచ్చిందని, అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జీవో 94 జారీ చేసి రైతు పేరు, తండ్రి పేరు అనే చోట వస్తున్న అడవి అనే పదం తొలగించారని, కానీ గ్రామంలో ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించి ఆరు నెలలు గడుస్తున్న అధికారులు పట్టాదారు పాస్ పుస్తకాల జారీ విషయాన్ని పట్టించుకోవడంలేదన్నారు. ప్రజా ప్రభుత్వం పట్టించుకొని నారాయణపురం గ్రామంలోని రైతులకు పాసుపుస్తకాలు లేకపోవడంతో దాదాపు 700 మంది రైతులకు పంట రుణాలు, రుణమాఫీ రైతుబంధు, రైతు భీమా, ఇతర ప్రభుత్వ పథకాలు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా సంబరాలు చేసుకుంటుంటే నారాయణపురం గ్రామం మాత్రం అనాధగా మారిన వైనంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చేలా ప్రత్యేక చొరవ చూపాలని, ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన భూభారతి చట్టం కింద తమ భూముల సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని, తమ భూములకు పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, లక్ పతి, రమేష్, భాషా, శ్రీను, జాన్, నవీన్, శేఖర్, వెంకన్న, బాలచందర్, రమేష్, భీమా, మంగమ్మ తదితర రైతులు పాల్గొన్నారు.

## డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక.. దాడులపై ఇజ్రాయెల్ ప్రకటన

ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు మళ్లీ రాజుకున్నాయి. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం దాడులు, ప్రతిదాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తమ దేశంపై ఇరాన్ క్షిపణి దాడులకు పాల్పడిందని ఇజ్రాయెల్ ఆరోపించింది. ప్రతిగా తాము ఇరాన్‌లోని రాడార్ వ్యవస్థలపై దాడులు నిర్వహించినట్లు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం ధృవీకరించింది.

**ట్రంప్ జోక్యం తర్వాత తగ్గిన దాడులు** ఈ పరిణామాలపై నెతన్యాహు కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. "కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన తర్వాత కూడా ఇరాన్ మా దేశంపై మూడు వేర్వేరు ప్రాంతాల్లో క్షిపణులతో దాడులు చేసింది. దీనికి ప్రతిస్పందనగా మేము అక్కడి (ఇరాన్) రాడార్ వ్యవస్థలపై దాడులు చేశాం" అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అయితే, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమ ప్రధానమంత్రి నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడిన అనంతరం, తదుపరి దాడులకు దూరంగా ఉన్నామని ఇజ్రాయెల్ వెల్లడించింది. ఇజ్రాయెల్‌ను ట్రంప్ హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం

**తెలంగాణ రాష్ట్రం అంతటా తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ...**

**రైతన్న అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుంది...**

**ఖరీఫ్ సీజనుకు గాను రైతన్నకు పెట్టుబడి సాయంగా ఎకరానికి ఆరువేల రూపాయలు చెల్లింపు...**

**కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నల పార్టీ...**

**దేశానికి వెన్నుముక రైతన్న ఆ రైతన్నకే అండగా నిలబడింది కాంగ్రెస్ ప్రభుత్వం...**

**ఏకకాలంలో రెండు లక్షల పంట రుణమాఫీ చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ..**

**భూభారతి చట్టంతో కాస్తుదార్లకు హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి రేవంత్ రెడ్డి ...**

**డిసిసి అధ్యక్షులు పైడాగుల అశోక్**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూన్ 24: మంగళవారం రోజున ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీజీ విగ్రహం వద్ద మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా ఆధ్వర్యంలో రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిన శుభసందర్భంగా ఏర్పాటు చేసిన పాలాభిషేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతులకు పెట్టుబడి సాయంగా ఎకరానికి ఆరువేల రూపాయలు నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి, మంత్రివర్యులు దనసరి సీతక్క కి, తుమ్మల నాగేశ్వర్ కి మరియు మంత్రి వర్గం మొత్తానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నల పార్టీ, గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏకకాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ చేసినం, అకాల వర్షాల వల్ల నష్టం వస్తే పంటకు నష్టపరిహారం అందించాం, ఇందిరా జల ప్రభ ద్వారా బోర్లు వేయించాం, సబ్సిడీలో ఎరువులు, విత్తనాలు, తైవాన్ పంపులు అందించాం, రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చాం, అటవి హక్కుల చట్టం ద్వారా పోడు రైతులకు హక్కులు కల్పించాం, ఇలా అనుక్షణం రైతన్నకు అండగా నిలబడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల కాలంలోనే దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ఏకకాలంలో రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ చేసిన ఘనత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని, అలాగే రైతు భరోసా ద్వారా ఏడాదికి పన్నెండు వేల రూపాయలు పంటకు పెట్టుబడి సాయం అందిస్తున్నామని, అలాగే ధరణి పేరుతో గత ప్రభుత్వం భూస్వామ్య వ్యవస్థను పెంచిపోషించి రైతన్నను ఇబ్బందులకు గురి చేసింది అని అన్నారు. ప్రజా ప్రభుత్వం ధరణి పోర్టల్ రద్దు చేసి భూ భారతి చట్టం తెచ్చి సాగు రైతులకు హక్కులు కల్పించింది అని అన్నారు. అలాగే అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులకు కూడా కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడింది అని, ఎకరానికి పది వేల చొప్పున పంట నష్టపరిహారం ఇస్తున్నాం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నల పార్టీ అని, గత తొమ్మిది రోజుల నుండి తొమ్మిది వేల కోట్ల రూపాయలు కోటి నలభై తొమ్మిది లక్షల ఎకరాలకు పైగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయి అని, ఖరీఫ్ సీజన్ పెట్టుబడి కోసం రైతుల పెద్దన్నలా రేవంత్ రెడ్డి నిలబడినందుకు, రైతుల అభివృద్ధికి అనుక్షణం ఆలోచిస్తూ రైతులకు అండగా నిలబడుతున్న మంత్రి సీతక్క కి మరొకసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ గారితో పాటుగా, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.





# మోడీ ప్రభుత్వం వెంటనే బీసీ కుల జన గణన చేపట్టాలి.

## తాటి పాముల వెంకట్రాములు రాష్ట్ర అధ్యక్షులు ( బీసీ హక్కుల సాధన సమితి).

**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు జూన్ 24** బీసీ ఉద్యమాలకు తలోగ్గిన మోడీ ప్రభుత్వం కాలయాపనకు పోకుండా తక్షణమే జనగణనతో పాటు బీసీ కుల జనగణన చేపట్టాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్ రాములు డిమాండ్ చేశారు. ములుగులో రిటైర్డ్ టీచర్స్ ఎంప్లాయిస్ బిల్డింగులో ముత్యాల రాజు అధ్యక్షతన జరిగిన ములుగు జిల్లా బీసీ హక్కుల సాధన సమితి మహాసభలో ములుగు జిల్లా ఇంఛార్జి,రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతకింది కుమారస్వామితో కలిసి పాల్గొన్న మహాసభలో వెంకట్ రాములు మాట్లాడుతూ ఈ దేశంలో 1931లో బ్రిటిష్ వారు చేసిన కుల జనగణ తప్ప స్వాతంత్ర్య అనంతరం ఏ ప్రభుత్వం కూడా బీసీల కుల జనగణన చేపట్టలేదన్నారు ఈ దేశంలో ఉత్పత్తి కులాలైన బీసీలు ఈ దేశాన్ని అన్ని రంగాలలో తమ భుజస్కందాలపై మోస్తున్నారన్నారు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో బీసీలు నాలుగవ శ్రేణి ప్రజలుగా ఆధిపత్యం పార్టీలు గుర్తిస్తున్నాయన్నారు. దేశంలోని పశువులు పక్షులు, జంతువులను లెక్కలు తీస్తున్న ప్రభుత్వాలు బీసీలకు జనగణన ఎందుకు చేపట్టడం లేదన్నారు. నూటికి 60 శాతం గా ఉన్న బీసీలు కడుతున్న పన్నుల మీద ఈ దేశం నడుస్తున్నదన్నారు కానీ విద్యలో ఉద్యోగ అవకాశాలు కేవలం 27శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయడం దారుణమన్నారు. కుమారస్వామి మాట్లాడుతూ అగ్రవర్ణాల పేదల పేరుతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకువచ్చి వారికి 10శాతం రిజర్వేషన్ ఇవ్వడం తో మోడీ ప్రభుత్వం కేవలం అగ్రవర్ణాల పక్షపాతి అని తేలిపోయింది అన్నారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదన్నారు కానీ ఎవరు ఎంత శాతం ఉన్నారో లెక్కలు తీసి ఎవరి వాటా వారికి చట్టబద్ధంగా ఇవ్వాలన్నారు. బీసీల ఓట్లతో అధికారం ఎవరికి రావడానికి నేను కూడా బీసీనే అంటూ మోడీ బీసీలను మభ్యపెడితే బీసీల కులగనన చేయడానికి మొదట నిరాకరించిన తర్వాత దిగిరాక తప్పలేదు అన్నారు కానీ ఇది. బీసీ కుల జన గణను 28 దాకా సాగదీసి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో లబ్ది పొందడానికి మోడీ ప్రభుత్వం ,బిజెపి పార్టీ కుట్ర చేస్తుందన్నారు. బడ్జెట్లో బీసీలకు మంత్రిత్వ శాఖను కూడా మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం అగ్రవర్ణపు ఆధిపత్య ధోరణి తెలియచేస్తుందన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బీసీ బిల్లును తక్షణమే ఆమోదించాలని, వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు.. గ్రామ పంచాయతీలకు ఇవ్వవలసిన పెండింగ్ నిధులను, వెంటనే మంజూరు చేయాలన్నారు.కామరెడ్డి బీసీ డిక్లరేషన్ సమగ్రంగా అమలు చేయాలన్నారు.. రాబోయే రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన బీసీ హక్కుల కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మించడానికి ఈ మహాసభలో ఎన్నికైన కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు.ఈ మహాసభలో ములుగు జిల్లా అధ్యక్షుడు ముత్యాల రాజు, ప్రధానకార్యదర్శి బండి నర్సయ్య, ఉపాధ్యక్షులు ఒడి సారయ్య,సహాయ కార్యదర్శి జక్కుల ఐలయ్య, కోశాధికారిగా కొక్కుల రాజేందర్ లు ఎన్నికయ్యారు.ఈ సమావేశంలో జంపాల రవిందర్ ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి,ఎండి అమ్జద్ పాషా జిల్లా రైతుసంఘం ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు



## పాత్రికేయుడి పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

### జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు ఎమ్డీ షఫీ అహ్మద్

### ములుగు జిల్లా టియూడబ్ల్యూజే (ఐజేయూ)

**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు జూన్ 24:** ములుగు జిల్లా తాడ్వాయి మండలం ఆంధ్రజ్యోతి పాత్రికేయుడి పై దాడీకి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని జిల్లా జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు ఎమ్డీ షఫీ అహ్మద్, కార్యదర్శి వాసుదేవ్ లు తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరడంలో అవకతవకలు జరుగుతున్నాయని తాడ్వాయి ఆంధ్రజ్యోతి విలేకరి చల్లగొండ శ్రీకాంత్ రెడ్డి ప్రచూరించిన కథనాలకు అధికారంలో ఉన్న పార్టీ తప్పిదాలను సరిచేసుకోవలసి ఉండగా ప్రచూరించిన పాత్రికేయుడి పై భౌతిక దాడులకు పాల్పడడం సబబు కాదని జరిగిన సంఘటనను జర్నలిస్టులంతా ముక్త ఖంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నాము. దాడికి పాల్పడిన నార్లాపూర్ కు చెందిన ఐదుగురు వ్యక్తులు భేషరతుగా క్షమాపన చేప్పాలని, వారి పై పోలీసు శాఖ వారు కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం..



## తాడ్వాయి మండల ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు దాడి...

### దాడిని తీవ్రంగా ఖండించిన టిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి మాజీ జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి ...

**ములుగు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) జూన్ 24 :** ఇందిరమ్మ ఇండ్ల మంజూరిలో అవకతవకల గురించి ఆంధ్రజ్యోతి పత్రికలో వార్త రాసినందుకు కాంగ్రెస్ నాయకులు జీర్ణించుకోలేక ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ పై దాడి చేయడం జరిగిందని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బడే నాగజ్యోతి అన్నారు. అధికారంలో ఉండి ప్రతిపక్షాలను గొంతు నొక్కాలని చూస్తున్న కాంగ్రెస్ నాయకులు, సమాజంలో జరుగుతున్న అవకతవకలను, లోపాలను వెలికి తీసే జర్నలిస్టులపై సైతం దాడులు చేయడం హేయమైన చర్యఅని మండిపడ్డారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రాబోవు రోజులలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. విధి నిర్వహణలో ఉండే జర్నలిస్టులపై దాడులు చేయడం అప్రజాస్వామ్యక చర్య అని దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు. సమాజంలో ఎవరు తప్పు చేసినా పొరపాట్లు చేసిన పత్రికలలో రాసే బాధ్యత ఉంటుందని అన్నారు. ప్రశ్నించే జర్నలిస్టులపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదని, దాడి చేసిన కాంగ్రెస్ నాయకులు అరెస్టు చేయాలని, ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులకే స్వేచ్ఛ లేకపోతే మరెవరికి స్వేచ్ఛ ఉంటుందని అన్నారు.



## జర్నలిస్ట్ దత్తు రెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన ములుగు జఐజేయూ నాయకులు

**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) జూన్ 24 :** ఈనాడు దినపత్రిక వరంగల్ బ్యూరో చీఫ్ దత్తు రెడ్డి మృతి పట్ల ములుగు జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. దత్తు రెడ్డి హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని ములుగు జిల్లా శాఖ అధ్యక్షుడు ఎండీ. షఫీ హమ్మద్ , ఉపాధ్యక్షులు బేతి సతీష్ యాదవ్, గంపల శివ లతో పాటు జిల్లా కమిటీ, నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దత్తు రెడ్డి ఆకస్మిక మరణం జర్నలిస్టు లోకానికి తీరని లోటు అని, ఆయన కుటుంబ సభ్యులకు ములుగు జిల్లా ఐజేయూ పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని వారు పేర్కొన్నారు.దత్తు రెడ్డి హైదరాబాద్, నల్లగొండ, వరంగల్ జిల్లాలలో పని చేసిన కాలంలో అనేక కథనాలు రాసి, మంచి పేరు తెచ్చుకున్నారని, ఎంతో మంచి భవిష్యత్తు ఉన్న జర్నలిస్టు దత్తు రెడ్డి మరణం చాలా బాధకరమని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మల్లాడి రాంరెడ్డి

### మంత్రి సీతక్క మరియు పభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి మరియు ఎంపీ బలరాంనాయక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న రాంరెడ్డి ...

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూన్ 24:** మంగళవారం రోజున హైదరాబాద్ నందు తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖా మాత్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి మరియు ఎంపీ పోరిక బలరాంనాయక్ చేతుల మీదుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మల్లాడి రాంరెడ్డి గారు నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భముగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పార్టీ అభివృద్ధి కొరకు కృషి చేసే ప్రతి ఒక్క కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుంది అని, దానికి నిదర్శనం మల్లాడి రాంరెడ్డి కి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి లభించడమే ఉదాహరణ అని చెబుతూ, ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పని చేస్తే ఉన్నత పదవులు తప్పక లభిస్తాయని తెలియజేశారు. అలాగే నూతనంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మల్లాడి రాంరెడ్డికి అభినందనలు తెలుపుతూ, అలాగే వారిని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, ఆదర్శాలకు అంకితమై, నీతి, నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరించి, సహచర కార్యకర్తలు, పార్టీ కమిటీలతో కలిసి అన్ని కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాష్ట్ర వ్యాప్తంగా పార్టీని అన్ని రంగాలలో పటిష్ట పరిచి మరింత విస్తరించడానికి కృషి చేయాలని కోరుచున్నానని ఈ సందర్భముగా తెలియజేశారు ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మల్లాడి రాంరెడ్డి మాట్లాడుతూ ఒక క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పార్టీ అభ్యున్నతికి, పార్టీ ఆదేశాలకు అనుగుణంగా అహర్నిశలు కృషి చేస్తానని పార్టీ సమావేశాలకు అందుబాటులో ఉండి, కాంగ్రెస్ పార్టీ పథకాలను నిజమైన అర్హులకు అందజేసేలా కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పని చేసి అభివృద్ధి పథంలో నడుపుతానని, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు నా శక్తి మేరకు పని చేస్తానని తెలియజేశారు. అదేవిదంగా నన్ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి నియామకానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్యులు దనసరి సీతక్క కి, అలాగే టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, అలాగే నా పదవి కోసం కృషి చేసిన ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి, ఎంపీ పోరిక బలరాంనాయక్ కి, నా వెన్నంటే నిలిచి, నాకు ప్రతి విషయంలో అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు మరియు మిత్రులకు పేరు, పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.



## హైదరాబాద్ చెరువుల పరిరక్షణ:

హైదరాబాద్ నగరంలో వరద ముప్పును తగ్గించి, పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా హైడ్రా కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా నగరంలోని చారిత్రక గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణకు నడుం బిగించింది. వర్షాకాలంలో నీరు రోడ్లు, నివాస ప్రాంతాలను ముంచెత్తకుండా నేరుగా చెరువుల్లోకి చేరేలా చూడటమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. తొలి విడతగా ఆరు చెరువులను పునరుద్ధరించే పనులను హైడ్రా ప్రారంభించింది.

చెరువులు, నాలాల పరిరక్షణ అత్యంత ఆవశ్యకమని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని హైడ్రా స్పష్టం చేసింది. దురదృష్టవశాత్తూ అనేక చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురవుతున్నాయని, దీనివల్ల నగరంలో వరద సమస్య తీవ్రమవుతోందని ఆందోళన

## నైపుణ్యాభివృద్ధి.. ఆర్థిక వృద్ధికి సోపానం

- ప్రతి మండలానికీ నైపుణ్య శిక్షణ కేంద్రం అవసరం
- పీఎం ఇంటర్న్‌షిప్, పీఎం సూర్యఘర్‌పై ప్రత్యేక దృష్టిపెట్టండి
- సమష్టి కృషి, సమన్వయంతో జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేద్దాం
- యోగాంధ్ర స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జిల్లా కృషి భేష్
- దిశ కమిటీ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 24 పల్లె వెలుగు** ప్రణాళికాబద్ధ ఆర్థిక పురోగతికి ముఖ్యంగా యువతలో నైపుణ్యాభివృద్ధి కీలకమని.. ప్రతి మండలంలో స్థానిక పారిశ్రామిక అవసరాలు, అభివృద్ధికి దోహదంచేసే వనరులను దృష్టిలో ఉంచుకొని నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరముందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జగ్గయ్యపేట, తిరువూరు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కొలికపూడి శ్రీనివాసరావు హాజరైన ఈ సమావేశంలో వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పురోగతి, భవిష్యత్తు కార్యాచరణ, సమస్యల గుర్తింపు, పరిష్కారానికి చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసి మంగళవారం నాటికి ఏడాది అయ్యిందని, ఈరోజు జిల్లా సమగ్రాభివృద్ధికి కీలకమైన దిశ కమిటీ సమావేశంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారం, సమన్వయంతో అమలవుతున్న పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించడంతో పాటు పథకాలు, కార్యక్రమాల అమల్లో లోటుపాట్లను గుర్తించి సమస్యల పరిష్కారానికి కృషిచేసేందుకు ఈ సమావేశం ఉపయోగపడుతుందన్నారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారుల సూచనలను పార్లమెంటు సమావేశాల ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని, జిల్లా సమగ్రాభివృద్ధికి మరిన్ని నిధుల సాధనకు కృషిచేయనున్నట్లు తెలిపారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా అడుగులేద్దామని పిలుపునిచ్చారు. జిల్లాలో పీఎం ఆవాస్ యోజన కింద 1,08,836 గృహాలు మంజూరుకాగా 75 శాతం గృహాల గ్రౌండింగ్ జరిగిందని.. 22,293 ఇళ్ల నిర్మాణాలుపూర్తికాగా, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయని అధికారులు వివరించగా.. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాష్ట్ర ప్రభుత్వమిచ్చే అదనపు సాయాన్ని ఉపయోగించుకొని నిర్మాణాలను పూర్తిచేసుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని ఎంపీ సూచించారు.

**పెద్దఎత్తున కిసాన్ మేళాలు నిర్వహించాలి:** రైతు సేవా కేంద్రాల ద్వారా వరి, పచ్చిరొట్ట, అపరాల విత్తనాల పంపిణీ జరుగుతోందని.. అదేవిధంగా 2025-26లో 14,864 భూసార పరీక్షల నమూనాలు లక్ష్యం కాగా ఇప్పటివరకు 13,949 నమూనాలు సేకరించినట్లు వ్యవసాయ అధికారులు వివరించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా ఖరీఫ్ - 2025కు సంబంధించి పీఎం ఫసల్ బీమా యోజన పథకంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతను పరిచయం చేసేందుకు, దిగుబడులు తద్వారా ఆదాయాలు పెరిగేందుకు దోహదపడే కిసాన్ మేళాలను పెద్దఎత్తున నిర్వహించాలని, ఇందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని ఎంపీ సూచించారు. 2025-26లో 46,118 మంది రైతుల ద్వారా 21,993 హెక్టార్లను ప్రకృతిసాగులోకి తీసుకొచ్చే లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషిచేయాలన్నారు. పీ4 విధానం అమల్లో జిల్లాను ముందు నిలిపేందుకు కృషి: లికలెక్టర్ డా. జి.లక్ష్మీశ పేదరిక నిర్మూలనకు వినూత్న విధానమైన పీ4 విధానం అమల్లో జిల్లాను ముందంజలో నిలిపేందుకు టీమ్ ఎన్టీఆర్ కృషిచేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త లక్ష్యాలను చేరుకునేందుకు వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఎంఎస్ఎంఈ పార్కుల ద్వారా జిల్లా పారిశ్రామికంగా మరింత ముందుకెళ్లేందుకు వీలుంటుందన్నారు. దిశ సమావేశంలో సాక్షమ్ అంగన్వాడీలు, మైలవరం, వీరుళ్లపాడు, ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, ఎ.కొండూరు మండలాలను కవర్‌చేసే స్టార్టప్ విలేజ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్ (ఎస్‌వీఈపీ) బ్లాక్, పీఎం విశ్వకర్మ యోజన, జిల్లాలో మూడు దశల్లో మంజూరైన 29 పీఎం శ్రీ స్కూళ్లు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి పథకాల అమలు, పీఎం సూర్యఘర్, పీఎం ఇంటర్న్‌షిప్ తదితరాలపై ప్రభావవంతమైన చర్చ జరిగిందని.. సమావేశంలో లేవనెత్తిన అంశాలపై ప్రత్యేకంగా దృష్టిసారించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో జెడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు, సీపీవో వై.శ్రీలత, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీఈవో డీఎంఎఫ్ విజయకుమారి, డ్వామా పీడీ ఎ.రాము, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, హౌసింగ్ పీడీ పి.రజనీకుమారి, డీఈవో యూవీ సుబ్బారావు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, మునిసిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ హనుమాన్ ఆలయ భూమిని కబ్జా కోరల నుండి రక్షించాలి

### శ్రీ హనుమాన్ ఆలయ భూమి పరిరక్షణ సమితి డిమాండ్

**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూన్ 24:** ములుగు జిల్లా కేంద్రంలోని ఈదమ్మ గడ్డ 409/%ూ%/అ మరియు 409/%ూ%/ఆ సర్వే నెంబర్ లలో గల 1 ఎకరం 1 గుంట (1.01 ఎకరాలు) శ్రీ హనుమాన్ ఆలయానికి చెందినదిగా అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 1966 లోనే ప్రకటించి, పహాణీ లో అప్పటి ఆలయ అర్చకులు ముడుంబ సుదర్శన్ రావు, ముడుంబ శింగరా చారి ల పేరుపై దేవర, యినాం గా ఆలయ నిర్వాహణ, రోజువారీ కైంకర్యాల కోసం కేటాయించడం జరిగింది. కాలక్రమేణా భూమిపై అనుభవదారులు గా ఉన్న సుదర్శన్ రావు - శింగరాచారి వారసులను అనుభవదారులుగా చేర్చుతూ పహాణి రికార్డులలో పొందుపరిచారు. 2008 లో (17 సం. ల క్రితం) ఇట్టి భూమినీ (దేవర యినాం, నేటి శ్రీ క్షేత్రం, అంగడి రోడ్) అనుభవదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు 500 గజాలు రోడ్ కొరకు విక్రయిస్తుండగా, శ్రీ హనుమాన్ ఆలయ అభివృద్ధి కమిటీ అడ్డుకొని ములుగు తహశీల్దార్, సబ్-కలెక్టర్ లకు మెమోరాండాలను సమర్పించడం జరిగింది. దీనికి స్పందించిన అప్పటి ములుగు డివిజన్ సబ్-కలెక్టర్ జి. సువర్ణా పాండా దాస్ 25 నవంబర్ 2008 న పూర్తి నివేదిక ను అందజేయాలని, వెంటనే చర్యలను తీసుకోవాలని సూచిస్తూ, ములుగు తహశీల్దార్ కు నిర్దేశించడం జరిగింది, దానితో, ఆనాడు ఆలయ భూమి భూబకాసురుల నుండి కాపాడబడింది. నేటికీ ఆ భూమి దేవర యినాం గా రికార్డు లలో పొందుపరచబడి ఉంది. నేడు తాత్కాలికంగా బస్సు షెడ్ నిర్మించడమనే సాకుతో అట్టి ఆలయ భూమిని కబ్జా చేసే ప్రయత్నాలు జరుగుతున్న దరిమిలా ఆ గుడి భూమిని అందరం రక్షించుకోవాల్సిన అవసరం ఉంది... అధికారులే దగ్గరుండి గుడి మాన్యాన్ని అప్పనంగా బస్ షెల్టర్ నిర్మాణానికి పూనుకున్నారంటే ఆలయ భూములకు పరిరక్షణ లేదని అర్థమవుతున్నది... ములుగు జిల్లా కేంద్రంలో ఎన్నో, ఎన్నెన్నో బీడు పడిన భూములు ఉన్న కూడా, అధికారుల కన్నులు మాత్రం దీనిపై పడ్డాయి, కావున అధికారులు ఇప్పటికైనా తాత్కాలిక బస్సు షెడ్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని, లేని పక్షంలో శ్రీ హనుమాన్ ఆలయ భూమి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టవలిసి వస్తుందని శ్రీ హనుమాన్ ఆలయ భూమి పరిరక్షణ సమితి ఇంచార్జి డా. సుతారి సతీష్ ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. ఆలయ భూమి పరిరక్షణకు ప్రతీ హిందువు ఒక బిందువై కదలిరావాలని పిలుపునిచ్చారు.





## యువత డ్రగ్స్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు: ఎక్సైజ్ సిఐ విజయ్ కుమార్

**ఆళ్లగడ్డ ప్రతినిధి జూన్ 24 పల్లె వెలుగు** నిషా ము ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలోని వైపిపీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఎక్సైజ్ శాఖ అధికారులు విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నా రు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వర్ రెడ్డి,ఎస్సై సరస్వతి విద్యార్థులు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com